మద్యం షాపులు వద్దే వద్దు




మద్యం దుకాణం వద్ద ఫర్నీచర్ ధ్వంసం చేస్తున్న మహిళలు

- కల్లూరు వక్కెరవాగు వద్ద మద్యం దుకాణాలను వ్యతిరేకిస్తూ ఆందోళన
- పార్టీలకతీతంగా పాల్గొన్న నాయకులు
- నగరంలో భారీ ర్యాలీ.. ఫర్నీచర్ ధ్వంసం
- ఆందోళనకారుల అరెస్టు, విడుదల

3

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కర్నూలు
మంగళవారం 1 ఆగస్టు 2017 | 16

నంద్యాల ఉప ఎన్నికలో ద్వితీయశ్రేణి నాయకుల కోసం టీడీపీ, వైసీపీ వల వేస్తున్నాయి. ఇంటింటి ప్రచారం చేయాలన్నా, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించాలన్నా వీరే కీలకం. ఒక్కో పోలింగ్ కేంద్రానికి 8 నుంచి 10 మంది అవసరం. దీంతో వారి కోసం ప్రధాన పార్టీల నాయకులు భారీ ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఓ కీలక పార్టీ నాయకులు వార్డు, గ్రామ స్థాయి నాయకులు చేజారి పోకుండా రూ.10లక్షల వరకు పంపిణీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఆదివారం ఓ టీడీపీ కౌన్సిలర్ కోసం ఇరుపార్టీల నడుమ హైడ్రామా నడిచింది.

బాబ్బాబూ.. బ రండి!

ద్వితీయ శ్రేణి నాయకులకు ఎర వేస్తున్న పార్టీలు

వేడెక్కుతున్న నంద్యాల ఉప ఎన్నిక

7లో



శిల్పా చక్రపాణిరెడ్డితో భేటీ అయిన శిల్పా మోహన్‌రెడ్డి

అన్నా.. నీ వెంటే..!

- శిల్పా మోహన్‌రెడ్డి బాటలో తమ్ముడు చక్రపాణిరెడ్డి
- రెండున్నర గంటల పాటు అన్నదమ్ముల మంతనాలు
- 3న వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరే అవకాశం
- టీడీపీలో తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ అలక
- బుజ్జగించేందుకు ఎంపీ సీఎం రమేష్ యత్నం
- శ్రీశైలం టికెట్ పట్టుబట్టిన శిల్పా

6




నంద్యాల 30వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తదితరుల ప్రచారం

ఓటమి భయంతోనే..

- నీచ రాజకీయాలకు ఒడిగడుతున్న వైసీపీ
- అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతోంది
- వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి ధ్వజం
- జగన్‌కు పదవి, డబ్బు యావ పట్టుకుంది
- మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి
- రేపు టీడీపీ అభ్యర్థి నామినేషన్
- ఏర్పాట్లు చేస్తున్న నాయకులు

7



నేటి నుంచి రిజిస్ట్రేషన్ల భారం

14

- పెరిగిన విలువలతోనే రిజిస్ట్రేషన్లు
- 10 నుంచి 20 శాతం వరకు పెంపు
- చివరి రోజు కిటకిటలాడిన ఆఫీసులు

మెనూలో మార్పు



6

- భోజన పథకంలో అక్రమాల అడ్డుకట్టకు పటిష్ఠమైన చర్యలు
- ప్రభుత్వం నుంచే కోడిగుడ్ల సరఫరా
- ఒక్కో వారానికి ఒక్కో రంగు ముద్ర
- నేటి నుంచి అమలు

రాజకీయ 'రథం'!



సెంటర్‌స్ప్రెడ్‌లో..

రూ.10 కోట్ల సబ్సిడీతో రైతులకు 520 ట్రాక్టర్లు

నాయకుల సిఫార్సు ఉంటేనే 'రైతురథం' మంజూరు

రైతు రథం పథకం కింద ట్రాక్టర్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీని చుట్టూ అంతా రాజకీయమే. అర్హులకు ట్రాక్టర్ సబ్సిడీతో ఇస్తామంటున్నారు. కాకపోతే అర్హులెవరనేది తేల్చేది నాయకులు. ఇంకేముంది? అప్పుడే పైరవీలు మొదలయ్యాయి. రైతులు క్యూ కడుతున్నారు. కాకపోతే 'రథం' వచ్చినా రాకపోయినా డిపాజిట్ రూ.1000 చేయాలి. లబ్ధిదారుల ఎంపిక తమ చేతుల్లో లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. జిల్లాకు 520 ట్రాక్టర్లను కేటాయించగా మొదటి విడత 421 ట్రాక్టర్లను మంజూరయ్యాయి.

అమృతధారలు



- అమ్మపాలు ఆరోగ్యదాయకం
- శిశు మరణాల నియంత్రణకు తల్లిపాలే శ్రేష్ఠం
- ముర్రుపాలు ఇస్తే తల్లీబిడ్డలకు శ్రేయస్కరం
- అమ్మపాలలో 400లకుపై పోషక విలువలు
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

ఆత్మకూరు: అప్పుడే పుట్టిన శిశువుకు తల్లి ముర్రుపాలు శ్రేయస్కరం. బిడ్డకే కాదు, తల్లికి కూడా. శిశువుకు ఆరు నెలల వరకు అమ్మపాలు ఆరోగ్యదాయకం. తల్లిపాలలోని పోషకాలు అందక శిశు మరణాలు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్‌వో), యూనిసెఫ్, బీపీఎన్‌ఐ వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సమస్య పట్ల అవగాహన పెంచడానికి ప్రతి ఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం నుంచి తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 16 ఐసీడీఎస్ పరిధిలోని బాలింతలు, గర్భిణులకు అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించనున్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వైద్యశాఖ తరపున అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

అమ్మపాలు అమృతం

శిశువు పుట్టిన గంటలోపే తల్లి రొమ్ము నుంచి ముర్రుపాలు తప్పసరిగా ఇవ్వాలి. తల్లిపాలలో పసుపుపచ్చని కొలస్ట్రం(కొలెస్ట్రాల్) అనే పదార్థం ఉండటం వల్ల గుండె, రక్తప్రసరణ వ్యవస్థ, నాడీ వ్యవస్థల పనితీరును అభివృద్ధి చేస్తుంది.శిశువులో ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి పెరుగుదలకు అవసరమైన లవణాలు, ఖనిజాలు, మాంసకృత్తులు, విటమిన్లు తల్లిపాలలో సమృద్ధిగా వుంటాయి. బిడ్డ ప్రేగుల నుంచి విసర్జకాలను తొలగించడానికి, అలర్జీలు రాకుండా నిరోధించడానికి తల్లిపాలు తోడ్పడతాయి. ముర్రుపాలు బిడ్డకు మొదటిసారిగా అందించే వ్యాధి నిరోధక టీకాలాగా పని చేస్తాయి. సులువుగా జీర్ణమవ్వడంతో పాటు మలవిసర్జన కూడా సులభంగా జరుగుతుంది. శిశువుకు దృష్టిలోపాన్ని నివారి స్తాయి. తల్లిపాల వల్ల 13 శాతం శిశుమరణాలను నియంత్రించవచ్చు. తల్లిపాలలో 90శాతం నీరు వుంటుంది కాబట్టి ప్రత్యేకంగా నీరు తాపాల్సిన పని లేదు.

అమ్మపాలు అమృతతుల్యం.తల్లి మమకారమంతా పాలలోనే ఉంటుంది. సంపూర్ణ ఆరోగ్యానికి తల్లి పాలు ఎంతో కీలకం. ప్రత్యేకించి ముర్రుపాలు తాపడం వల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఎదుగుతారు. ఈ దృష్ట్యా తల్లిపాల వారోత్సవాలు జరుపుతు న్నారు. మంగళవారం నుంచి ఆగస్టు 7వరకు కొన్ని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలుంటాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక కథనం..

తల్లిపాలతో ఉభయులకు శ్రేయస్కరం

తల్లి శిశువుకు ముర్రుపాలు ఇవ్వడం వల్ల రొమ్ము, గర్భసంచి, అండాశయం మొదలగు క్యాన్సర్లు రాకుండా నివారిస్తాయి. శిశువులకు తల్లిపాలతోనే పెంచితే హార్మోన్ల ప్రభావంతో ఆరు నెలల వరకు అండం విడుదల కాదు. గర్భధారణ జరగదు. ఇది తల్లికి, బిడ్డకు మంచిది. పాలు ఇచ్చే తల్లులు సౌందర్యవంతంగా కనిపిస్తారు. మానసిక రుగ్మతల నుంచి సంరక్షించుకోవచ్చు.

పాలిచ్చే తల్లి పాటించాల్సిన ఆహార నియమాలు

తల్లులు పాలిచ్చే సమయంలో కెఫిన్ పుష్కలంగా ఉండే కాఫీలు, కూల్‌డ్రింక్స్, మసాలాలు ఎక్కువగా తీసుకోవడం మంచికాదు. పండ్లు, కూరగాయలు,పప్పులు . ధాన్యాల తీసుకోవాలి. వెల్లుల్లి వాసన వల్ల తల్లుల్లో పాలు పెరుగుతాయి. ద్రవాహారాన్ని పుష్కలంగా తీసుకోవాలి.తల్లిపాలలో బిడ్డకు మేలు చేసే ఐరన్ ఎక్కువగా ఉండేందుకు బీన్స్, వేరుశనగ, అలచందలు, తృణధాన్యాలు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. విటమిన్-సీ ఉండే పండ్లు ఆహారంలో ఉండాలి. పాలతో ప్రోటీన్లు పుష్కలంగా ఉండటానికి గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు, బఠానీలు, నట్స్ ఎక్కువగా తీసుకోవాలి. క్యాల్షియం కోసం ఆకుకూరలు, సోయాబీన్స్, పెరుగు తీసుకోవాలి.

తల్లిపాలలో ఉండే కొన్ని ప్రధానమైన అంశాలు

తల్లిపాలలో ఎక్కువ భాగం నీళ్లే వుంటాయి. ప్రోటీన్ల విషయానికి వస్తే.. 100 మిలీపాలలో ఒక గ్రాము ప్రొటీన్లు, 3.5కొవ్వులు, 7 గ్రాముల ల్యాక్టోజ్, ప్రొటీన్లు ఉంటాయి. అవి చాలా తేలిగ్గా జీర్ణమవుతాయి. ఇక కొవ్వులు కూడా చాలా పొడవైన ప్యాటీయాసిడ్‌చైన్ల రూపంలో ఉండి మెదడుకు మేలు చేస్తాయి. ల్యాక్టోస్‌లోని గెలాక్టోసైడ్ అనే పోషకం శిశువు మెదడు ఎదుగుదలకు ఉపయోగపడుతుంది. తల్లిపాలలో ఉండే 400 రకాల వేర్వేరు పోషకాలను కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదు. బిడ్డలకు భవిష్యత్‌లో డయాబెటిస్ వంటి కొన్ని జబ్బులు రాకుండా తల్లిపాలు రక్షణ ఇస్తాయి.

తల్లి పాలు పట్టించకుంటే..

బిడ్డకు రొమ్ముపాలు పట్టించకపోతే తల్లికి ఎన్నో అనార్థాలు జరుగుతాయి. మూత్రకోశ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం వుంది. ఎముకలు పెళుసుగా మారి తేలిగ్గా విరిగిపోయే అస్టియోపోరోసిస్ జబ్బు వచ్చే అవకాశాలు ఉంది. పోతపాల వల్ల పిల్లలకు కడుపునొప్పి వస్తుంది. బాగా ఏడుస్తుంటారు.

వాంతులు, దద్దుర్లు వచ్చే అవకాశం వుంటుంది. కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడతాయి. చర్మం కందిపోయినట్టుగా, ఒంట్లో అసహజమైన వాపు వచ్చినట్లు కనబడుతోంది. పిల్లలు మబ్బుగా తయారవుతారు. రక్తవిరేచనాలు అయ్యే ప్రమాదం వుంది.

తల్లీబిడ్డల అనుబంధానికి పునాది అమ్మపాలే



తల్లీబిడ్డల అనుబంధానికి మర్రుపాలే పునాది. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు తాపుతోంటే చాలా ఆనందంగా ఉంటుంది. తల్లులు పాలు ఇవ్వకపోతే బిడ్డలకు పోషకాలు అందవు.

- సుమతి, హెచ్‌ఎం, జడ్పీహెచ్, ఆత్మకూరు

ముర్రుపాలతోనే ఆరోగ్యం



అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు తాపితే చాలా ఆరోగ్యంతో ఉంటారు. శిశువుకు ముర్రుపాలు ఇవ్వడం వల్ల రొమ్ము, గర్భసంచి, అండాశయం మొదలగు క్యాన్సర్లు రావు.

- రత్నకుమారి, గైనకాలజిస్ట్, ఆత్మకూరు క్లస్టర్

వారోత్సవాలతో అవగాహన కల్పిస్తాం



ఆగస్టు 1నుంచి7 వరకు తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని బాలింతలకు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేస్తాం. దీని కోసం అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తాము. **- లావణ్య, సీడీపీవో, ఆత్మకూరు**

ప్రణాళికలు సిద్ధం చేయండి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ


కర్నూలు (కలెక్టరేట్): పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచే మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ వేయించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో యం.ఆర్ వ్యాక్సినేషన్‌పై సంబంధిత అధికారులతో టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తట్టు, పొంగు తదితర వ్యాధులు సంక్రమించకుండా, వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేయించాలన్నారు.అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, భవన, పారిశ్రామిక కార్మికుల వద్ద ఉన్న పిల్లలందరికీ వ్యాక్సినేషన్ ఇవ్వాలని అన్నారు. మొదటి విడతలో 8 మున్సిపాలటీలు, అన్ని మండల కేంద్రాల్లో పూర్తి చేయాలన్నారు. వ్యాక్సినేషన్ టీకాల గురించి పిల్లల తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. డీఈవో, సర్వశిక్షా అభియాన్ పీవో, ఐసీడడీఎస్‌పీడీ తదితర సంబంధిత శాఖలకు సూక్ష్మస్థాయి ప్రణాళికలు అందించాలని డీయంహెచ్‌వోను ఆదేశించారు. జిల్లాలో 10.54 లక్షల మంది 15 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారని ఇందుకోసం 12 లక్షల డోసుల వ్యాక్సినేషన్ అవసరముందని డీయంహెచ్‌వో కలెక్టరుకు నివేదించారు. జిల్లా కేంద్రంలో 10 లక్షల డోసుల వ్యాక్సినేషన్ అన్ని పీహెచ్‌సీలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు పంపామని వైద్య అధికారులు, ఏయన్‌యం, ఆశావర్కర్లు వ్యాక్సినేషన్ ఇచ్చే కార్యక్రమాన్ని ఆగస్టు1 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు అంది స్తారని కలెక్టర్‌కు వివరించారు.

ప్రజలందరికీ తెలిసేలా పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు చేయాలని, గ్రామాల్లో దండోరా వేయించాలని ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీయంహెచ్‌ఓ నరసింహులు, వైద్యశాఖ జాయింటు డైరెక్టరు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సాగు సగమే

నేడు ప్రత్యామ్నాయ పంటలపై కమిషనర్ సమావేశం

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా ప్రధాన పంటల సాగుకు జూలై నెలాఖరుతో గడువు ముగియడం వల్ల ఇక పొలాలు బీడు పెట్టుకోవాల్సిందేనా? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆగస్టులో కురిసే వర్షాలకు అనువైన పంటల సాగుకు రైతులను సిద్ధం చేసేందుకు వ్యవసాయ శాఖ సమాయత్తమవుతోంది. రాష్ట్రంలోనే త క్కువ వర్షం నమోదైన రాయలసీమ జిల్లాల్లో ఆగస్టులో కురిసే వర్షాలకు పొలాలకు అనువైన పంటలు సాగుచేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడానికి వ్యవసాయశాఖకమిషనర్ హరి జవహర్ మంగళవారం కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల జేడీలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో వివిధ వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు, వివిధ పంటల ప్రధాన శాస్త్రవేత్తలు పాల్గొననున్నారు.



ప్రధాన పంటల సాగుకు ముగిసిన గడువు

జిల్లాలో ప్రధాన పంటలు పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, ఆముదం పంటల సాగుకు జూలై నెలాఖరుకు గడువు తీరింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 6.36 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటి దాకా సాగైంది 2.69 లక్షల హెక్టార్లే. ఇంకా లక్షల హెక్టార్లలో పంటలు సాగు కావాల్సి ఉంది. ఆగస్టులో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వం ఏదో ఒక పంటను రైతులు సాగు చేసేలా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించడం తో వ్యవసాయ శాఖ కమిషనర్ హరిజవహర్ మంగళవారంఅనంతపురంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆగస్టులో సాగు చేసేందుకు అనువైన పంటలపై చర్చిస్తారని రైతులకు అనువైన విత్తనాలు, ఎరువులు, సూక్ష్మపోషకాలు ఎంత మొత్తంలో అవసరమయ్యేదీ ప్రతిపాదనలు సిద్ధం చేస్తారని ఆయన తెలిపారు.

జిల్లాలో సాగు సగమే వివరాలు

పంట	సాధారణ సాగు	ఇప్పటి దాకా సాగైంది
వరి	76474	388
జొన్న	12613	109
సద్ద	8492	2218
మొక్కజొన్న	31399	16346
కొర్ర	14192	2738
కందులు	60835	30459
మినుములు	1811	667
పెసలు	5521	8675
వేరుశనగ	110124	38779
పత్తి	208221	146230
పొద్దుతిరుగుడు	18	8
ఆముదం	35731	8716
సోయాబీన్	283	120
మిరప	15936	1768
ఉల్లి	20754	6169
టమోట	1951	448
ఇతర పంటలు	24773	4776
మొత్తం	636424	69551

పెద్దాసుపత్రిలో ఏసీబీ ఆరా

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు పెద్దాసుపత్రిలో సోమవారం ఏసీబీ అధికారులు ఆరా తీశారు. ఉదయం పలు విభాగాల్లో వివరాలు సేకరించారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి కార్డియాలజీ, క్యాత్‌ల్యాబ్, కొత్త పరికరాలు వివరాలను అడిగినట్లు తెలిసింది. ఇటీవల ఔట్‌సోర్సింగ్ ద్వారా పోస్టుల భర్తీకి సంబంధించిన వివరాలను అడిగినట్లు సమాచారం. రెండు నెలల క్రితం బదిలీ అయిన క్లర్క్‌ను రప్పించి వివరాలు ఇస్తామని వైద్య శాఖ సిబ్బంది చెప్పినట్లు తెలిసింది.

బైక్‌ను ఢీ కొట్టిన కారు - వ్యక్తి మృతి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జయన్న

ఓర్వకల్లు: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై హుసేనాపురం బస్‌స్టేజీ సమీపాన సోమవారం ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఓర్వకల్లుకు చెందిన చెట్ల జయన్న(56) పనినిమిత్తం హుసేనాపురం గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్లాడు. హుసేనాపురం బస్‌స్టేజీ సమీపాన ఆయన బైక్‌ను నంద్యాల నుంచి కర్నూలుకు వెళ్తున్న కారు ఢీ కొట్టడంతో జయన్నకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. జయన్నకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ చంద్రబాబునాయుడు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచ్ పెద్దయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పాఠశాల వరండా పైకప్పు పెచ్చులూడి

విద్యార్థినికి గాయాలు


సమీరా తలపై గాయాలను చూస్తున్న ఉపాధ్యాయులు


ఊడి పడిన పెచ్చులు


దెబ్బతిన్న బండ పరుపు

మంత్రాలయం: మండల పరిధిలోని చిలకలడోణలోని ఎంపీయుపీ పాఠశాల వరండా పెచ్చులూడి ఓ విద్యార్థినికి స్వల్ప గాయాలయ్యాయి. ఉదయం గ్రామ ఎస్సీ కాలనీలోని పాఠశాలకు విద్యార్థులు చేరుకున్నారు. స్కూల్ వరండాలోకి వెళ్తుండగా పైకప్పు పెచ్చులూడి 4 తరగతి విద్యార్థిని సమీరాపై పడ్డాయి. ఈ ఘటనలో సమీరాకు స్వల్ప గాయాలు కావడంతో విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

కాగా రెండేళ్ల క్రితం ఎస్ఎస్ఏ నిధులు రూ. 20లక్షలతో పాఠశాల భవనం నిర్మించారు. రెండు సంవత్సరాలకే పాఠశాల పై కప్పు పెచ్చులూడడంతో నాణ్యత లోపించిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఫ్లోరింగ్ కూడా పూర్తిగా లేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

రాంగ్‌రూట్‌లో వెళ్లిన 8 మందికి జైలు శిక్ష

కర్నూలు: చిన్నటేకూరు వద్ద రాంగ్‌రూట్‌లో వెళ్లిన 8 మందికి రెండు రోజుల జైలు శిక్ష పడింది. సోమవారం ఉదయం ఎస్ఐ వెంకటేశ్వరరావు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటోడ్రైవర్లు, మోటారుసైకిలిస్టులు తిరుమలరావు, మోహన్, శ్రీనివాసులు, గొల్లహరికృష్ణ, మౌలాలి, ఓబులేసు నాగార్జున, లింగన్న రాంగ్‌రూట్‌లో వచ్చారు. వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి వారికి రెండురోజుల జైలుశిక్ష విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాంగ్‌రూట్‌లో వెళ్లవద్దని అవగాహన కల్పిస్తున్నా కొంత మంది పట్టించుకోక పోవడంతో కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు.

వ్యక్తిపై దాడి.. నలుగురిపై కేసు

రుద్రవరం: రుద్రవరంలో గ్రామ నివాసి కన్నెగట్ల కాశింపై అదే వీధికి చెందిన వ్యక్తులు సోమవారం కర్రలతో దాడి చేశారు. అన్నం తినకపోవడంతో కాశీం భార్య తన బిడ్డలను తిట్టింది. అయితే తమనే తిట్టిందని పక్కింటి వారు కాశీంతో గొడవ పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నాగేంద్ర, నాగచంద్ర, మరో ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేశారు.

మద్యం దుకాణాల ముట్టడి

- కల్లూరు నుంచి భారీ ర్యాలీ, రాస్తారోకో
- వైన్‌షాపుల వద్ద ఉద్రిక్తత, ఫర్నిచర్ ధ్వంసం
- అఖిల పక్ష నాయకుల అరెస్ట్, విడుదల


ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు, మహిళలు

కల్లూరు: కల్లూరు వక్కెరవాగు సమీపంలో ఉన్న వైన్‌షాపులు తొలగించాలని నెలరోజులుగా అఖిలపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. సోమవారం ఈ పార్టీల ఆధ్వర్యంలో వైన్‌షాపులను ముట్టడించారు. ముందుగా ఇందిరాగాంధీ విగ్రహం నుంచి భారీ ర్యాలీగా అఖిలపక్ష పార్టీల నాయకులు ఐద్వా, ప్రజాసంఘాలు వైన్‌షాపుల వద్దకు చేరుకొని ధర్నాకు దిగారు. ముందస్తు సమాచారం మేరకు అక్కడ పోలీసులు మోహరించడంతో అఖిలపక్ష నాయకులు, పోలీసుల మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పార్టీల నాయకులు కోపోద్రిక్తులై వైన్‌షాపులోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి తగలబెట్టారు. పోలీసులు అడ్డుకోవడంతో అక్కడి నుంచి కల్లూరు ఈద్గా సెంటర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నాకు దిగారు. ట్రాఫిక్ స్తంభించడంతో 4వ పట్టణ సీఐ ఆదేశాల మేరకు వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేసి వ్యానులో స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఎం డివిజన్ కార్యదర్శి రామక్రిష్ణ, కల్లూరు నాయకులు రమణమూర్తి, గోపాల్, సుధాకరప్ప, టీడీపీ నాయకులు ఎన్‌వీ రామక్రిష్ణ, వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు ఫిరోజ్, బీజేపీ నాయకులు జగదీష్, వీరశైవ లింగాయత్ సమితి నాయకులు చంద్రశేఖరప్ప కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మీదేవి, మహిళా సంఘం నాయకులు పి.నిర్మల, అలివేలమ్మ, ధనలక్ష్మి, ప్రమీలమ్మ తదితరులున్నారు. అఖిలపక్ష నాయకులను సొంతపూచికత్తుపై సీఐ నాగరాజరావు విడుదల చేశారు.


రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు


కార్యకర్తలను అరెస్టు చేస్తున్న పోలీసులు

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

- భార్యే చంపిందంటున్న బంధువులు


కృష్ణ మృతదేహం

పత్తికొండ/పత్తికొండ టౌన్: పత్తికొండ పట్టణం కుమ్మరివీధిలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పత్తికొండకు చెందిన కృష్ణ (27) బాలుర గురుకుల పాఠ శాలలో కొన్నేళ్లుగా నైట్‌వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి విధులకు వెళ్లిన కృష్ణ సోమవారం ఇంటికి చేరుకున్నాడు. అయితే తెల్లవారుజామున భర్త తీవ్ర కడు పునొప్పితో మృతి చెందాడని భార్య నీలి మ చుట్టుపక్కల వారికి, బంధువులకు చెప్పింది. కృష్ణ మృతదేహం చూసేందుకు వచ్చిన బంధువులు గొంతు దగ్గర నొక్కిన గాట్లు కన్పించడంతో కృష్ణ మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి అన్న వీరశేఖర్ పత్తికొండ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ మధుసూదన్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

వివాహేతర సంబంధమే మృతికి కారణమా?

ఎప్పటిలాగే రాత్రి డ్యూటీ ముగించుకుని సోమవారం తెల్లవారు జామున ఇంటికి వచ్చిన క్రిష్ణ భార్యతో ఘర్షణ పడినట్లు బంధువులు చెబుతున్నారు. కొద్ది రోజులుగా నీలిమకు వివాహేత సంబంధం ఉందని కృష్ణ ఆరోపించేవాడు. సోమవారం తెల్లవారు జామున కృష్ణ ఇంటికి వచ్చే సరికి అపరిచిత వ్యక్తి ఇంట్లో ఉండటంతో ఘర్షణ జరిగిందని, విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు ప్రియుడితో కలిసి నీలిమ కృష్ణను హత్య చేసిందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఇద్దరు మట్కా బీటర్ల అరెస్టు

బేతంచెర్ల: స్థానిక పాత తహసీల్దారు కార్యాలయం వెనుక మట్కా నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ తిరుపాలు సోమవారం దాడులు నిర్వహించారు. బేతంచెర్లకు చెందిన హుస్సేన్ పీరా, రామిరెడ్డిని అరెస్టు చేసి వారి నుంచి రూ.30వేలును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జేసీ

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సోమవారం జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తనిఖీ చేశారు. గోస్పాడు పసురుపాడు, చింతకుంట్ల, జూలేపల్లె, తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులను మండల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో ఎక్కడ కూడా కోడ్ ఉల్లంఘన జరగకుండా అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఆర్ఐ గురుస్వామి, సిబ్బంది ఉన్నారు.

దుష్ప్రచారం తగదు: మంత్రి


మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు కళ్లముందు కనిపిస్తున్నప్పటికీ ఏమీ చేయడం లేదంటూ వైసీపీ ప్రజల్లో దుష్ప్రచారం చేయడం తగదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లె, బిల్లలాపురం, కానాల గ్రా మాల్లో ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు శిల్పా మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. నియోజకవర్గ ప్రజలపైన అభిమానం ఉంటే శిల్పా మోహన్‌రెడ్డి పోటీ చేసేవారేకాదని, కేవలం అధికార దాహంతో ఏడాదిన్నర కాలానికి సాంప్రదాయ విలువలకు తిలోదకాలు ఇచ్చి శిల్పా పోటీ చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, డాక్టర్ బాబన్, తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం తోట త్రిమూర్తులు, శ్రీనుబాబు, నంద్యాల మండల టీడీపీ అధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, నాయకులు లక్ష్మిరెడ్డి, లక్ష్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

భూమా బ్రహ్మానందరెడ్డి


మంత్రి అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరిన యువకులు

నంద్యాల: ముస్లిం మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం 36వ వార్డులోని సంజీవనగర్, శ్రీనివాస నగర్, రామనాథ్‌రెడ్డినగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో మతతత్వ పార్టీతో జతకట్టిందని టీడీపీపై విమర్శలు గుప్పించి తాము మాత్రం లౌకికవాదులమని మాయమాటలు చెప్పి వైసీపీ ఓట్లు దండుకున్నదని విమర్శించారు. ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో టీడీపీలో చేరిన యువకులు

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు టీడీపీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోసం కృషి చేయాలని కోరారు.

స్థానికేతరులకు ఓటు వేయకండి: బైరెడ్డి


ఎన్నికల ప్రచారంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

నంద్యాల రూరల్: స్థానికేతర అభ్యర్థులకు ఓటు వేయకండి అని రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లె, బిల్లలాపురం, పెద్దకొట్టాల గ్రామాలలో ఆయన ఉప ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాలలో ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలకు మొదటి నుంచి స్థానికేతరులే ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎన్నుకుం టున్నారని, అభ్యర్థులు పార్టీ పదవులను అనుభవించారే కానీ పట్టణంలో ఎటువంటి అభివృద్ధి చేయకపోగా ఒక నాయకుడు రాజకీయాన్ని వ్యాపారం చేస్తే, మరొక నాయకుడు భూమి కబ్జాదారులకు అండగా ఉండి ప్రజా ధనాన్ని, ప్రజల సొమ్ము దోచారన్నారు. నంద్యాల అభివృద్ధి చెందాలంటే తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని కోరారు.

పశుగ్రాసం క్షేత్రాలపై అవగాహన

గడివేముల: మండలంలోని గ్రంథివేముల గ్రామంలోని గ్రామైక్య సంఘాలకు పశుగ్రాసం క్షేత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏపీఎం అంబమ్మ తెలిపారు. ఒక్కొక్క రైతు ఐదు ఎకరాల వరకు పశుగ్రాసం క్షేత్రాలను సాగు చేయవచ్చాన్నారు. సాగు చేసిన రైతుకు ఎకరానికి గడ్డి పెంచేందుకు రూ.48వేలు, గుత్తకు రూ.30వేలు సంవత్సరానికి ఇస్తారన్నారు. కార్యక్రమంలో గ్రంథివేముల గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు ఎల్లమ్మ, వెలుగు సీసీలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల బరిలో ఎమ్మార్పీఎస్

కర్నూలు(రూరల్): నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బరిలో నిలుస్తోంది. ఎమ్మార్పీఎస్ తరపున నంద్యాల దళిత పేటకు చెందిన భూపనపాటి నరసింహులు మాదిగను అభ్యర్థిగా మందకృష్ణమాదిగ సోమవారం ప్రకటించినట్లు కర్నూలు నగర అధ్యక్షుడు పీఎల్ మధు తెలిపారు. అగ్రకుల పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని మాదిగలు 24 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు చేస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆనంద్, సుదర్శనం, నూరి, రాజ్‌కుమార్, వెంకటేశ్, శివశంకర్, యోహోషువ పాల్గొన్నారు.

పరిశీలనకు కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు

కర్నూలు(రాజ్‌విహార్): నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకుగానూ కాంగ్రెస్ పార్టీ తరపున కొందరి పేర్లను పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డికి పంపినట్లు డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి సోమవారం తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయం మేరకు మగ్బుల్ హుసేన్, అబ్దుల్ ఖాదర్, పుల్లయ్య, మురళీకృష్ణగుప్తా, ఓబులేసు, మోహన్‌రావు, చిన్న వెంకటస్వామి, రియాజుల్లా పేర్లను పంపినట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థి ఖరారైన వెంటనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

'ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించండి'

గడివేముల: 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలని గడివేముల ఎంపీహెచ్ఈవో బాలసుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం గడివేములలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు ఎంఆర్ వ్యాక్సిన్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిజిల్స్-రూబెల్లా వ్యాధులను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఈవ్యాక్సిన్లను పంపిణీ చేసిందన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ వ్యాక్సిన్లను పిల్లలకు వేస్తామన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ వేణుగోపాల్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలి'

నంద్యాల టౌన్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సైకిల్‌యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి చిన్న తెలిపారు. స్థానిక సీపీఎం కార్యాలయం నుంచి సైకిల్ యాత్ర సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ ఆగస్టు 1, 2వ తేదీల్లో జిల్లా ప్లీనరీ సమావేశాన్ని డోన్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వర్షం కోసం పూజలు

గడివేముల: వర్షం కురువాలని మండలంలోని గడిగరేవుల గ్రామస్థులు సోమవారం దుర్గా బోగేశ్వరంలోని రుష్యశృంగ మహర్షికి పూజలు నిర్వహించారు. గ్రామస్థులు దుర్గాబోగేశ్వరుడికి అభిషేకం చేసి ఆ నీళ్ళతోనే రుష్యశృంగ మహర్షికి కూడా అభిషేకం చేశారు. అనంతరం వరుణ పూజలు నిర్వహించారు.

అన్నివర్గాల ప్రజలకు అండగా టీడీపీ

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామశ్వరరావు


మాట్లాడుతున్న బోండా ఉమామహేశ్వరరావు

నంద్యాల: రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా 30, 33 వార్డుల్లో వివిధ సామాజిక వర్గాల ప్రజలు, మహిళలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాయితీ రుణాలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కాపు సామాజిక వర్గానికి ప్రభుత్వం ఏడాదికి రూ.1000 కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు. ఈ నిధులతో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు, శిక్షణ, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, విదేశీ విద్యను అభ్యసించేందుకు ఒక్కొక్కరికి రూ.10లక్షలు అందిస్తారని అన్నారు. ఉప ఎన్నికల్లో టీ డీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో కౌన్సిలర్ కొండారెడ్డి, స్థానిక వార్డుల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

వైసీపీని ఆదరించండి: శిల్పా


ఎన్నికల ప్రచారంలో శిల్పా మోహన్‌రెడ్డి

నంద్యాల టౌన్: వైసీపీకి ఓటు వేసి ఆదరించాలని నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలలో భాగంగా పట్టణంలోని చాంద్‌బడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలంటే వైసీపీని గెలిపించాలన్నారు. పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నట్లు, అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇప్పించినట్లు తెలిపారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సులోచన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతునగర్‌లో శిల్పా ప్రచారం

నంద్యాల రూరల్: మండలంలోని రైతునగరం గ్రామంలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధికారంలో ఉన్న కాలంలో నంద్యాలలో వీధివీధికి సీసీ రోడ్లు, మురుగు కాల్వలను వేయించామన్నారు. ఆయన వెంట రామసుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీకి నూర్‌బాషా దూదేకుల సంఘం మద్దతు


కరపత్రాలను విడుదల చేస్తున్న చమన్‌సాబ్

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి నూర్‌బాషా దూదేకుల సంఘం పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, అనంతపురం జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్ పేర్కొన్నారు. సోమవారం నూర్‌బాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్ అధ్యక్షతన స్థానిక దూదేకుల షాదిఖానాలో 41,42 వార్డుల దూదేకుల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా ముద్రించిన కరపత్రాలను చమన్‌సాబ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి బాబూలాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాలూరు ఉసేన్, డాక్టర్ పర్ల దస్తగిరి, నూర్‌బాషా పాల్గొన్నారు.

అభివృద్ధి- సంక్షేమం టీడీపీ నినాదం: ఏవీ


కటిక వ్యాపారులతో ఏవీ సుబ్బారెడ్డి

నంద్యాల: నంద్యాల నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే టీడీపీ నినాదమని ఏపీఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కటిక సంఘం నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ హనీఫ్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది వ్యాపారులు ఏవీ సమక్షంలో టీడీపీలో చేరారు. కటిక సంఘం నాయకులు కాశీం, షరీఫ్, మహబూబ్, రెహమాన్, అయూబ్, సులేమాన్, మస్తాన్, సభ్యులందరిని ఏవీ సుబ్బారెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తామంతా ప్రస్తుతం అభివృద్ధిని చూసి టీడీపీలో చేరుతున్నట్లు కటిక వ్యాపారు సంఘం నాయకులు ప్రకటించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నంద్యాల(నూనెపల్లె): శిరివెళ్ల మండలం గోవిందపల్లె గ్రామానికి చెందిన సుంకన్న (57) సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు సుంకన్నను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సుంకన్న మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

కరుణించిన వరుణుడు

• ఆరుతడి పంటలకు ఊపిరి




కళకళలాడుతున్న పసుపు, మొక్కజొన్న పంటలు

నంద్యాల టౌన్: వరుణుడు కరుణించాడు.. శని, ఆదివారం రాత్రి కురిసిన వర్షాలు ఆరుతడి పంటలకు ఊపిరి పోశాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలకు పంటలన్నీ కళకళలాడుతున్నాయి. గత కొన్ని రోజులుగా వర్షం లేకపోవడంతో రైతులలో ఆందోళన నెలకొంది. ముందస్తు వర్షాలతో ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు వర్షంపై ఆశలు పెట్టుకున్నారు. నీరు లేక పంటలు ఎండు ముఖం పట్టడంతో రైతులు నిరాశలో ఉన్నారు. దీంతో రెండు రోజులుగా కురిసిన వర్షం రైతుల్లో ఆనందం నింపింది. ముందస్తుగా సాగు చేసిన మొక్కజొన్న, కంది, మినుము పంటలకు ఎరువులు జోరుగా వేస్తున్నారు. నంద్యాల వ్యవసాయ శాఖ పరిధిలో బండిఆత్మకూరు, మహానంది, నంద్యాల, పాణ్యం, గోస్పాడు మండలాల్లో మినుము, మొక్కజొన్న, కంది పంటలు సాగు చేశారు. ఇందులో మొక్కజొన్న 1500 ఎకరాలు, కంది వెయ్యి ఎకరాలు, మినుము 1200 ఎకరాలకుపైగా సాగు చేశారు. ఈ పంటలు అధికంగా వర్షంపై ఆధారపడి ఉన్నాయి. గత రెండు రోజులుగా వర్షాలు పడటంతో పసుపు, అరటి, కంది, పత్తి, మొక్కజొన్న పంటలు కళకళలాడుతున్నాయి.

వర్షం రావడంతో ఎరువులు వేస్తున్నాం



గత కొన్ని రోజులుగా వర్షం కోసం ఎదురు చూస్తున్నాం. వర్షం రాకపోవడంతో మందు వేయలేదు. శని, ఆదివారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురవడంతో పసుపు, మొక్కజొన్నకు ఎరువులు వేస్తున్నాం.

- నారాయణ, రైతు

పులిదాడిలో కణితి మృతి

నంద్యాల టౌన్: నంద్యాల ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని చెలమ రేంజ్‌లో బసాపురం చెరువు వద్ద కణితిపై పులి దాడి చేయడంతో కణితి మృతి చెందింది. బసాపురం చెరువులోకి నీరు తాగడానికి వచ్చిన కణితిపై పులి దాడి చేసి ఉండవచ్చునని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సీవైఎన్ గౌడ్ తెలిపారు. కణితిపై పులి ఆదివారం దాడి చేసి ఉండవచ్చునన్నారు. కణితి మృత దేహానికి స్థానిక పశు వైద్యుడు చంద్రశేఖర్ పోస్టుమార్టం నిర్వహించారు. కణితి మెడను పులి కొరికినట్లు ఫారెస్టు అధికారులు గుర్తించారు. అడవిలో పులుల సంఖ్య పెరిగిందని, అనుమతి లేకుండా అడవిలోకి వ్యక్తులు ప్రవేశించరాదని అన్నారు.



కణితికి పోస్టుమార్టం చేస్తున్న వైద్యుడు

సారా స్థావరాలపై దాడులు

నంద్యాల(నూనెపల్లె): నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల సందర్భంగా జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీరాములు ఆదేశాల మేరకు నంద్యాల పట్టణ శివారుల్లోని సారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు నంద్యాల ఎక్సైజ్ సీఐ జయరామ్‌నాయుడు తెలిపారు. అరుంధతినగర్, పీవీనగర్‌లో నిర్వహించిన దాడుల్లో 2200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. అలాగే కుందూనది పరివాహక ప్రాంతాల్లో సారా తయారీకి ఉపయోగించే డ్రమ్ములను, పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో వన్‌టౌన్ ఎస్‌ఐ నవీన్‌బాబు, తాలుకా ఎస్‌ఐ తిమ్మారెడ్డి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లలితాదేవి, ఆళ్లగడ్డ ఇన్‌స్పెక్టర్ ఎం.చంద్ర, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న సారా డ్రమ్ములతో ఎక్సైజ్ సిబ్బంది

'ఒకే టీకాతో రెండు వ్యాధుల నివారణ'



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నంద్యాల టౌన్: ఒకే టీకాతో రెండు వ్యాధులు నివారించవచ్చునని వైద్యుడు చంద్రశేఖర్ అన్నారు. మహానంది మండలం ఎం.తిమ్మాపురంలో మీజిల్స్-రూబెల్లా టీకా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఎం.తిమ్మాపురంలో స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు చంద్రశేఖర్ మాట్లాడారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పని ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ర్యాలీలో వైద్య సిబ్బంది ఉసేన్‌రెడ్డి, మహానందీశ్వర పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అంకాలమ్మ, సైమన్ పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

సెక్టోరియల్ అధికారి సోమశేఖర్‌రెడ్డి

నంద్యాల రూరల్: ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సెక్టోరియల్ అధికారి సోమశేఖర్‌రెడ్డి, పోలింగ్ కేంద్రాల పరిశీలకుడు మధుసూదనరెడ్డి అన్నారు. సోమవారం వారు ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. మున్సిపల్ టౌన్‌హాల్, సమతా ఇంగ్లీష్ మీడియం, ప్రభుత్వ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల, శివానంద పాఠశాల, మున్సిపల్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి

నేడు ఈవీఎంల పరిశీలన

నంద్యాలరూరల్: నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా మంగళవారం బొమ్మలసత్రం వద్ద ఉన్న ఈవీఎంలను ప్రత్యేక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ సమక్షంలో పరిశీలించనున్నట్లు ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఈవీఎంల పరిశీలనకు ఎన్నికల్లో పాల్గొనే అన్ని పార్టీల తరపున నాయకులు వచ్చి ఈ పరిశీలనలో పాల్గొనవచ్చని ఆర్డీవో తెలిపారు.

ఉప ఎన్నికల నేపథ్యంలో బైండోవర్ కేసులు: ఎస్‌ఐ

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. 15 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎవరూ ఘర్షణలకు పాల్పడవద్దని, సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

'కోడ్ ఉల్లంఘన జరగకుండా చూడండి'

నంద్యాల రూరల్: నంద్యాల అసెంబ్లీకి జరుగుతున్న ఉప ఎన్నికల సందర్భంగా కోడ్ ఉల్లంఘన జరగకుండా చూడాలని ఎంపీడీవో గుర్రం భాస్కర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మంగళవారం నుంచి జరగనున్న ప్రభుత్వ పింఛన్ల పంపిణీ 5వ తేదీ లోపల ముగించాలన్నారు. గ్రామాలలో పార్టీల నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేయకుండా చూడాలని సూచించారు.

'ఆరోగ్య సిబ్బందికి సహకరించండి'

గడివేముల: విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేసేందుకు వస్తున్న ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని గడివేముల మండలంలోని ప్రధానోపాధ్యాయులకు ఇన్‌చార్జి ఎంఈవో బ్రహ్మం తెలిపారు. 15 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న విద్యార్థులందరికీ ఈ వ్యాక్సిన్లు వేయించాలన్నారు.

'పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం'

నంద్యాల(ఎడ్యుకేషన్): ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని శ్రీచైతన్య పాఠశాల బ్రాంచి-4 ప్రిన్సిపాల్ రఘునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక చామకాల్వ సెంటర్‌లోని చైతన్య పాఠశాలలో ప్రీప్రైమరీ విభాగం విద్యార్థులకు సెల్ఫ్ హెల్ప్ స్కిల్స్, శుభ్రత, పరిశుభ్రత అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు చేతుల పరిశుభ్రతకు డెటాల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహాయ ఏజీఎం ప్రశాంత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, ఏవో బాబు, డీన్ మద్దిలేటి, కళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం

నంద్యాల డివిజన్ స్థాయి అధికారుల ఫోన్ నెంబర్లు

ఆర్డీవో	- 9849904165
డీఎస్పీ	- 9440795533
కమిషనర్	- 9849905860
మిల్క్ డెయిరీ ఎండీ	- 9849244945
ట్రాన్స్‌కో డీఈ	- 9440813323
ట్రాన్స్‌కో టౌన్ ఏడీ	- 9440813342
ట్రాన్స్‌కో ఏడీ రూరల్	- 9440813347
మున్సిపల్ ఇంజనీర్	- 9849906655
పీఆర్ ఈఈ	- 8886111103
పీఆర్ డీఈ	- 8886111492
హౌసింగ్ డీఈ	- 7093931246
ఆర్అండ్‌బీ ఈఈ	- 9440818078
ఆర్అండ్‌బీ డీఈ	- 9440818395
కేసీ కెనాల్ ఈఈ	- 9440903497
తెలుగుగంగ ఎస్ఈ	- 8500874294

- శిల్పా మోహన్‌రెడ్డి బాటలో తమ్ముడు చక్రపాణిరెడ్డి
- 3న వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరే అవకాశం
- టీడీపీ ఎంపీ సీఎం రమేష్ తదితరుల బుజ్జగింపు

అన్నా..నీ వెంటే..!

ఆంధ్రజ్యోతి-కర్నూలు:టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి వైసీపీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. విషయం తెలిసిన వెంటనే టీడీపీ రాష్ట్ర నాయకులు రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. అంత కుముందు నంద్యాలలోని ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి స్వగృహానికి ఆయన అన్న, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు వచ్చారు. ఇద్దరూ రెండున్నర గంటపాటు ఏకాంతంగా చర్చించుకున్నారు. ఈనెల 3న వైసీపీ అధినేత జగన్ నంద్యాల ఎన్నికల ప్రచారానికి రానున్నారు. రోడ్ షోతో పాటు ఎస్‌పీజీ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. ఈ సభలోనే జగన్ సమక్షంలో శిల్పా చక్రపాణిరెడ్డికి వైసీపీ కండువా వేసే విషయంపై ప్రధానంగా చర్చ సాగిందని పలువురి సమాచారం. అన్నదమ్ముల మధ్య చర్చల అనంతరం ఎమ్మెల్సీ శిల్పా చేసిన ప్రకటన ఆయన వైసీపీలో చేరడం ఖాయమనే సంకేతాలకు బలం చేకూరుతోంది. 'టీడీపీలో నమ్మకమైన కార్యకర్తగా పనిచేస్తున్నా.. తగుప్రాధాన్యం ఇవ్వడం లేదు. పార్టీలో ఉన్న తమ కన్నా వైసీపీ నుంచి వచ్చిన వారికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.అనుచరులు, కార్యకర్తలతో త్వరలో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయం మేరకు కీలక నిర్ణయం తీసుకుంటా' అని శిల్పా చక్రపాణి రెడ్డి మీడియాకు వివరించారు. దీన్ని బట్టి చక్రపాణిరెడ్డి టీడీపీని వీడటం ఖాయమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

వైసీపీ కీలక నాయకులకు టీడీపీ గాలం

ఎమ్మెల్సీ శిల్పా వైసీపీలో చేరితే.. ఆ పార్టీకి షాక్ ఇచ్చేందుకు టీడీపీ ఎత్తులు వేస్తున్న ట్టు తెలిసింది. శిల్పాను వైసీపీలో చేర్చుకోవడాన్ని వ్యతిరేకిస్తున్న వైసీపీ కీలక నాయకులకు గాలం వేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇదే జరిగితే జిల్లాలో ఉప ఎన్నిక సరికొత్త రాజకీయ సమీకరణాలకు వేదికగా మారుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

చక్రపాణితో సీఎం రమేష్ భేటీ

ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డితో ఆయన సోదరుడు శిల్పా మోహన్‌రెడ్డి చర్చలు జరిపారని తెలిసి టీడీపీ అధినాయకత్వం అప్రమత్తమైంది. ఎన్నికల వేళ ఎమ్మెల్సీ స్థాయి నాయకుడు పార్టీని ఫిరాయిస్తే ప్రజల్లోకి మరోలా సంకేతాలు వెళ్తాయని, శిల్పాను పార్టీని వీడకుండా చేయాలని రాష్ట్ర నాయకులు రంగంలోకి దిగారు. కడప జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కడప, చిత్తూరు ఎమ్మెల్సీలు బీటెక్ రవి, దొరబాబు సాయంత్రం శిల్పా చక్రపాణి రెడ్డి ఇంటికి వెళ్లి రెండు గంటల పాటు చర్చించారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణిరెడ్డి తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, ఉద్దేశపూర్వకంగానే కొందరు నాయకులు తాను పార్టీని మారుతున్నట్టు ప్రచారం చేస్తూ పొమ్మన లేక పొగ పెడుతున్నారని, తనకు సీఎం చంద్రబాబుపై ఎంతో నమ్మకం ఉందని, స్థానిక నాయకులు తనను విశ్వసించడం లేదని ఏకరువు పెట్టినట్టు తెలిసింది. అన్ని విషయాలు సీఎంతో చర్చిద్దామని,రాజకీయంగా మంచి భవిష్యత్ ఉంటుదని, ఉపఎన్నిక వేళ తొందరబాటు నిర్ణయాలు తీసుకోవద్దని నాయకులు సూచించినట్టు సమాచారం. అయితే శ్రీశైలం టిక్కెట్‌కు శిల్పా పట్టు బట్టినట్టు తెలుస్తోంది.



శిల్పా చక్రపాణితో చర్చిస్తున్న మంత్రి కాల్వ శ్రీనివాసులు, ఎంపీ సీఎం రమేష్

- మధ్యాహ్నం భోజనంలో అక్రమాల నివారణకు చర్యలు
- ప్రభుత్వమే సరఫరా
- ఒక్కో వారానికి ఒక్కో రంగు ముద్ర
- నేటి నుంచి అమలు

మెనూలో మార్పు

ఆలూరు: మధ్యాహ్న భోజనం మెనూలో ప్రభుత్వం మార్పు చేసింది. దీంతో పాటు కోడిగుడ్ల పంపిణీలో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంది. ఇప్పటి దాకా బహిరంగ మార్కెట్, ఎన్జీవోస్ ద్వారా గుడ్లు సరఫరా అయ్యేవి. అయితే వంట నిర్వాహకులు విద్యార్థులకు గుడ్లు సక్రమంగా పంపిణీ చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నెలలో ఐదు వారాలకు గాను ఒక్కో వారానికి ఒక్కో రంగుతో కూడిన ఎండీఎం మద్ర వేసిన గుడ్లను సరఫరా చేయనుంది. దీనివల్ల ఒక వారానికి సంబంధించిన గుడ్లు మరో వారానికి సరఫరా చేసే అవకాశం ఉండదని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు 2,854 ఉండగా ఒకటి నుంచి పదో తరగతి వరకు 4.20 లక్షల మంది చదువుతున్నారు. ఇందులో 3.60 లక్షల మంది మధ్యాహ్న భోజనం తింటున్నట్లు విద్యాశాఖ అధికారులు లెక్కలు చెబుతున్నారు. మొత్తం 2,850 వంట ఏజెన్సీలు ఉన్నాయి. ఇప్పటి వరకు వీరంతా కోడిగుడ్లను బహిరంగ మార్కెట్లలో కొనుగోలు చేసి విద్యార్థులకు అందజేస్తున్నారు. అయితే వంట నిర్వాహకులు సక్రమంగా పంపిణీ చేయడం లేదన్న ఆరోపణలు వస్తుండడంతో ప్రభుత్వమే సరఫరా చేయాలని నిర్ణయించింది. గుడ్ల సరఫరా అమలు, చెల్లింపులు వంటి విషయంపై విద్యాశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. వాటిని హెచ్‌ఎంలు తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

వారానికి మూడు గుడ్లు

రంగుల ముద్ర వేసిన గుడ్లను వారానికి మూడు సార్లు తప్పనిసరిగా ఇవ్వాలి. ఈ విధానం జూలై నుంచే అమలు కావాల్సి ఉంది. అయితే చాలా చోట్ల సక్రమంగా అమలు కావడం లేదని విద్యాశాఖ నిర్వహించిన సామాజిక తనిఖీలో బహిర్గతమైంది. ధరలు పెరిగాయని, తమకు గిట్టుబాటు కావడం లేదంటూ కొన్ని చోట్ల వంట ఏజెన్సీలు సరిగా ఇవ్వడం లేదన్న విషయం వెల్లడైంది. దీంతో ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంది. ఇప్పటి వరకు మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీలకు కోడిగుడ్డు కింద ఇస్తున్న రూ.2.35 ప్రభుత్వం మినహాయించనుంది. కూరగాయల విషయంలో స్వల్ప మార్పు లు చేశారు. అలాగే కోడిగుడ్లు తినని విద్యార్థులకు రెండు అరటిపండ్లు వడ్డించాల్సి ఉంది.



భోజనం చేస్తున్న విద్యార్థులు

పాఠశాల విద్యాశాఖ సూచనలు

ఆగస్టు 1 నుంచి కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. దీంతో సంబంధిత మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు ఎన్‌జీవోలు సరఫరా చేస్తున్న చోట వారికి గుడ్డు ఒక్కో మార్కెట్‌లో కొనరాదని ప్రతి పాఠశాల హెచ్‌ఎం గమనించాలి. ఈ విషయం పంట ఏజెన్సీలకు తెలియజేయాలి. గుడ్లు కలర్ ఎండీఎం స్టాప్‌ను జిల్లా అధికారులు సరఫరా చేస్తారు.

- హెచ్‌ఎం, ఎండీఎం ఇన్‌చార్జి, టీచర్ స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలి
- గుడ్లను సరఫరా చేసేవారికి నిర్ణిత ప్రొఫార్మాలో రసీదు ఇవ్వాలి. దానిపై ఎంఈవో కౌంటర్ సంతకం చేయాలి.
- ప్రతి నెల 5వ తేదీ లోపు కన్సల్టెంట్ రిపోర్టును డీఈవో కార్యాలయంలోని ఎండీఎం సెక్షన్‌కు అందజేయాలి. మొదటి నెల ప్రకారం గుడ్లు సరఫరా చేయాలి. తర్వాత నెల నుంచి ఇండెంట్ ప్రకారం సరఫరా చేయాలి.
- వంట ఏజెన్సీ, ఎన్‌జీవో వారికి గుడ్ల నిమిత్తం ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము రూ.2.35 పైసలు ఆగస్టు 1వ తేదీ నుంచి చెల్లింపుల్లో ఆ మొత్తం అనగా రూ.2.35 వంట ఖర్చులో తగ్గించి చెల్లించాలి. దీని ప్రకారం ఆగస్టు 1 నుంచి పాఠశాలలకు వంట ఖర్చుల నిమిత్తం రూ.4.13, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ.6.18 చొప్పున చెల్లించాలి.

వారం	స్టాంప్ రంగు
మొదటి వారం	పసుపు
రెండో వారం	ఆకుపచ్చ
మూడో వారం	నీలం
నాల్గో వారం	ఎరుపు
ఐదో వారం	గోధుమ

మెనూలో మార్పు ఇలా..

వారం	కూరలు
సోమవారం	సాంబరు, గుడ్డు
మంగళవారం	కూరగాయలు
బుధవారం	పప్పు, కూరగాయలు, గుడ్డు
గురువారం	సాంబారు
శుక్రవారం	కూరగాయలు, గుడ్డు
శనివారం	పప్పు, కూరగాయలు


బాబ్బాబు రండి!

- ద్వితీయ శ్రేణి నాయకులకు ఎర వేస్తున్న పార్టీలు
- మున్సిపల్ కౌన్సిలర్ కోసం ఇరు పార్టీల హైడ్రామా
- నంద్యాలలో వేడెక్కుతున్న ఉప ఎన్నిక
- భారీగా ఆఫర్లు ప్రకటిస్తున్న నాయకులు

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 42 వార్డులు, నంద్యాల రూరల్ మండలంలో 20 పంచాయతీలు, గోస్పాడు మండలంలో 15 పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 2.09 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థిగా శిల్పా మోహన్‌రెడ్డి పోటీకి సై అంటున్నారు. వీరితో పాటు ఆర్పీఎస్, కాంగ్రెస్ సైతం తమ అభ్యర్థులను బరిలో దింపనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ మొదలై మూడు రోజులు గడిచాయి. ఓటర్లను అకట్టుకోవడానికి ప్రధాన పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. గ్రామ, వార్డు స్థాయి నాయకులను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నాయి.

ద్వితీయ శ్రేణి నాయకుల కోసం..

నియోజకవర్గంలో 238 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రంలో కనీసం ఇద్దరు ఏజెంట్లు కావాలి. ఏజెంట్లు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రత్యర్థి పార్టీ దూసుకుపోవడం ఖాయం. రాయలసీమలో ఏజెంట్లుగా ఉండాలంటే ద్వితీయ శ్రేణి నాయకులే కీలకం. అంతేకాదు.. ఇంటింటికి వెళ్లి ఓటర్లను మెప్పించి పోలింగ్ కేంద్రానికి తీసుకుని వచ్చేదీ వీరే. కేంద్రాల వద్ద అనుకూలంగా ప్రచారం చేయడంతో పాటు ప్రత్యర్థిని ఎత్తులను పసిగట్టే వారు కూడా వీరే. ఒక్కో పోలింగ్ కేంద్రానికి 8-10 మంది బూత్ స్థాయి, వార్డు స్థాయి నాయకులు అవసరం. ఈ లెక్కన నియోజకవర్గంలో సరాసరి 238పోలింగ్ కేంద్రాలకు 2,380 మంది బలమైన నాయకుల కోసం ప్రధాన పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. కాస్తో కూస్తో బలం ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు, సామాజిక వర్గాల్లో చురుగ్గా పాల్గొనే నాయకుల కోసం గాలం వేస్తున్నాయి.



కొందరు నాయకులు భారీ ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నారు. ఇప్పటికే ఓ కీలక పార్టీ నాయకులు వార్డు, గ్రామ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు చేజారి పోకుండా రూ.10-15లక్షల వరకు పంపిణీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాదు ఎన్నికలు దగ్గర పడుతుండ టంతో ప్రత్యర్థి పార్టీ నాయకులు సహనాన్ని దెబ్బతీసే దిశగా వల పన్నుతున్నారు.

ఉదయం అక్కడ.. రాత్రి ఇక్కడ..

నంద్యాల పట్టణంలో ఆది వారం హైడ్రామా సాగింది. టీడీపీ 12వ వార్డు కౌన్సిలర్ హనీఫ్ ఉదయం వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి శిబిరంలో ప్రత్యక్షమయ్యారు. హనీఫ్ టీడీపీ వీడి వైసీపీలోకి వచ్చారని, ఇక తమతో కొనసాగుతారని వైసీపీ నాయకులు కండువా వేశారు. ఇది జరిగి గంటలు కూడా కాలేదు. రాత్రికే హనీఫ్ టీడీపీ ఆఫీసులో ప్రత్యక్షమయ్యారు. ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, నౌమాన్‌తో కలిసి టీడీపీ కండువా వేసుకుని విలేఖ రుల సమావేశంలో పాల్గొన్నారు. పది రోజుల క్రితం కూడా ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. టీడీపీకి చెందిన కొందరు కార్యకర్తలు శిల్పా సమక్షంలో వైసీపీలో చేరారు. మరుసటి రోజే వారిని ఏవీ సుబ్బారెడ్డి టీడీపీలో చేర్చుకున్నారు. ద్వితీయ శ్రేణి నాయకులకు ఇరు పార్టీలు ఎలా వల వేస్తున్నాయో వీటిని బట్టి తెలుస్తోంది.

నంద్యాల ఉప ఎన్నికపై పవన్ త్వరలో ప్రకటన

నంద్యాల ఉపఎన్నిక ప్రత్యేక పరిస్థితుల్లో అనివార్యమైందని, జనసేన కార్యకర్తలు ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో రెండు రోజుల్లో చెబుతానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోమవారం ప్రకటించారు. పవన్ ఎలాంటి సంకేతాలు ఇస్తారోనని ఆ పార్టీ కార్యకర్తలే కాదు.. రాజకీయ విశ్లేషకులు సైతం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2014 ఎన్నికల్లో ఎన్డీఏ భాగస్వామి పక్షాలు బీజేపీ, టీడీపీతో కలిసి పవన్ పని చేశారు. ఆ తరువాత టీడీపీతో సఖ్యతగానే ఉంటున్నారు. ఉద్దానం వంటి సమస్యలను ప్రభుత్వాన్ని సూటిగానే ప్రశ్నిస్తున్నా.. ఎక్కడా వ్యతిరేకత కనబర్చలేదు. సోమవారం సీఎం చంద్రబాబుతో సమావేశం కావడం, రెండు రోజుల్లో నంద్యాల ఉప ఎన్నికపై ఎలా వ్యవహరించాలో చెబుతానని ప్రకటించడం రాజకీయ చర్చకు తెరలేసింది. ప్రధానంగా నంద్యాల నియోజకవర్గం పరిధిలో బలిజ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు 35-40 వేల మంది ఉన్నారు. వీరితో పాటు పవన్ అభిమానులు సరేసరి.

పరిపాలనా సంస్కరణలు దుర్మార్గం

- 30 ఏళ్ల సర్వీసుతో పదవి విరమణను ఆలోచన తగదు
- ఉద్యోగ వ్యతిరేక విధానాలపై పోరాడుతాం
- ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
- పెన్షనర్లు సంఘం నాయకులు



మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు(కలెక్టరేట్): పరిపాలన సంస్కరణల పేరుతో ప్రభుత్వం ఉద్యోగులను మానసికంగా వేధిస్తోందని ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి మండిపడ్డారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులో 30 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులతో పదవి విరమణ చేయించేందుకు ముసాయిదా సిద్ధం చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి అనుమతి లేకుండా ముసాయిదా బిల్లును తయారు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పదవీ విరమణకు 58 ఏళ్ల వయసును 60 ఏళ్ల చేసి మూడేళ్ల కాకముందే 30 ఏళ్లకు ఉద్యోగ సర్వీసును కుదించడం అన్యాయమన్నారు. దీని వల్ల సేవల్లో నాణ్యత కొరబడుతుందని అన్నారు.గుడ్ గవర్నెన్సీ, ఈ గవర్నెన్సీకి రాష్ట్రం మారుపేరు కావాలం టూనే ఎందుకు ఇలాంటి అనాలోచిత నిర్ణయం తీసుకుందో అర్థకం వాడం లేదన్నారు. పరిపాలన సంస్కరణల పేరుతో రోజుకో నూతన విధానాన్ని ప్రవేశపెడుతూ ఉద్యోగులను మానసికంగా ప్రభుత్వం వేధిస్తోందని విమర్శించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వశాఖల్లో కనీస వసతులు కల్పించి ఈ ఆఫీసును అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా బయోమెట్రిక్ విధానం అమలులో లేదని, కేవలం ఒక్క కర్నూలు జిల్లాలోనే అమలు చేయాలని జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు ఉత్సాహం చూపుతున్నారో అర్థం కావడం లేదన్నారు. జిల్లా కార్యదర్శి జవహర్‌లాల్ మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించేందుకే ఈ విధానాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు.రాజకీయ నిరుద్యోగుల కోసం ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టులు పెంచుకుంటూ, వాళ్ల జీతాలు పెంచుకుంటూ ఉద్యోగుల విశ్రాంత వయోపరిమితిని కుదించే హక్కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణకు 30 ఏళ్ల సర్వీసు అమలు విధానాన్ని రద్దు చేయకపోతే సమ్మె చేయడానికి వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు రావల్సిన 3విడతల డీఏ, 10 నెలల పీఆర్సీ అరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

● **సంతాపం:** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు ఆర్ ముత్తు సుందరం మృతికి జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ తరఫున వారు సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎన్జీవో సలహా సంఘం నాయకులు ప్రభాదరావు, ఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి నామినేషన్



భూమా బ్రహ్మానందరెడ్డి


నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 2వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. శ్రావణ మాసం బుధవారం దశమి మంచిరోజు కావడంతో బ్రహ్మానందరెడ్డి నామినేషన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముందుగా ఆళ్లగడ్డలో దివంగత భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి ఘాట్‌ల వద్ద మంత్రి భూమా అఖిలప్రియ, భూమా నాగమౌనిక, భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి నివాళి అర్పించి, అనంతరం నేరుగా నంద్యాలకు చేరుకుంటారు. భూమా బ్రహ్మానందరెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు టీడీపీ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నారు. వేలాది మందితో ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని బ్రహ్మానందరెడ్డి తన నామినేషన్‌ను దాఖలు చేస్తారు.

బెల్టు షాపులను నియంత్రించండి: సీఎస్

కర్నూలు (కలెక్టరేట్): బెల్టు షాపులను తొలగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. విజయవాడ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఎక్కడా బెల్టు షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు వ్యతిరేకిస్తూ బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 1.23 కోట్ల మంది పిల్లలు ఉన్నారని, వారికి వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ వేయాలన్నారు. హాస్టళ్ల, పాఠశాలల్లోని విద్యార్థులకు తప్పని సరిగా వ్యాక్సినేషన్ వేయించాలన్నారు.కలెక్టర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఎన్టీఆర్ గృహనిర్మాణాల లబ్ధిదారుల ఎంపిక ఇబ్బందికరమన్నారు. ఈ సమావేశంలో ఏజేసీ గోపినాథ్‌జెట్టి, తదితర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పతనం తప్పదు

● పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.పెద్దారెడ్డి



కర్నూలు(న్యూసిటీ): ప్రభుత్వ ఉద్యోగుల జోలికి వస్తే టీడీపీ ప్రభుత్వానికి పతనం తప్పదని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లాఅధ్యక్షుడు కే.పెద్దారెడ్డి మండిపడ్డారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ వయస్సు 58 నుంచి 60 వరకు పెంచి మళ్లీ ఉద్యోగి పనితనాన్ని50 సంవత్సరాలని అంచనా వేయడం ప్రభుత్వ ఉద్యోగ వ్యతిరేకత నిదర్శనన్నారు. పెన్షన్ రూల్స్‌ను 33 ఏళ్ల నుంచి 30ఏళ్లకు తగ్గించి నిర్బంధంగా పదవీ విరమణ చేయించడం అన్యాయమని అన్నారు. ఇదే సత్యమైతే చంద్రబాబు ప్రభుత్వంలో దాదాపు 80 శాతం మంది మంత్రులు అసమర్థులు, ప్రభుత్వ పాలన చేయడానికి అనర్హులని అన్నారు. ఉద్యోగుల వ్యతిరేక విధానాలను మానుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఉద్యోగి ప్రాథమిక హక్కులకు భంగకరమని అన్నారు. ముందుగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన రెండు డీఏ బకాయిలు, పీఆర్సీ అరియర్స్ ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2018లో కొత్త పీఆర్సీని నియమించడానికి 70 ఏళ్లు నిండిన పెన్షనర్లకు అదనపు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడాల్సిన ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు పూనుకోవడం విచారకరమని ఆయన వాపోయాడు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు కోట్ల లింగన్న, ఏ.మద్దిలేటిరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

వైసీపీవి నీచ రాజకీయాలు

మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి



మాట్లాడుతున్న మంత్రులు సోమిరెడ్డి, ఆదినారాయణరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల అభివృద్ధిని వైసీపీ జీర్ణించుకోలేక నీచ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని టీడీపీ ఎన్నికల కేంద్ర కార్యాలయంలో సోమవారం మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో విజ యం కోసం ఓటర్లను ప్రలోభాలు పెట్టేందుకు వైసీపీ డబ్బు రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.

జగన్‌కు పదవి యావ పట్టింది

- రాష్ట్ర గిడ్డంగులు, మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి

జగన్‌కు డబ్బు, సీఎం పదవి యావ పట్టిందని రాష్ట్ర గిడ్డంగులు, మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి అన్నారు. జగన్ పార్టీకి నైతిక విలువలు, సిద్ధాంతాలు లేవని, ఆయన పార్టీలో ఇమడలేక, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న టీడీపీలోకి వచ్చానని చెప్పారు.

ముస్లిం మైనార్టీల మద్దతు టీడీపీకే

- జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్

నంద్యాల ఉప ఎన్నికలో ముస్లిం మైనార్టీల మద్దతు టీడీపీకే ఉం దని అనంపురం జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్ అన్నారు. భూమా నాగిరెడ్డి కలలు త్వరలోనే సాకారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ జిల్లా అధ్య క్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి, మాజీ ఎమ్మెల్సీ మీసాల పద్మజ పాల్గొన్నారు.

ఆనంద లహరి

ఆటపాటలతో ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధన



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ఉన్న చెడ్డపేరు పోగొట్టడానికి కొత్త కార్యక్రమం రాబోతోంది. దాని పేరు కూడా బాగుంది. పక్కా అమలైతే మంచిదే. అదే ఆనందలహరి. ఆట పాటలతో పిల్లలు చదువు నేర్చుకోడానికి ఉపకరణాలు అందించనుంది. వీటి వల్ల పిల్లల్లో అభ్యసనశక్తి పెరుగుతుందని అంటున్నారు. బాల్యం నుంచే సృజనాత్మకత వికసిస్తుందని, ఉన్నత విద్యా ప్రమాణాలకు పునాది పడుతుందని అంటారు.

● జిల్లాలో 108 పాఠశాలల్లో అమలుకు శ్రీకారం
● కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కొత్త కార్యక్రమం

నంద్యాల (ఎడ్యుకేషన్): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు నూతన ఒరవడిలో విద్యాబోధన అందించనున్నారు. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఇద్దరు మాత్రమే ఉంటారు. విద్యార్థులు తక్కువగా ఉండటంతో అన్ని తరగతులకు ఉపాధ్యాయులు ఉండరు. అయితే వీరికి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం తాజాగా నూతన విధానం ఆనందలహరిని అమల్లోకి తెస్తోంది. విద్యార్థులు ఆడుతూ, పాడుతూ అక్కడ ఉన్న ఉపకరణాలను సందర్భోచితంగా వినియోగించుకుంటూ చదువుకుంటారు. ఈ స్వీయ అభ్యసన విధానం చిన్నారుల్లో ఆలోచనా శక్తిని పెంచుతుంది. చదువుపట్ల చిన్నతనం నుంచే ఆసక్తి పెంచుతుంది. రిషివ్యాలీ విద్యా విధానం తరహాలో ఆనందల హరి అభ్యసనం కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

జిల్లాలో 108 పాఠశాలల్లో అమలుకు శ్రీకారం

జిల్లాలో 1,914 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1,52,492 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీటిలో దాదాపు సగం పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులతో బోధించటం అసాధ్యం. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల దూకుడు తట్టుకునేందుకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో వినూత్న రీతిలో విద్యార్థులకు బోధన అందించేందుకు జిల్లాలో దశల వారీగా ఈ కొత్త విధానం అమలు చేయనున్నారు.

జిల్లాలోని 54 మండలాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో మొదటి విడతగా ఒక్కో మండలానికి రెండు చొప్పున 108 పాఠశాలలను ఎంచుకున్నారు. ఆనందలహరి కార్యక్రమానికి సంబంధించి కొంత మంది నిపుణులతో ఈ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఆనందలహరి విద్యా బోధనకు ఒక్కో విద్యార్థికి రూ.వెయ్యి చొప్పున 108 పాఠశాలలను ఎంచుకున్నారు. విద్యార్థులు 20 నుంచి 30 లోపు ఉంటే రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తారు.



సులభంగా బోధన

స్వీయ అభ్యసనంతో పాటు సరళమైన పద్ధతిలో విద్యాబోధన ఉంటుంది. ఒక అడుగు ఉన్న టేబుల్ చెస్ బోర్డు తరహాలో ఏర్పాటు చేసిన కుర్చీలు ఉంటాయి. గోడ అంతా బ్లాక్‌బోర్డు ఉంటుంది. పిల్లలకు బ్లాక్‌బోర్డు మీద కొంత భాగం కేటాయిస్తారు. అక్కడే అందు బాటులో షెల్ఫ్ ఉంటుంది. అందులోని బోధన ఉపకరణాలను తీసుకొని పాఠ్యాంశాలపై సొంతంగా అవగాహన పొందుతారు. సంప్రదాయ పద్ధతిలో ఇద్దరు ఉపాధ్యాయులు 5 తరగతులకు బోధించడం ఇబ్బందే.



విద్యార్థులు వస్తువులను, ఉపకరణాలను, బోధన అభ్యసన పద్ధతులను ఎంత ఉపయోగించేదీ గమనించి వారి స్థాయిని గుర్తిస్తారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఏ మేరకు విషయం తెలిసిందీ స్పష్టమవుతుంది. కృత్యాధార బోధన ద్వారా గణిత భావనలు సందర్భాను సారంగా వైవిధ్యంగా ఉండటంతో ఆసక్తిగా నేర్చుకుంటారు. సాధారణంగా లెక్కలంటే పిల్లల్లో భయం ఉంటుంది. దాన్ని పోగొట్టేందుకు, వారిలో సానుకూల ఆలోచనలు రేకెత్తించేందుకు ఈ బోధన పద్ధతులు ఉపయోగపడతాయి. జట్టుగా ఇందులో పాల్గొనడం వల్ల సాంఘిక నైపుణ్యాలు పెంచుకోడానికి ఒకొరికొకరు సాయపడతారు. కలిసి పని చేయడం నేర్చుకుంటారు. ఇతరులకు అవకాశం ఇవ్వడం, చెప్పింది వినడం వంటి నైపుణ్యాలు పెంచు కుంటారు. ఈ తరహా పద్ధతులు ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో అనుసరిస్తున్నారు. మంచి ఫలితాలు వస్తున్నాయి. విద్యార్థుల ప్రాథ మిక స్థాయిలోనే బలమైన విద్యా పునాది ఏర్పడటానికి ఆనందలహరి ఉపయోగపడుతుంది.

స్వీయ అభ్యాసంతో బహుళ ప్రయోజనం



ఆనందలహరి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్వీయ అభ్యాసనా శక్తి పెరుగుతుంది. బోధనా ఉపకరణలు వారి స్థాయికి తగ్గట్లు ఉంటాయి. విద్యార్థుల్లో అవగాహన ఏ మేరకు కలిగిందో ఎప్పటికప్పుడు తెలుస్తుంది. విద్యార్థులు భయం వీడి సొంతంగా పలు కృత్యాల ద్వారా నేర్చుకుంటారు.
- ఎస్.బ్రహ్మం, ఎంఈవో, నంద్యాల

అంతా బినామీలే..

● మున్సిపల్ దుకాణాల ఆదాయానికి గండి
● చోద్యం చూస్తున్న అధికారులు

చేనేత పురి ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరు మున్సిపల్ దుకాణాలే. వీటి అద్దెల రూపంలో ప్రతి ఏటా లక్షలాది రూపాయలు మున్సిపాలిటీకి అదాయం వస్తోంది. అయితే మున్సిపాలిటీ దుకాణాల్లో బినామీలు పాగా వేశారు. వీరు తక్కువ ధరకే దుకాణాలు దక్కించుకొని, ఇతరులకు ఎక్కువ డబ్బుకు అద్దెలకు ఇస్తున్నారు. దీంతో మున్సిపాలిటీకి రావాల్సిన అదాయం తగ్గిపోతున్నా అడిగే దిక్కే లేదు.

ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు మున్సి పాలిటీ పరిధిలో 241 దుకాణాలు ఉన్నాయి. ఇవి పట్టణంలోని పలు ప్రధాన రహదారులకు అటు ఇటుగా విస్తరించి ఉన్నాయి. దీంతో ఈ దుకాణాలకు మంచి డిమాండ్ ఉంది. ఈ దుకాణాల ప్రాంతాన్ని బట్టి రూ. 3వేల నుంచి 14వేల వరకు లీజు దారులు దక్కించుకున్నారు. వీరి లో నిజంగా వ్యాపారం చేసేవారు చాలా తక్కువ. దుకాణాలు దక్కిం చుకున్న అనేక మంది అద్దెదారులు వాటిని ఇతరులకు అద్దెలకు ఇచ్చేసి జేబులు నింపుకుంటున్నారు. దాదాపు 60 నుంచి 80శాతం మంది ఒక్కొక్క దుకాణానికి రూ. 5నుంచి 10లక్షల వరకు గుడ్‌విల్ పేరుతో దుకాణాలు ఇతరులకు లీజుకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ దుకాణాలను దక్కించుకున్న లీజుదారులు మున్సిపాలిటీ కేటాయించిన అరకొర అద్దెను చెల్లిస్తూ బినామీల వద్ద రూ. 15వేల నుంచి 30వేల వరకు ప్రతి నెల అద్దెలు వసూలు చేసుకుంటూ భారీగా దండుకుంటున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కుమ్మక్కై ఏటా అద్దె పెంపు లేకుండా పాత అద్దెలనే వసూలు చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో మున్సిపాలిటీ ప్రతి నెలా లక్షలాది రూపాయలు నష్టపోతోంది.

నిబంధనలకు విరుద్ధంగా

మున్సిపల్ దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది వ్యాపారాలు చేస్తున్నారు. ప్రధానంగా దుకాణాల్లో మద్యం, మాంసం దుకాణాలు నిర్వహించరాదనే నిబంధనలు ఉన్నాయి. అయితే ఇక్కడ మాత్రం యథేచ్ఛగా మద్యం, మాంసం దుకాణాలు నడుస్తున్నాయి. ఈ విషయంపై మున్సిపల్ కౌన్సిల్‌లో ఓసారి వివాదం చెలరేగింది. అయినా అధికార పార్టీ నాయకులు మద్యం, మాంసం దుకాణదారులకే వత్తాసు పలకడం అప్పట్లో తీవ్ర విమర్శలకు దారి తీసింది.



ఎమ్మిగనూరు మున్సిపల్ దుకాణాలు



వేలం పాటల్లో వేల రూపాయలు

గతేడాది మున్సిపల్ అధికారులు సోమప్ప సర్కిల్ ఉన్న నాలుగైదు దుకాణాలకు వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులు పాల్గొని ఒక్కొక్క దుకాణాన్ని రూ. 30వేలకు పైగా లీజుకు దక్కించుకున్నారు మిగతా వాటికి వేలం పాటలు నిర్వహిస్తే చాలా లాభం వస్తుంది. వేలం పాటల్లో దుకాణాలు దక్కించుకున్న వారు తిరిగి మున్సిపాలిటీకే అప్పగించడం, ఆ తరువాత ధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు తిరిగి ఇప్పుడు వ్యాపారాలు చేసుకునే వారికి తక్కువ అద్దెకు ఇవ్వడం వల్ల మున్సిపాల్టీ నష్టపోతోంది.

చర్యలు తీసుకుంటాం

దుకాణాల వేలంలో పొందినవారే వాటిలో వ్యాపారం చేసుకోవాలి. ఇతరులకు దుకాణాలను అద్దెకు ఇవ్వరాదు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటాం.
- రఘునాథ్‌రెడ్డి, కమిషనర్

60శాతానికి పైగా బినామీలే

ఎమ్మిగనూరు పురపాలక సంఘ పరిధిలో ఉన్న 241 దుకాణాల్లో 60శాతానికి పైగా బినా మీలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా పాత మున్సిపాలిటీని అనుకొని పార్కు రోడ్డు వైపు ఉన్న దుకాణాలలో ఒకటి, రెండు మినహా మిగతావన్నీ బినామీల చేతుల్లో ఉన్నాయి. అలాగే సోమప్ప కూడలిలో ఉన్న దుకాణాలలో సైతం బినామీలు పాగా వేశారు. ఇక్కడ కూడా మున్సిపాలిటీకి భారీగా గండి పడుతోంది. ఇదే పరిస్థితి తారక రామ పార్కు దుకాణాల్లో సైతం ఉంది. ప్రతి నెల మున్సిపాలిటీకి దాదాపు రూ. 30లక్షలకు పైగానే నష్టం వాటిల్లుతోంది. ఈ విషయం స్థానిక మున్సిపల్ అధికారులకు తెలిసినప్పటికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినప్పుడు లేదా ఎవరైనా ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు చుట్టపు చూపుగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. సోమప్ప కూడలిలో ఉన్న ఓ దుకాణం విషయంలో భారీగానే వివాదం చెలరేగినప్పటికీ బినామీలు దుకాణాన్ని వదిలేందుకు ససేమిరా అన్నారు.

25 ఏళ్లయినా వేలాలకు నోచుకోని వైనం

ఇదిలా ఉండగా కోర్టు ఉత్తర్వుల వల్ల 25ఏళ్ల లీజు పూర్తైన దుకాణాలను ఖాళీ చేయించి కొత్తగా వేలం పాటలు నిర్వహించాలి. అయితే అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో లీజుదారులు తిరిగి కోర్టును ఆశ్రయించి వేలంజరగకుండా అడ్డుపడుతున్నారు. అలాగే మున్సిపల్ దుకాణాలను దక్కించుకున్న లీజుదారులు మున్సిపాలిటీ నుంచి లైసెన్స్‌లను తీసుకోవాలి. కానీ అనేక మంది లైసెన్స్‌లు తీసుకోకుండానే వ్యాపారాలు చేస్తున్నారు. నామమాత్రంగానే అధికారులు లైసెన్స్ ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా దుకాణాలు దక్కించుకున్న లీజుదారులు తమకు ఇష్టం వచ్చినట్లు మున్సిపాలిటీకి అద్దెలు చెల్లిస్తున్నా పట్టించుకునే నాథుడే లేరన్న విమర్శలు ఉన్నాయి.

● రూ.10 కోట్ల సబ్సిడీతో రైతులకు 520 ట్రాక్టర్లు
● నాయకుల సిఫార్సు ఉంటేనే 'రైతురథం' మంజూరు
● అర్హులైన రైతుల ఆందోళన

రాజకీయ 'రథం'!

నాయకుల సిఫార్సే కీలకం

రాయితీ ట్రాక్టర్ కావాలంటే అధికార పార్టీ నేతల సిఫార్సు లెటరు ఉండాలన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో తామేమీ చేయలేమని ఏడీఏలు, మండల వ్యవసాయాధికారులు చేతులెత్తేయడడం గమనార్హం. గత సంవత్సరం వరకు లబ్ధిదారుల ఎంపికలో అధికారులు కీలకంగా వ్యవహరించారు. ఈసారి నాయకుల సిఫార్సుకు ప్రాధాన్యం ఇచ్చారు.

మా చేతుల్లో ఏం లేదు

దరఖాస్తు చేసిన రైతుల జాబితాను ఇన్‌చార్జి మంత్రికి పంపుతాం. లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారం ఆయనకే ఉంటుంది.
- ఉమామహేశ్వరమ్మ, జేడీఏ

రూ. 1000 డిపాజిట్ చెల్లించాలనే కండీషన్ అన్యాయం



గత సంవత్సరం వరకు ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు మాత్రమే తీసుకొనే వారు. ఈసారి రూ. 1000 డిపాజిట్ చెల్లించాలని కండీషన్‌పెడ్తున్నారు. ట్రాక్టరు ఇవ్వకుంటే డిపాజిట్ మొత్తం ఎంత కాలానికి తిరిగి ఇస్తారో ఆ దేవుడికే తెలియాలి. ఈ నిబంధనను తొలగించాలి.
- జయరాం, కొచ్చెరువు

నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి



ట్రాక్టరు మంజూరు కోసం ఉత్తర్వులో పేర్కొన్న నిబంధనలను ఖచ్చితంగా అమలుచేయాలి. రైతుల పేరుతో మంజూరు చేయించుకొని ప్రయోజనం పొందుతున్న వారు ఎక్కువయ్యారు. అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. పేరు మాది. అనుభవించేది ఇంకొక రైతే ఈ పథకాలన్నీ ఎందుకోసం? **- లక్ష్మీకాంతరెడ్డి, కొత్తకోట**



రైతురథం కోసం సిద్ధమైన ట్రాక్టర్లు

కర్నూలు(అగ్రికల్చర్): రైతు రథం పేరుతో రైతులకు పంపిణీ చేస్తున్న ట్రాక్టర్ల వ్యవహారం చర్చనీయాంశమవుతోంది. గత నెల 21న ప్రభుత్వం రూ.120 కోట్ల సబ్సిడీని భరించి 600 ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేసేందుకు జీవోఆర్‌టీ నెం. 363 జారీ చేసింది. ఈ మేరకు అర్హులైన రైతుల జాబితా పంపాలని జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ 24వ తేదీన ఏడీఏ, మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. గతవారం నుంచి నిబంధనలను సవరించి రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో రైతులు మీసేవా కేంద్రాలు, వ్యవసాయ కార్యాలయాల వద్ద క్యూ కట్టారు.

మొదటి విడతగా 421 ట్రాక్టర్లు

జిల్లాకు 520 ట్రాక్టర్లను కేటాయించారు. మొదటి విడత 421 ట్రాక్టర్లను మంజూరు చేస్తూ కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనరల్ కేటగిరీ కింద 334 మంది రైతులకు ట్రాక్టర్లను కేటాయించారు. ఎస్సీలకు 90 ట్రాక్టర్లు, ఎస్టీలకు 37 ట్రాక్టర్లు కేటాయించారు. రైతులకు ట్రాక్టర్లను అందించేందుకు 15 కంపెనీలకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఫోర్ వీల్ డ్రైవ్ ట్రాక్టరుకు రూ.2.50 లక్షల సబ్సిడీ ఇస్తారు. వ్యవసాయ పనిముట్లు వద్దనుకుంటే రూ. 2లక్షల సబ్సిడీ ఉంటుంది. టూ వీలర్ ట్రాక్టర్లకు సబ్సిడీ రూ. 2లక్షలు ఉంటుంది. వ్యవసాయ పరికరాల్లేకుంటే రూ.1.50 లక్షల రాయితీ ఉంటుంది.

నాయకుల వద్దకు క్యూ

ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, ఇతర నాయకుల సిఫార్సు లెటర్లు సంపాదించడానికి రైతులు పరుగుపెడ్తున్నారు. కొందరు నాయకులు ఓట్ల బలమున్న రైతులకు ట్రాక్టర్ల ఆశ చూపుతున్నారు. ఎవరికి ఎంత ఓట్ల బలం ఉందో తమ అనుచరులతో జాబితాను తయారు చేయిస్తున్నారు. మరో వైపు జిల్లాకంతటికీ మొదటి విడత 461 ట్రాక్టర్లు కేటాయించడం, దరఖాస్తు చేసుకొనే రైతుల సంఖ్య వందరెట్లు ఎక్కువ ఉండటంతో అధికార పార్టీనేతలే ఏం చేయాలో తెలియక ఇబ్బంది పడ్తున్నారు.

దళారుల రంగ ప్రవేశం

డిమాండు ఎక్కువై పోవడం వల్ల దళారులకు గిరాకీ పెరిగింది. ఎంపిక అధికారం అధికారుల చేతుల్లో ఉన్నప్పుడే దళారులు 20 నుంచి 30 శాతం మొత్తాన్ని రైతుల నుంచి లాక్కొనేవారు. ఇక రైతు రథం పూర్తిగా రాజకీయం కావడంతో వీరికి జేబులు నింపుకొనేందుకు అవకాశం దొరికింది.

కేటాయించిన ట్రాక్టర్లు (డివిజన్)

సబ్ డివిజన్	జనరల్	ఎస్సీ	ఎస్టీ
కర్నూలు	29	9	1
డోన్	37	8	4
నందికొట్కూరు	26	8	2
ఆత్మకూరు	22	5	3
నంద్యాల	40	11	6
ఆళ్లగడ్డ	36	10	3
కోవెలకుంట్ల	34	10	4
ఆదోని	29	9	3
ఎమ్మిగనూరు	29	6	3
ఆలూరు	25	6	4
పత్తికొండ	27	8	3

ట్రాక్టర్ కావాలంటే..

● రెండెకరాలకు పైగా పొలమున్న రైతులు అర్హులు.
● సొంత ట్రాక్టరు ఉన్న రైతులు అనర్హులు
● పొలం పాసుపుస్తకంతో పాటు ఆధార్ కార్డు దరఖాస్తుకు జతపరచాలి.
● రైతు దరఖాస్తుతో పాటు రూ. 1000 చెల్లించాలి.
● ట్రాక్టరు మంజూరైన తర్వాత రైతు ఆరేళ్ల వరకు అమ్మనని అగ్రిమెంట్ రాసివ్వాలి.
● ఎస్సీ, ఎస్టీ రైతులకు పరిస్థితులను బట్టి కొంత వరకు నిబంధనలు సడలిస్తారు.
● ఏడీఏ అధికారి దరఖాస్తులను పరిశీలించి జిల్లా వ్యవసాయాధికారి జేడీకి పంపుతారు. జేడీ ఏడీఏలు ఎంపిక చేసిన రైతుల జాబితాను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి పంపుతారు. మంత్రి నిర్ణయమే ఫైనల్.

At present member nations of NATO?

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
1) England 2) India
3) South Africa 4) Australia

2. **105^{th} Indian Science Congress 2018 to be held in**
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. **Find the wrong pair?**
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. **Name the largest economy in the European Union (EU)?**
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. **The United Nations declared 2017 as…..**
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. **Nobel Prizes are awarded every year in …..**
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. **Find the Indirect Tax?**
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. **National Democratic Alliance (NDA) was founded in**
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. **At present member nations of NATO?**
1) 27 2) 28 3) 29 4) None of these

11. **Who is associated with Bachpan Bachao Andolan?**
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. **Income Tax Day observed every year in India on…..**
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. **Who is Takehiko Nakao?**
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. **Ram Nath Kovind, the $14t^{h}$ President of India, assumed office on…..**
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising**



A. Ravi Prakash Reddy
Senior Faculty

Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. **Rahul Chaudhari is associated with which sport?**
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. **Who among the following person is NOT associated with BRICS countries?**
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. **Which of these are payment banks in India?**
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. **What is the 'Malabar Exercise 2017'?**
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. **Find the correct statement?**
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. **Name the trophies/Cups which are associated with Tennis?**
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. **The current Central Vigilance Commissioner of India?**
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^{0}C < 1^{0}F$ బి) $1^{0}C > 1^{0}F$
సి) $1\ ^{0}C \leq 1\ ^{0}F$ డి) $1^{0}C \geq 1\ ^{0}F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1


12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్యాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరీమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) $0^{0}C$ బి) $-273^{0}C$ సి) $100^{0}C$ డి) $273^{0}C$

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^{\circ}C$ బి) $98.4^{\circ}F$ సి) $36.9^{\circ}C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^{\circ}C$ బి) $120^{\circ}C$ సి) $130^{\circ}C$ డి) $150^{\circ}C$

20. $10^{\circ}C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) du = dq +dw బి) dw= dq + dv
సి) dq = du + pdv డి) dw = dq + pdv

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^{\circ}C$ బి) $32^{\circ}C$ సి) $-40^{\circ}C$ డి) $40^{\circ}F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^{\circ}C$ బి) $273^{\circ}C$ సి) $-273^{\circ}C$ డి) $546^{\circ}C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నొలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చ్‌లైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్యాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్

బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు పీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

'ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి'

చాగలమర్రి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఎంఈవో అనూరాధ తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యమైన విద్యాభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలలకు పంపిణీ చేసిన సమ దుస్తులు, పుస్తకాలను విద్యార్థులకు అందజేసి రికార్డులను నమోదు చేయాలని అన్నారు.

'రుబెల్లా వ్యాక్సిన్‌తో రోగాలు దూరం'



రుద్రవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు



చాగలమర్రిలో వ్యాక్సిన్ కిట్ బ్యాగులను పంపిణీ చేస్తున్న నర్సిరెడ్డి

రుద్రవరం: ప్రభుత్వం అందిస్తున్న రుబెల్లా వ్యాక్సిన్‌తో చిన్నారుల్లో రోగాలు దూరం చేయవచ్చని వైద్యురాలు తులసీరాణి అన్నారు. సోమవారం మండలంలో ఉపాధ్యాయులు, వైద్య బృందం, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు తులసీరాణి మాట్లాడుతూ రుబెల్లా వ్యాక్సిన్ 15 సంవత్సరాల్లోపు వారికి వేయించాలని అన్నారు. ఈ వ్యాక్సిన్‌తో రెండు వ్యాధులు దూరమవుతాయని అన్నారు.

దొర్నిపాడు: మండలంలోని 9 నెల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని వైద్యాధికారి రాజ్యలక్ష్మి సూచించారు. సోమవారం మండలంలోని దొర్నిపాడు గ్రామంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు ఎమ్మార్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని అంకాలమ్మ గుడి ఆవరణలో మానవహారంగా నిలిచి ప్రజలకు వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు వారు 4,600 మందిని గుర్తించామని, వారికి 1 నుంచి 13వ తేదీ వరకు బృందాలుగా ఏర్పడి ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, ఓబులేసు, సీహెచ్ఎన్ జీవమ్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

చాగలమర్రి: స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఎమ్మార్ వ్యాక్సిన్ కిట్ బ్యాగులను విశ్రాంత ఎంఈవో నర్సిరెడ్డి సోమవారం ఆరోగ్య కార్యకర్తలకు పంపిణీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన రుబెల్లా, మిజల్స్ వ్యాక్సిన్‌లను గ్రామాలకు తరలించేందుకు కావాల్సిన కిట్ బ్యాగులను సొంత నిధులతో కొనుగోలు చేసి వైద్య సిబ్బందికి అందజేశారు. వైద్యుడు మల్లికార్జున్‌రెడ్డి, వైద్య సిబ్బంది ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో కమలకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, రామచంద్రుడు, సువర్ణమ్మ, ప్రమీలమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు మంగళవారం నుంచి ఎమ్మార్ టీకా వేయనున్నట్లు వైద్యాధికారి భారతి తెలిపారు. సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ఎమ్మార్ టీకాల వల్ల కలిగే ప్రయోజనాలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ పిల్లల్లో మిజిల్స్ రుబెల్లా వ్యాధులు రాకుండా తప్పక వ్యాక్సిన్ వేయించాలని కోరారు.

మాయలూరులో..: తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని వైద్యుడు బాబు తెలిపారు. సోమవారం మాయలూరు ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్ వ్యాక్సిన్ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవోలు శేఖర్‌రావు, దస్తగిరిరెడ్డి, చంద్రశేఖర్‌వర్మ, దస్తగిరి, కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు అమృతం: సీడీపీవో



మాట్లాడుతున్న సీడీపీవో పద్మావతి

చాగలమర్రి: తల్లిపాలు పసి పిల్లలకు అమృతంలాంటివని ఆళ్లగడ్డ సీడీపీవో పద్మావతి అన్నారు. ఆర్సీఎం పాఠశాలలో సోమవారం అంగన్‌వాడీ వర్కర్ల సెక్టార్ సమావేశం, తల్లిపాల వారోత్సవాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 255 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సావిత్రిదేవి, సూపర్‌వైజర్ దస్తగిరమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

'ప్రాణాంతక వ్యాధులను తరిమికొట్టాలి'



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చాగలమర్రి: ప్రాణాంతక వ్యాధులను తరిమికొట్టాలంటూ వైద్యుడు మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ వైద్యశాల నుంచి పెద్దమకానం, గాంధీబజార్, సంతమార్కెట్, ఎస్సీ కాలనీలో కొనసాగించారు. ఎమ్మార్ వ్యాక్సిన్‌ను పిల్లలకు తప్పక వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో అనూరాధ, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, రామచంద్రుడు, సువర్ణమ్మ, ప్రమీలమ్మ, సీఆర్పీ అమీర్‌ఖాన్, వీఆర్వోలు సుబ్బారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సీహెచ్‌వో కమలకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రప్పస్వామికి పూజలు

రుద్రవరం: మండలంలోని బి.నాగిరెడ్డిపల్లె మెట్ట సమీపంలోని గుర్రప్పస్వామికి భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. నంద్యాల, శిరివెళ్ల, బి.నాగిరెడ్డిపల్లె, మాచినేనిపల్లె గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

వర్షం కోసం బసవేశ్వరుడికి పూజలు



బసవేశ్వరుడికి జలాభిషేకం చేస్తున్న ప్రజలు, రైతులు

చాగలమర్రి: వర్షం కోసం సోమవారం ప్రజలు, రైతులు సోమవారం బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. 1008 బిందెలతో బసవేశ్వరుడికి జలాభిషేకం చేశారు. వర్షం కురవాలంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, జయరాముడు, విశ్రాంత ఎంఈవో నర్సిరెడ్డి, బలిజ సంఘం అధ్యక్షుడు గుత్తి నరసింహులు, జమాల్, దస్తగిరి, పుల్లన్న, ఖాసీంవలి, మహిళా రైతు కుమారి, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

చంద్రన్న రైతు క్షేత్రంపై అవగాహన



వరినాట్లు వేస్తున్న వ్యవసాయాధికారి సుధాకర్ రెడ్డి

ఉయ్యాలవాడ: మండల పరిధిలోని మాయలూరు గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రంలో భాగంగా వరి నాట్లుపై వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. సోమవారం రెండెకరాల్లో ఎంపీఈవోలతో కలిసి వరినాటే విధానాన్ని రైతులకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో కుచ్చుకు రెండు లేదా మూడు వరి మొక్కలు నాటాలని అన్నారు. ఒక్కో కుచ్చు మధ్య ఒక చదరపు మీటర్ దూరం ఉండేలా చూడాలని తెలిపారు. వేప చెక్క, వేప నూనెలాంటి సేంద్రియ ఎరువులను వాడితే కుచ్చుల్లో అధిక పిలకలు వచ్చి దిగుబడులు పెరుగుతుందని తెలిపారు. వేప చెక్క 75 శాతం రాయితీతో రైతులకు అందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవోలు జిలాన్, కీర్తి, బాబు పాల్గొన్నారు.

రైతులకు వరం.. పంట సంజీవని పథకం

ఏపీవో రామసుబ్బయ్య



ఫారంపాండ్ పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

చాగలమర్రి: పంట సంజీవని పథకం రైతులకు వరంలాంటిదని ఏపీవో రామసుబ్బయ్య అన్నారు. సోమవారం చాగలమర్రి, మల్లేవేముల, శెట్టివీడు గ్రామాల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు పంట సంజీవని తవ్వుకోవాలని కోరారు. వృథాగా పోయే వర్షపు నీరు నిల్వ ఉంచేందుకు పంట సంజీవని పథకం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. 123 ఫారంపండ్ పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. ఉపాధి కూలీలు లక్ష్యాలను అధిగమించేందుకు పనులను వేగవంతం చేయాలని అన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు: ఎస్ఐ

చాగలమర్రి: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోడ్ అమలులో ఉందని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మోహన్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక టోల్ ప్లాజా సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలను తనిఖీ ముమ్మరం చేశామని చెప్పారు.

కోడ్ అమలుకు ప్రత్యేక బృందాలు

మండలంలోని ఎన్నికల కోడ్ అమలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ మాలకొండయ్య తెలిపారు. ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్దారెడ్డి, టీజీపీ ఏఈ దస్తగిరిలతో పాటు మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కోడ్ అమలులో ఉన్నంత వరకు పార్టీలకు సంబంధించిన విగ్రహాలకు ముసుగులు, ఫ్లెక్సీలు, పార్టీల జెండాలను తగిలించరాదని అన్నారు. ప్రజా ప్రతినిధులు నిర్వహించే సమావేశాలకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది వెళ్లరాదని అన్నారు. ఎన్నికల కోడు ముగిసే వరకు ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	గౌతమ్‌నంద
భవాని:	ఫిదా
శ్రీరామ మినీ:	వైశాఖం
ఏవీ:	వాసుకి
రామలక్ష్మి:	బాహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	50
వంకాయలు	30
బంగాళాదుంప	25
మట్టికాయలు	40
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	60
ఉల్లిగడ్డలు	20
చిక్కుడు కాయలు	40
అల్లం	80

ఆంధ్రజ్యోతి
13
ఆళ్లగడ్డ
కర్నూలు ● మంగళవారం 1 ఆగస్టు 2017
ఆళ్లగడ్డ । రుద్రవరం । చాగలమర్రి । శిరివెళ్ల । ఉయ్యాలవాడ । దొర్నిపాడు

'హెచ్‌ఎంసీ కమిటీల సహకారం తీసుకోవాలి'

రుద్రవరం: ప్రభుత్వ పాఠశాలలు ప్రగతివైపు నడిపించేందుకు హెచ్‌ఎంసీ కమిటీల సహకారం తీసుకోవాలని ఎంఈవో సాహోబ్‌హుసేన్ సూచించారు. సోమవారం నల్లవాగులపల్లె, ముత్తలూరు, నరసాపురం, తిప్పారెడ్డిపల్లె గ్రామాల్లో పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి నాణ్యమైన విద్యను బోధించాలని అన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులువస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రహరీ నిర్మాణం ఎన్నడో..

● మందుబాబుల అడ్డాగా పాఠశాలలు ● చోద్యం చూస్తున్న అధికారులు


పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం

ఆళ్లగడ్డ: ప్రహరీ లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల మందు బాబులకు, చెత్తాచెదారానికి నిలయాలుగా మారాయి. పాఠశాలల్లో విలువైన వస్తు సామగ్రికి రక్షణ లేకుండా పోతోంది. రూ. లక్షలు వెచ్చించి పాఠశాల భవనాలు నిర్మించినా వాటికి ప్రహరీ లేకపోవడంతో ఆకతాయిలకు అడ్డాగా మారుతున్నాయి. ఇరుగుపొరుగు కాలనీల ప్రజలు తమ ఇళ్లలోని చెత్తా చెదారాన్ని పాఠశాల ఆవరణలో వేస్తుండడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారింది. దీంతో విద్యార్థుల ఆట స్థలంలో కుక్కలు, పందుల సంచరిస్తున్నాయి.

నియోజకవర్గంలో 30 ఉన్నత పాఠశాలలు, 150 ప్రాథమికోన్నత, 500 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 15 ఉన్నత పాఠశాలలకు, 100 ప్రాథమికోన్నత, 300 ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీ లేవు. దీంతో పాఠశాల ఆవరణలోనే పశువులను కట్టేస్తున్నారు. ఇక క్రీడా మైదానాలను బహిర్భూమిగా ఉపయోగిస్తున్నారు. చీకటిపడితే చాలు కొన్ని గ్రామాల్లో పాఠశాలలు మందు బాబులకు అడ్డాలుగా మారుతున్నాయి. అతిగా మద్యం సేవించిన కొందరు ఆకతాయిలు పాఠశాల తలుపులు, కిటికీలు పగులగొడుతున్నారు. పాఠశాల ప్రధాన కార్యాలయం తాళాలు పగులగొట్టి అందులోని విలువైన సామగ్రిని అపహరించుకోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. సరస్వతి నిలయాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు. పాఠశాలలకు ప్రహరీ నిర్మించాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అయ్యాయి. మండల పీఆర్ ఇంజనీర్లు, సర్వశిక్ష అభియాన్ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపి ఏళ్లు గడుస్తున్నా అవి కార్యరూపం దాల్చలేదు.


చర్యలు తీసుకుంటాం



ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. పాఠశాలల మైదానాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. పాఠశాల ఆవరణలో చెత్తా చెదారాన్ని వేయకుండా స్థానికులకు అవగాహన కల్పించాం.

- శోభా వివేకవతి, ఎంఈవో

పాఠశాలలు సరస్వతి నిలయాలు



పాఠశాలలు సరస్వతి నిలయాలు. అలాంటి పాఠశాల క్రీడా మైదానాలను అపరిశుభ్రం చేయరాదు. క్రీడామైదానాల్లో అపరిశుభ్ర వాతావరణం ఉండడంతో విద్యార్థులు ఆడుకునేందుకు ఇబ్బందిగా ఉంటుంది.

- నారాయణ, స్థానికుడు

నారసింహుడి సన్నిధిలో స్వాతి వేడుకలు


సర్వ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులు

శిరివెళ్ల: సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వాతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జనార్దన్ ఆధ్వర్యంలో అర్చకులు రంగనాయకులు స్వామి, పవన్‌కుమార్ శర్మ తదితరులు సర్వ లక్ష్మీనరసింహస్వామికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత నారసింహుడి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. కోటకొండ గ్రామానికి చెందిన గురువయ్యశెట్టి, భాగ్యమ్మ దంపతులు ఉభయదారులుగా వ్యవహరించి స్వామి వారికి కల్యాణం నిర్వహించారు. కల్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు నిర్వాహకులు భోజన వసతి కల్పించారు.

ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలి

యర్రగుంట్లలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వర్‌రెడ్డి

శిరివెళ్ల: హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సమరసత సేవా ఫౌండేషన్ రాయలసీమ ఇన్‌చార్జి ఈశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని యర్రగుంట్ల గ్రామంలోని అమ్మవారిశాలలో ఆ ఫౌండేషన్ శిరివెళ్ల మండల ధర్మప్రచారక్ నాగమల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మప్రచారక్‌ల జిల్లాస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనను పెంచుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. అనంతరం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఆలయాల్లో నిర్వహించాల్సిన పూజలు, గోపూజ, భజన మండలి ఆధ్వర్యంలో సంకీర్తనలు, గీతా పారాయణం, హనుమాన్ చాలిస పఠనం, గ్రామ కమిటీల ఏర్పాటు గురించి వివరించారు. సాయంత్రం గ్రామపెద్దలు, స్థానికులతో సమావేశమై గ్రామాభివృద్ధికి, ఆధ్యాత్మిక భావాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర కోశాధికారి విష్ణు, జిల్లా ధర్మప్రచారక్ బాలసుబ్రహ్మణ్యం, నంద్యాల డివిజన్ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ, శిరివెళ్ల మండల ధర్మప్రచారక్ నాగమల్లేశ్వర్‌రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల ధర్మ ప్రచారక్‌లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే చర్యలు'


చాగలమర్రిలో మాట్లాడుతున్న ఎంపీడీవో నీరజ


చాగలమర్రిలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీలత

రుద్రవరం: మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో నీరజ హెచ్చరించారు. సోమవారం పారిశుధ్య పనులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పైపులైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతు చేయించాలని, నిర్లక్ష్యంచేస్తే ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.

చాగలమర్రి: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీలత తెలిపారు. సెలవుపై వెళ్లిన ఎంపీడీవో సోమవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శుల సమావే శం నిర్వహించారు. ఆమె మా ట్లాడుతూ గ్రామాల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీ సుకోవాలని అన్నారు. ప్రభు త్వం చేపట్టిన రుబెల్లా, మిజల్ వ్యాక్సిన్‌ను తల్లిదండ్రులు వారి పిల్లలకు వేయించేలా చూడాలని అన్నారు. ఎన్నికల నియమావళిని పాటించాలని అన్నా రు. సమావేశంలో ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

దొర్నిపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సుజాతమ్మ సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులు దరిచేరవని అన్నారు. అనంతరం ప్రజల నుంచి వివిధ రకాల దరఖాస్తులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, వ్యవసాయాధికారి కల్యాణ్ కుమార్, వెలుగు ఏపీఎం తిక్కన్న, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో రాముడు, కార్యదర్శులు, సర్పంచులు ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

శిరివెళ్ల: మండలంలోని మహదేవపురం ఎస్సీ కాలనీ ప్రత్యేక పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను అందజేసినట్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాజశేఖర్ సోమవారం తెలిపారు. నంద్యాలకు చెందిన విశ్రాంత ఎంఈవో ఆనంద్ ప్రభాకర్ ప్రోత్సాహంతో వీటిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నరహరి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ శ్రీను, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ ఇంటికి మీ భూమిలో 389 దరఖాస్తులు

తహసీల్దార్ మోజెస్

ఉయ్యాలవాడ: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని తహసీల్దార్ మోజస్ ప్రసన్ సోమవారం తెలిపారు.

ఈ కార్యక్రమానికి 389 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపరిచి పరిష్కరిస్తామని చెప్పారు.

'రైతులకు సూక్ష్మ పోషకాలు పంపిణీ'


రైతుకు జింక్ పంపిణీ చేస్తున్న ఏవో ప్రసాదరావు

రుద్రవరం: రైతులకు సూక్ష్మ పోషకాలు పంపిణీ చేస్తున్నామని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. సోమవారం రైతులకు జింక్, జిప్సమ్, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు ప్రభుత్వం ఉచితంగా సూక్ష్మ పోషకాల కింద జింక్, జిప్సమ్, బోరాన్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. పంట పొలాల్లో ఈ మూడు లోపాలు ఉంటే దిగుబడి తగ్గిపోతుందని వివరించారు.

'పేదలకు వరం.. చంద్రన్న బీమా పథకం'


చంద్రన్న భీమా పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

శిరివెళ్ల: చంద్రన్న బీమా పథకం పేదలకు వరంలాంటిదని టీడీపీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోయలకుంట్ల గ్రామానికి చెందిన మంగళి శ్రీనివాసులు జూన్ 23న మరణించాడు. శ్రీనివాసులు చంద్రన్న భీమా పథకంలో లబ్ధిదారుడు కావడంతో రూ.5 వేల తక్షణ సాయాన్ని ఐకేపీ సిబ్బంది జూన్‌లో అందజేశారు. అనంతరం చంద్రన్న బీమా పథకం ద్వారా మంజూరైన రూ.25 వేలు టీడీపీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ రామచంద్రుడు, అహల్య గ్రామైక్య సంఘం ప్రతినిధులు రహమత్‌బీ, జయమ్మ, వీవోఏ ప్రసాద్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. అంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధు మిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేడు స్పెషలిస్ట్ టీచర్లకు బదిలీ కౌన్సిలింగ్

కర్నూలు(ఎడ్యుకేషన్): జిల్లాలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న డ్రాయింగ్ మాస్టర్, క్రాఫ్ట్, వీవింగ్ ఇన్‌స్ట్రక్టర్, మ్యూజిక్ టీచర్ తత్సమాన ఉపాధ్యాయులకు 1వ తేదీ ఉదయం 11 గంటలకు డీఈవో కార్యాలయంలో బదిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరాసుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు వారి సర్వీసుబుక్‌తో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలన్నారు.

నేటి నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్

కర్నూలు (కలెక్టరేట్): జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలో నేటి నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు ఉదయం 10.30 గంటలకు, తిరిగి 5 గంటలకు బయోమెట్రిక్ యంత్రంలో వేలి ముద్ర వేయాలని ఆయన పేర్కొన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ కాపీ జతచేయని ఉద్యోగుల వేతనాలు నిలిపివేయాలని జిల్లాలోని 3,073 మంది డీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. అగస్టు మాసం బయోమెట్రిక్ అటెండెన్స్ రిపోర్టుతో పాటు జీతం బిల్లు కాపీని పంపితేనే జీతం బ్యాంకు ఖాతాలో జమచేస్తామని ఖజానా శాఖ ఇన్‌చార్జి డీడీ పార్వతి పేర్కొన్నారు.

3న ప్రిన్సిపాళ్లు, పీడీల సమావేశం

కర్నూలు(స్పోర్ట్స్): కర్నూలు జిల్లా జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు, ఫిజికల్ డైరెక్టర్ల సమావేశం 3వ తేదీ స్థానిక ప్రభుత్వ టౌన్ మోడల్ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు ఆర్ఐవో పరమేశ్వరరెడ్డి, డీవీఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. 2017-18 వార్షిక క్రీడల షెడ్యూల్‌పై సమావేశంలో చర్చిస్తామని చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ట్రైబల్, రెసిడెన్షియల్, ఎయిడెడ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పీడీలు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని కేడీజేసీసీఏ కార్యదర్శి హర్షవర్దన్ కోరారు.

జూలైలో అత్యల్ప వర్షం

కర్నూలు(అగ్రికల్చర్): పంటల సాగుకు కీలకమైన జూలైలో ఆశించిన వర్షాలు కురవక పోవడంతో పంటల సాగు కూడా అంతంతమాత్రం జరిగింది. సాధారణ సాగు విస్తీర్ణం 6.36 లక్షల హెక్టార్లు కాగా 2.69 లక్షల హెక్టార్లలో (42 శాతం) వివిధ రకాల పంటలు వేశారు. జూలైలో 117.2 ఎంఎం వర్షం కురవాల్సి ఉండగా కేవలం 63.5 ఎంఎం మాత్రమే కురిసింది. దాదాపు 31 మండలాల్లో తక్కువ వర్షం నమోదైంది. నంద్యాల మండలంలో 73 ఎంఎం తక్కువ నమోదైంది. అలాగే డోన్‌లో 50, పాములపాడులో 79, నందవరంలో 59, రుద్రవరంలో 69, బనగానపల్లెలో 86, ఎమ్మిగనూరులో 68, కల్లూరు 64, శిరువెళ్ల 53, మంత్రాలయం 43, సి.బెళగల్ 73, కొత్తూరు 65, కోసిగి 69, కోడుమూరు 74, గోనెగండ్ల 80, పెద్దటేకూరులో 61, ఆదోని 56, హోళగొంద 65, ఆలూరు 75, చాగలమర్రి 78, ఉయ్యాలవాడ 88, దొర్నిపాడు 91, కోవెలకుంట్ల 93 తదితర మండలాల్లో 81 నుంచి 88 ఎంఎం వర్షం తక్కువగా నమోదైంది.

ఇక నుంచి కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో

చిన్నపిల్లలకు ఓపెన్‌హార్ట్ సర్జరీలు

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు పెద్దాసుపత్రిలో చిన్న పిల్లలకు బైపాస్ సర్జరీలు మొదలయ్యాయి. ఇటీవల ఇద్దరు చిన్నారులకు ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఉచితంగా ఆపరేషన్లు చేశారు. ఆ వివరాలను సోమవారం కార్డియోథోరాసిక్ సర్జన్ డాక్టర్ చల్లా ప్రభాకర్‌రెడ్డి విలేఖరులకు చెప్పారు. గద్వాల జిల్లా పులికల్‌కు చెందిన 7 సంవత్సరాల ఇమ్రాన్ 11 కేజీల బరువు ఉండి ఆయాసంతో బాధపడుతుండడంతో అందుకు కారణమైన గుండె కర్ణికల మధ్య ఉన్న రంధ్రాన్ని శస్త్రచికిత్స చేసి మూసివేశామని చెప్పారు. బనగానపల్లె రామతీర్థంకు చెందిన 11 నెలల అరుణతేజకు కూడా బైపాస్ సర్జరీని విజయవంతంగా నిర్వహించా మన్నారు. ప్రస్తుతం పెద్దాసుపత్రిలో పెద్దలతో పాటు పిల్లలకు బైపాస్ సర్జరీ చేస్తున్నట్లు ప్రభాకర్‌రెడ్డి చెప్పారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుక	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	29	3039	5065
ఉల్లి	373	800	2200
శనగలు	7	4180	4858
కందులు	13	2858	3519

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
పత్తి	1000	3201	5583
వేరుశనగ	16	3591	4509
ఆముదం	5	3833	3850

ఎంఆర్ వ్యాక్సిన్ పిల్లలందరికీ వేయాలి

వైద్యాధికారులను ఆదేశించిన కలెక్టర్



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

కర్నూలు (కలెక్టరేట్): తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయాలని కలెక్టర్ సత్యనారాయణ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాల వైద్యాధికారులు, ఎంఈవోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు1 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు పిల్లలకు వ్యాక్సిన్ వేసే బాధ్యత పీహెచ్‌సీ వైద్యులు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటికి వెళ్లి వ్యాక్సినేషన్ చేయాలని సూచించారు. పాఠశాలల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటలలోపు వ్యాక్సిన్ వేసేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో నరసింహులుకు సూచించారు. గ్రామాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కాన్ఫరెన్స్‌లో వైద్యశాఖ జేడీ శ్రీదేవి, డీఐవో పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

మిజిల్స్, రూబెల్లా వ్యాధుల నివారణకు వ్యాక్సిన్ చేయించాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ సత్యనారాయణ ప్రారంభించారు. జిల్లాలో 10.54 లక్షల పిల్లలకు టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి పెరిగిన విలువలతో రిజిస్ట్రేషన్లు

● చివరి రోజు భారీగా కొనుగోలుదారులు

కర్నూలు(కార్పొరేషన్): జిల్లాలో పెంచిన భూములు, స్థలాలు, భవనాల విలువలు మంగళవారం నుంచి అమలుకానున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో 10 నుంచి 25 శాతం వరకు భూములు భవనాల విలువలు పెంచుతూ మార్కెట్ విలువల పెంపు కమిటీ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. మార్కెట్ విలువలు పెంచడంతో రిజిస్ట్రేషన్ ఫీజులు కూడా పెరగనున్నాయి. భూమిగానీ, భవనంగానీ, రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే 1.50 శాతం రిజిస్ట్రేషన్ రుసుం, 5 శాతం స్టాంప్ డ్యూటీ, 1 శాతం బదిలీ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు పెంచిన విలువలతోకొనుగోలుదారులపై అదనపు భారం పడనుంది. పెరిగిన విలువలకు సంబంధించిన నూతన జాబితాను జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపడం జరిగిందనీ, పెరిగిన రిజిస్ట్రేషన్ ఫీజులు మంగళవారం నుంచి అమలులోకి వస్తాయని జిల్లా రిజిస్ట్రార్ టి.నీలకంఠ తెలిపారు.

రిజిస్ట్రేషన్లకోసం ఎగబడిన జనం

మంగళవారం నుంచి రిజిస్ట్రేషన్ ఫీజులు పెరగనుండటంతో జిల్లాలోని సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాలు కిటకిటలాడాయి. పాత ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయించుకొనేందుకు సోమవారం చివరిరోజు కావడంతో జనం రిజిస్ట్రేషన్ల కోసం ఎగబడ్డారు. సాయంత్రం పొద్దుపోయే వరకు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాల వద్ద జనం బారులు తీరారు. జిల్లా కేంద్రంలోని కర్నూలు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో సోమవారం ఒక్కరోజు సుమారు 100, కల్లూరు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో 160 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు అధికారులు తెలిపారు.

పెరగనున్న ప్రభుత్వ ఆదాయం

మార్కెట్ విలువలతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజుల పెంపుతో జిల్లాలోని 24 సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాల్లో ఆదాయం కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి జిల్లా రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ. 216 కోట్లు లక్ష్యంగా నిర్దేశించారు. అయితే పెంచిన స్థిరాస్తి విలువల కారణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.250 కోట్ల ఆదాయానికి చేరుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు.

జిల్లా రిజిస్ట్రారుగా నీలకంఠ బాధ్యతల స్వీకరణ




కర్నూలు(కార్పొరేషన్): స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా రిజిస్ట్రారుగా నీలకంఠ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న యువీవీ రత్నప్రసాద్ ఉద్యోగ విరమణ చేశారు. ఆడిట్ జిల్లా రిజిస్ట్రారుగా పనిచేస్తున్న నీలకంఠ ఇక నుంచి జిల్లా రిజిస్ట్రారుగా కొనసాగనున్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: గౌతమ్‌నంద, ఫిదా, ముబారకన్, మున్నా మైకెల్, బాహుబలి-2, డీజే దువ్వాడ జగన్నాథం, **శ్రీరామ:** దండుపాళెం 2 **రాజ్:** గౌతమ్‌నంద, **వెంకటేష్ కాంప్లెక్స్:** శమంతకమణి, నిన్నుకోరి, పటేల్ సర్, **భరత్ కాంప్లెక్స్:** ముబారకన్, మున్నామైకెల్, వాసుకి **విక్టరీ:** వైరస్





చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'

- క్రిష్ చెంగప్ప.

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.
నిరంజన్ : అలా ఎందుకు రా?
మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!
నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

పదవినోదం


ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new



సుదర్శన హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

వైభవంగా స్వాతి ఉత్సవం

ఆళ్లగడ్డ: అహోబిలంలో లక్ష్మీనారసింహుడి స్వాతి ఉత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో కామేశ్వరి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు వేణుగోపాలన్, అర్చకులు, మణియార్ సౌమ్యనారాయణన్ తదితరులు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులైన ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు నిత్య పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ మండపంలో కొలువుదీర్చారు. ఈ సందర్భంగా అర్చకులు మహాపూర్ణాహుతి, సుదర్శన హోమం నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే కాలిబాటన వెళ్లి నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన కారంజ, ఉగ్ర, వరాహ, మాలోల, జ్వాలా, పావన, యోగానంద, ఛత్రవాట, భార్గవ, క్షేత్రాల్లోని నవనారసింహులను దర్శించుకున్నారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

దున్నేస్తున్నారు..

వర్షాభావంతో ఎండుముఖం పట్టిన పంటలను రైతులు దున్నేస్తున్నారు. 25 ఎకరాల్లో మినుము పంటను దున్నేశానని కాకరవాడ గ్రామానికి చెంది పార్థసారథిరెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పంట సాగు చేసేందుకు రూ.1.70లక్షలు ఖర్చు పెట్టాడు.

- ఉయ్యాలవాడ



రాజానంద్‌ను ఆదుకుంటాం

● రూ. 50 వేలు అందజేసిన ఏపీసీఆర్‌పీడబ్ల్యూఏ



రాజానంద్‌కు రూ. 50వేల నగదును అందజేస్తున్న దృశ్యం



రాజానంద్

ఎమ్మిగనూరు టౌన్: రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారోగ్యంతో ఉన్న రాజానంద్‌ను అన్ని విధాలుగా అదుకుంటామని రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్లు మధుసూదన్‌రావు, గురుమూర్తి, ఏపీసీఆర్‌పీ డబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. రెండు కిడ్నీలు చెడిపోయి వైద్యం చేయించుకొనే స్థోమత లేక వారానికి మూడుసార్లు డయాలసిస్‌తో జీవితం గడుపుతున్న రాజానంద్ దీనగాథపై ఆంధ్రజ్యోతిలో ఇటీవల కథనం అచ్చయింది. సోమవారం రాజానంద్‌ను విజయవాడకు పిలుచుకొని వెళ్లి సర్వశిక్ష అభియాన్ కార్యాలయంలో ఏపీ సీఆర్‌పీడబ్ల్యూఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 50వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజానంద్‌కు భవిష్యత్తులో చికిత్సకు అవసరమైన నగదును ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఆయన భార్యకు జిల్లా సర్వశిక్ష అభియాన్‌లో ఉద్యోగం ఇవ్వడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా రాజానంద్ మాట్లాడుతూ తన గురించి కథనం అచ్చువేసిన ఆంధ్రజ్యోతికి, స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ నాయకులు హిమశేఖర్, నవాజ్, వెంకటేష్, కిశోర్, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

ర్యాగింగ్‌ను రూపుమాపుదాం

యాంటీ ర్యాగింగ్ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్

కర్నూలు(హాస్పిటల్): ర్యాగింగ్ రూపు మాపేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. కర్నూలు మెడికల్ కాలేజీలో సోమవారం ఉదయం విద్యార్థుల యాంటీ ర్యాంగింగ్‌పై అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు వైద్య విద్యార్థులు దూరంగా ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షలు కఠినంగా ఉన్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామప్రసాద్ మాట్లాడుతూ కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థులు ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా చైతన్యం అలవరుచుకోవాలని అన్నారు. అనంతరం కర్నూలు మెడికల్ కాలేజీ నుంచి రాజ్‌విహార్ వరకు సాగిన ర్యాలీలో కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీదేవి, ఉదయ్‌కుమార్, హాస్టల్ వార్డెన్లు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్

శ్రీగిరి పై శ్రావణ సోమవారం శోభ

● మల్లన్నకు భక్తజన కళ
● క్షేత్రంలో మరింత పెరిగిన రద్దీ
● ఉరుకుందలో కూడా..

శ్రీశైలం: శ్రీశైల క్షేత్రంలో శ్రావణమాసం రెండో సోమవారం సందర్భంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఒరిస్సాల నుంచి భక్తులు తరలివచ్చారు. దీంతో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయ దేవాలయాలు, క్షేత్ర ప్రధాన వీధులు భక్తజనంతో కళకళలాడాయి. రద్దీ నేపథ్యంలో తెల్లవారుజామున 3గంటల నుంచే మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజ, మహామంగళహారతి సేవలు నిర్వహించారు. 4.30గంటల నుంచి స్వామి అమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవలకు వీలు కల్పించారు. భక్తుల తాకిడి దృ ష్ట్యా ఉభయ దేవాలయాల్లో ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనం క్యూలైన్లు, ఆర్జిత అభిషేకాల క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి. సుమారు 50వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.

ఉరుకుంద భక్త జన సాగరం

కౌతాళం: శ్రావణమాసం రెండో సోమవారం ఉరుకుంద క్షేత్రం భక్త జన సాగరంగా మారింది. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఉచిత, ప్రత్యేక, శీఘ్ర, అతిశీఘ్ర క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. స్వామి దర్శనానికి రెండు గంటలకు పైగా పట్టింది. తుంగభద్ర దిగువ కాలువలో పుణ్యస్నానాలు చేసిన భక్తులు పిండి వంటలతో స్వామికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం స్వామి ప్రకారోత్సవ సేవా కన్నుల పండువుగా జరిగింది.



రద్దీగా ఉన్న ఆలయ ప్రధాన వీధి



సామూహిక అభిషేకాది క్రతువుల్లో పాల్గొన్న భక్తులు



కౌతాళంలో భక్తుల సందడి

'తాగునీటి సమస్యను పరిష్కరించాలి'

ఆలూరు రూరల్: నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని బీజేపీ తాలుకా నాయకుడు నెరణికి మల్లికార్జున అన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు సక్రమంగా నీటిని సరఫరా చేయాలన్నారు. బాపురం, విరుపాపురం, సమ్మతగేరి, ఖాజీపురం జలాశయాల్లో నీటిని నిల్వ చేసి తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు.

కొలిచే వారికి కొంగు బంగారం

చింతలాముని, నల్లారెడ్డి స్వాములు

రేపటి నుంచి తంగరడోనలో దశమి ఉత్సవాలు

ఆస్పరి: మండలంలోని తంగరడోన గ్రామంలో వెలసిన చింతలాముని, నల్లారెడ్డి స్వాములు కొలిచే వారికి కొంగు బంగారంలా విరాజిల్లుతున్నారు. గురుశిష్యుల బంధానికి ప్రతీకగా జరుపుకునే చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు బుధవారం నుంచి మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పార్వతి, గ్రామ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ప్రవీణ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జయలక్ష్మి, గ్రామ నాయకులు వెంకన్న, రంగన్న తెలిపారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నుంచే కాక కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు.

మూడు రోజుల పాటు ఉత్సవాలు..

బుధవారం ఉదయం చింతలాముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి గురువారం తెల్లవారుజామున ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుంచి మేళతాళాలతో పుష్పాలు, ఆభరణాలను చింతలాముని ఆలయం వద్దకు తీసుకొచ్చి ఆలయ ప్రాంగణంలో ఉన్న స్వామి వారి అశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరిస్తారు. ఉదయం నుంచి అశ్వాన్ని, పల్లకీని గ్రామ వీధుల గుండా ఊరేగిస్తూ సుమారు కి.మీ దూరంలో వెలసిన నల్లారెడ్డి స్వామి ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహిస్తారు. అనంతరం తిరుగు ఊరేగింపులో అశ్వానికి భక్తులు తమ కోరికలు తీర్చుకునేందుకు పండ్లు, మిఠాయిలను తినిపిస్తారు. శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తారు.



చింతలామునిస్వామి, నల్లారెడ్డి స్వామి విగ్రహాలు

స్వామి వారి జీవిత చరిత్ర..

మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల తాలుకా మునిచక్రవర్తి, తోట లక్ష్మీదేవి దంపతులకు చింతలాముని స్వామి జన్మించారు. అక్కడ వెలసిన తిమ్మప్ప స్వామి గ్రామస్థులతో ప్రజల్లారా పడమర దిశలో చింత చెట్టు కింద జన్మించిన బాలుడికి రథోత్సవం నిర్వహించమని చెప్పినట్లు పురాణం చెబుతుంది. ఈ మేరకు మునిస్వామి తన 12వ ఏటా స్వగ్రామం మందకల్లు వదిలి ఆస్పరి మండలంలోని తంగరడోన సమీపంలో ఉన్న తుర్వగల్లు గ్రామంలో అచ్చెమ్మ, పెద్దఓబుల్‌రెడ్డి ఇంటిలో దాదాపు 12 సంవత్సరాలు పశువుల కాపరిగా పని చేశారు. ఆ దంపతులు మునిస్వామిని సాక్ష్యాత్తు దైవ స్వరూపుడు అని గ్రహించారు. వారి కుమారుడు నల్లారెడ్డి మునిస్వామి వెంట వెళ్లిపోయారు. అలా గురుశిష్యులు చింతలాముని, నల్లారెడ్డి స్వామి గోనెగండ్ల, కల్లపర్రి, దొడగుండ, తొగలగల్, ఆదోని, దొడ్డనగేరి తదితర ప్రాంతాల్లో మహిమలు చూపారు. చివరకు తంగరడోనలో జీవసమాధి అయ్యారు. అప్పటి నుంచి గురుశిష్యులకు దశమి ఉత్సవాలు జరుపుతున్నారు.


చింతలామునిస్వామి ఆలయం

దశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం



బుధవారం నుంచి ప్రారంభం అవుతున్న చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. తాగునీరు, అన్నదానంతో పాటు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశాం.

- పార్వతి, ఆలయ కమిటీ చైర్మన్

మతోన్మాదులను తరిమికొడదాం: ఏఐఎస్ఎఫ్

ఆదోని: దళిత, ముస్లింలపై దాడులకు పాల్పడుతున్న మతోన్మాదులను తరిమికొడదామని ఏఐఎస్ఎఫ్ నాయకులు షాబీర్, లింగప్ప అన్నారు. సోమవారం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పత్తికొండలో జరిగిన లాంగ్‌మార్చ్ బహిరంగ సభలో ఉద్యమ నాయకుడు కన్హయకుమార్ ప్రసంగాన్ని అడ్డుకోవాలని కుట్రపన్నారన్నారు. గోరక్షణ పేరుతో దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, శేఖర్, రామాంజి, రాజు, నాగరాజు, శివరామ్, రవి, సికింధర్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

హాలహర్వి ఎంపీడీవోగా అక్బర్‌బాషా

హాలహర్వి: హాలహర్వి మండల రెగ్యులర్ ఎంపీడీవోగా అక్బర్ బాషా బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ అభివృద్ధి స్థితిగతులపై ఈవోఆర్డీ రవికిశోర్‌తో చర్చించారు. సూపరింటెండెంట్‌గా పదోన్నతుల్లో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చానని, మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా చూస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరించేలా చూస్తామని పేర్కొన్నారు.



వ్యక్తి అదృశ్యం

హాలహర్వి: మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన బసవరాజు (40) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు భార్య అనసూయ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ ఆదివారం ఉదయం పొలానికి వెళ్లిన తన భర్త ఇప్పటి వరకు ఇంటికి రాలేదని, తన భర్తపై అనుమానాలు ఉన్నాయని ఆమె ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఎస్ఐ కృష్ణమూర్తి వివరణ కోరగా బసవరాజు అదృశ్యంపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని తెలిపారు.

పార్టీ జెండాల తొలగింపు

ఆలూరు: నంద్యాల ఉప ఎన్నికలతో జిల్లా అంతా ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో సోమవారం మండలంలోని కురువల్లి గ్రామంలో రాజకీయ పార్టీల జెండాలను తొలగించేశారు. అలాగే అన్ని గ్రామాల్లో ఫ్లెక్సీలు, పోస్టర్లను తొలగించాలని ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. గ్రామంలో పశువుల నీటి తొట్టీలు, ఉపాధి కింద నిర్మించిన ఫారంపాండ్స్‌ను ఎంపీడీవో పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో చక్రవర్తి, ఈసీ దేవదాస్, పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామ నాయకుడు తిక్కన్న పాల్గొన్నారు.

'రోడ్ల విస్తరణ చేపట్టాలి'

ఆదోని టౌన్: పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రహదారులలో రోడ్ల విస్తరణ చేపట్టాలని మైనార్టీ నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు నథడ్‌ఇస్మాయిల్, అజమతుల్లా మాట్లాడుతూ గత ఏడాది పట్టణంలోని ప్రధాన రహదారులలో విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపినా కొంత వరకు పనులు చేపట్టి నిలిపివేశారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రధాన రహదారులలో విస్తరణ పనులు ప్రారంభించాలని కోరారు.


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న మైనార్టీ నాయకులు

'జనావాసాల మధ్య మద్యం దుకాణాలు వద్దు'


ర్యాలీగా వస్తున్న ఇందిరానగర్ కాలనీవాసులు

ఆదోని(అగ్రికల్చర్): జనావాసాల మధ్య మద్యం దుకాణాలు వద్దని ఇందిరానగర్ కాలనీవాసులు సోమవారం ఆందోళన బాటపట్టారు. తమ కాలనీ చుట్టూ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మహిళలకు భద్రత లేకుండా చేశారని వాపోయారు. ఇందిరానగర్ కాలనీ నుంచి కొత్త బస్టాండు, ఎమ్మిగనూరు సర్కిల్ మీదుగా ర్యాలీగా వచ్చి ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల నాయకులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, మద్యపాన వ్యతిరేక పోరాట కమిటీ నాయకురాలు సుజ్ఞానమ్మ, కాలనీవాసులు కీరా, చలపతి మాట్లాడుతూ నివాసాల మధ్యనే మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల తాగుబోతులంతా ఇళ్లముందే పడిపోతున్నారన్నారు. కొత్త బస్టాండు ఎదురుగా మూడు మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారని, తమ నివాసాల పక్కనే బార్లకు ఏ విధంగా అనుమతులు ఇస్తారని ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. ఎక్సైజ్ సీఐ సైదులల్లా చేరుకొని నిబంధనల ప్రకారం కొన్నింటికి అనుమతి ఇచ్చిన మాట వాస్తవమేనని, పరిశీలించి అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నిస్తామన్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు జమునమ్మ, వెంకటలక్ష్మి, రత్నమ్మ, హనుమక్క, మారెమ్మ, జగన్ పాల్గొన్నారు.

'ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

చిప్పగిరి: పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భీమలింగప్ప, జిల్లా అధ్యక్షుడు తిమ్మయ్య మాట్లాడుతూ గ్రామాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కూలీలు, రైతులు పనులు లేక వలస వెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. 2014-15- 16వ సంవత్సరాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇన్‌పుట్ సబ్సిడీ అర్హులైన రైతులకు దక్కలేదన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వలిబాషాకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు.


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యకాస నాయకులు

తార్పాళ్ల పంపిణీ

హాలహర్వి: ఎండల్లో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు వడదెబ్బ, ఎండ వేడిమి నుంచి నీడ కల్పించేందుకు తార్పాళ్లు పంపిణీ చేస్తున్నట్లు ఏపీవో రాజునాయక్ తెలిపారు. సోమవారం హాలహర్వి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలకు తార్పాళ్లను పంపిణీ చేశారు. మండలంలో 700 మేటీలకు ప్రభుత్వం తార్పాళ్లను మంజూరు చేసిందని, గ్రామాల వారిగా వీటిని అందజేస్తామన్నారు. ప్రతి ఒక్క మేటీ ఈ తార్పాళ్లతో ఉపాధి కూలీలకు నీడ కల్పించాలని ఆయన కోరారు.


తార్పాళ్లను పంపిణీ చేస్తున్న ఏపీవో రాజునాయక్

విద్యాభివృద్ధికి కృషి చేయాలి: ఎంఈవో

హాలహర్వి: మండలంలోని ఆయా పాఠశాలల విద్యా కమిటీల చైర్మన్లు విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంఈవో ఈరన్న కోరారు. సోమవారం ఆయన పాఠశాలల చైర్మన్లతో సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించేలా చూడాల్సిన బాధ్యత మీదేనన్నారు. అంతేగాక బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి విద్యాభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు.

'కరువు మండలంగా ప్రకటించాలి'



ఏడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): వేసిన పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆదోనిని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి ఏడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా వర్షాలు లేవని, పెట్టిన పెట్టుబడులంతా మట్టిపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2016-17 ఏడాదికి మంజూరైన పంట నష్టపరిహారం నేటికీ రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఏడీఏ చెంగల్‌రాయుడుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శేఖర్, తాహెర్‌ఆలి, రామదాసు, రామలింగ, నర్సింహులు, హనుమంతు పాల్గొన్నారు.

ఆలూరు రూరల్‌లో..

ఆలూరును కరువు మండలంగా ప్రకటిం చి రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి మునిస్వామి డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ఎండిపోయిన పత్తి మొక్కలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు వేసి రెండు నెలలు కావస్తున్నా వర్షాలు రాకపోవడంతో పెట్టుబడులు పెట్టి రైతులు అప్పులపాలయ్యారన్నారు. పంట నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని తహసీల్దార్ సూర్యనారాయణ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాముడు, ఉచ్చీరప్ప, మస్తాన్‌వలి, నాగరాజు, ఉచ్చప్ప, ఈరన్న, వలిసాహెబ్ పాల్గొన్నారు.



ఆలూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే

ఆదోని: బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. సోమవారం తన స్వగృహంలో బ్యాంక్ లింకేజీ రిసోర్స్‌పర్సన్ ఝాన్సీలక్ష్మీబాయి అధ్యక్షతన 6 పొదుపు సంఘాల గ్రూపులకు బ్యాంక్ రుణాలను అందజేశారు. శ్రీసాయి మహిళ సమైక్యకు రూ.9.70 లక్షలు, ఇందిరా డ్వాక్రా సమైక్యకు రూ.3.20 లక్షలు, శాంతి స్వయం సంఘానికి రూ.2లక్షలు, పల్లవి స్వయం సంఘానికి రూ.2.50లక్షలు, కల్పన స్వయం సంఘానికి రూ.1.50లక్షలు, పూజిత మహిళ సమైక్యకు రూ.50వేలు చెక్కులను అందజేశా రు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకొని సక్రమంగా బ్యాంకులకు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచప్ప, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

'కళాకారులకు ప్రోత్సాహం అవసరం'



మాట్లాడుతున్న సమితి సభ్యులు

ఆదోని టౌన్: కళాకారులకు ప్రోత్సాహం అవసరమని ఘంటసాల సప్తస్వరాల కళాసమితి అధ్యక్షుడు నీలకంఠప్ప అన్నారు. సోమవారం సాయంత్రం వీబీఎస్ ఫంక్షన్‌హాల్‌లో మొదటి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలనాటి దివంగత ఘంటసాల మధురమైన పాటలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కళాసమితిని ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రాంతంలో కూడా అనేక మంది యువ గాయనీ, గాయకులు ఉన్నారని, ప్రోత్సాహం అందక వారిలో దాగి ఉన్న గానకళ బయటికి రావడం లేద ని అన్నారు. తమ కళాసమితి ఆధ్వర్యంలో చిన్నారుల నుంచి యువత వరకు ఔత్సాహి క కళాకారులను ప్రోత్సహించడానికి ఉచిత కార్యక్రమాలను ఏర్పాటు చేసి వారికి ప్రశంసాపత్రాలను అందించడానికి నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో కళాసమితి గౌరవ అధ్యక్షుడు ఇ.ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు దిలీప్ దేవరాజ్ దోకా, జి.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎండీ బసవరాజస్వామి, ఆర్గనైజర్ మద్దిలేటి, సహాయ కార్యదర్శి మురళీధర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మల్లేశ్వర్, వెంకటస్వామి, సత్యనారాయణ, నాగిరెడ్డి, మారెన్న, తాయన్న పాల్గొన్నారు.

'తట్టు, రూబెల్లా నివారణకు వ్యాక్సిన్ వేయించాలి'



హుళేబీడులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆదోనిలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

ఆలూరు రూరల్: చిన్నపిల్లల్లో తట్టు, రూబెల్లా వ్యాధి నివారణకు వ్యాక్సిన్ తప్పక వేయించాలని డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రంగానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని హుళేబీడు, మొళగవల్లి గ్రామాల్లో తట్టు, రూబెల్లాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధులబారిన పడకుండా ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో అంద్రూస్, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

(హొళగుంద)ఆలూరు రూరల్‌లో..

పిల్లలకు తట్టు, రూబెల్లా నివారణకు వ్యాక్సిన్ వేయించాలని సోమవారం హొళగుందలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు తల్లిదండ్రులు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు నాగన్నగౌడ్, సూపర్‌వైజర్లు కళావతి, శాంతమ్మ, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోని టౌన్‌లో..

తట్టు, రూబెల్లా రాకుండా చేపట్టనున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంపై సోమవారం నిర్వహించిన విద్యార్థుల ర్యాలీని జిల్లా ఉప వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తట్టు ప్రాణాంతకమైన వ్యాధి అని గర్భంలో ఉన్న సమయంలో రూబెల్లా సోకితే జన్మించే శిశువుకు జన్యులోపాలు ఏర్పడుతాయని అన్నారు. ఒకే టీకాతో తట్టు, రూబెల్లా సోకకుండా మంగళవారం నుంచి జరిగే వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ హైస్కూల్, నెహ్రూమెమోరియల్ హైస్కూల్‌కు చెందిన 2 వేల మంది విద్యార్థులు పట్టణంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు, ప్రధానోపాధ్యాయుడు హనుమంతు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంజీవరాయుడు, సిబ్బంది హమీద్, నాగరాజు, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆస్పరిలో..

ఆస్పరిలో సోమవారం స్థానిక వైద్య సిబ్బంది ఎమ్మార్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఏఎన్‌ఎంలు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మంగళవారం నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కోరారు.



ఆస్పరిలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

వర్షం కోసం పూజలు

ఆదోని: వర్షం కోసం చిన్నారులు పాలతో శివలింగాలకు, నాగ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. 1,111 బిందెలతో జలాభిషేకంతో పాటు 11 బిందెలతో క్షీరాభిషేకం చేశారు. సోమవారం పట్టణంలోని బోయగేరిలోని బేగంపూర్ పెద్ద ఆంజనేయస్వామి దేవాలయం వెనుక భాగంలో ఉన్న శివలింగాలకు, నాగ దేవతలకు పూజలు జరిపించారు. వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని పూజలు జరిపారు. అనంతరం కాలనీలోని పెద్దలతో క్షీరాభిషేకం చేయించారు. చంద్ర, నర్సింహులు, సోమశేఖర్, ఉదయ్, మల్లికార్జున, రాజేష్, రంగ, చిన్న, కుమార్‌లతో పాటు మరో ముగ్గురు జలాభిషేకం చేసేందుకు బిందెలతో నీళ్లు పోశారు. వరుణుడు ఇప్పటికైనా వర్షించాలని వారు పూజలు చేశారు.



శివలింగాలకు జలాభిషేకం చేస్తున్న చిన్నారులు

'పేద విద్యార్థులకు చేయూత అవసరం'

ఆదోని(అగ్రికల్చర్): పేద విద్యార్థులకు చదువుల్లో చేయూత అవసరమని రోటరీక్లబ్ అధ్యక్షుడు ఇల్లూరి శేషయ్య, కార్యదర్శి భరత్ పీషా అన్నారు. సోమవారం స్థానిక వెంకన్నగేరి మున్సిపల్ ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రోటరీక్లబ్, ఇంట్రాక్ట్ క్లబ్ సభ్యులు బ్యాగులు, పలకలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సనత్‌కుమార్, బండిఫర్హానా, యశ్వంత్, వాణిబాయి, కాశిం పాల్గొన్నారు.

అరికెర వీఆర్వోగా సత్యనారాయణ

ఆలూరు: అరికెర వీఆర్‌వోగా సత్యనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కోసిగి మండలంలో పని చేస్తున్న వీఆర్‌వో బదిలీపై అరికెర గ్రామానికి వచ్చారు. ఇదివరలో పని చేసిన హరికృష్ణ బదిలీపై గోనెగండ్లకు వెళ్లారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.

సిద్ధేశ్వరస్వామి పల్లకి ఉత్సవం



పల్లకిని ఊరేగిస్తున్న దృశ్యం

ఆలూరు: శ్రావణమాసం రెండో సోమవారం సందర్భంగా సిద్ధేశ్వరస్వామి పల్లకోత్సవం ఘనంగా జరిగింది. పట్టణ వీధులగుండా విగ్రహాన్ని ఊరేగించారు. శ్రావణ మాసం ముగిసేంత వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు రేణుక ఆరాధ్య స్వామి తెలిపారు.

'తాగునీటి సమస్యను పరిష్కరించాలి'

ఆలూరు రూరల్: నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని బీజేపీ తాలుకా నాయకుడు నెరణికి మల్లికార్జున అన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు సక్రమంగా నీటిని సరఫరా చేయాలన్నారు. బాపురం, విరుపాపురం, సమ్మతగేరి, ఖాజీపురం జలాశయాల్లో నీటిని నిల్వ చేసి తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు.

కొలిచే వారికి కొంగు బంగారం

చింతలాముని, నల్లారెడ్డి స్వాములు

రేపటి నుంచి తంగరడోనలో దశమి ఉత్సవాలు

ఆస్పరి: మండలంలోని తంగరడోన గ్రామంలో వెలసిన చింతలాముని, నల్లారెడ్డి స్వాములు కొలిచే వారికి కొంగు బంగారంలా విరాజిల్లుతున్నారు. గురుశిష్యుల బంధానికి ప్రతీకగా జరుపుకునే చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు బుధవారం నుంచి మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పార్వతి, గ్రామ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ప్రవీణ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జయలక్ష్మి, గ్రామ నాయకులు వెంకన్న, రంగన్న తెలిపారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నుంచే కాక కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు.

మూడు రోజుల పాటు ఉత్సవాలు..

బుధవారం ఉదయం చింతలాముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి గురువారం తెల్లవారుజామున ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుంచి మేళతాళాలతో పుష్పాలు, ఆభరణాలను చింతలాముని ఆలయం వద్దకు తీసుకొచ్చి ఆలయ ప్రాంగణంలో ఉన్న స్వామి వారి అశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరిస్తారు. ఉదయం నుంచి అశ్వాన్ని, పల్లకీని గ్రామ వీధుల గుండా ఊరేగిస్తూ సుమారు కి.మీ దూరంలో వెలసిన నల్లారెడ్డి స్వామి ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహిస్తారు. అనంతరం తిరుగు ఊరేగింపులో అశ్వానికి భక్తులు తమ కోరికలు తీర్చుకునేందుకు పండ్లు, మిఠాయిలను తినిపిస్తారు. శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తారు.



చింతలామునిస్వామి, నల్లారెడ్డి స్వామి విగ్రహాలు

స్వామి వారి జీవిత చరిత్ర..

మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల తాలుకా మునిచక్రవర్తి, తోట లక్ష్మీదేవి దంపతులకు చింతలాముని స్వామి జన్మించారు. అక్కడ వెలసిన తిమ్మప్ప స్వామి గ్రామస్థులతో ప్రజల్లారా పడమర దిశలో చింత చెట్టు కింద జన్మించిన బాలుడికి రథోత్సవం నిర్వహించమని చెప్పినట్లు పురాణం చెబుతుంది. ఈ మేరకు మునిస్వామి తన 12వ ఏటా స్వగ్రామం మందకల్లు వదిలి ఆస్పరి మండలంలోని తంగరడోన సమీపంలో ఉన్న తుర్వగల్లు గ్రామంలో అచ్చెమ్మ, పెద్దఓబుల్‌రెడ్డి ఇంటిలో దాదాపు 12 సంవత్సరాలు పశువుల కాపరిగా పని చేశారు. ఆ దంపతులు మునిస్వామిని సాక్షాత్తు దైవ స్వరూపుడు అని గ్రహించారు. వారి కుమారుడు నల్లారెడ్డి మునిస్వామి వెంట వెళ్లిపోయారు. అలా గురుశిష్యులు చింతలాముని, నల్లారెడ్డి స్వామి గోనెగండ్ల, కల్లపల్లి, దొడగుండ, తొగలగల్, ఆదోని, దొడ్డనగేరి తదితర ప్రాంతాల్లో మహిమలు చూపారు. చివరకు తంగరడోనలో జీవసమాధి అయ్యారు. అప్పటి నుంచి గురుశిష్యులకు దశమి ఉత్సవాలు జరుపుతున్నారు.


చింతలామునిస్వామి ఆలయం

దశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం



బుధవారం నుంచి ప్రారంభం అవుతున్న చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. తాగునీరు, అన్నదానంతో పాటు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశాం.
- పార్వతి, ఆలయ కమిటీ చైర్మన్

'రోడ్ల విస్తరణ చేపట్టాలి'

ఆదోని టౌన్: పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రహదారులలో రోడ్ల విస్తరణ చేపట్టాలని మైనార్టీ నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు నథడ్ఇస్మాయిల్, అజమతుల్లా మాట్లాడుతూ గత ఏడాది పట్టణంలోని ప్రధాన రహదారులలో విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపినా కొంత వరకు పనులు చేపట్టి నిలిపివేశారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రధాన రహదారులలో విస్తరణ పనులు ప్రారంభించాలని కోరారు.


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న మైనార్టీ నాయకులు

'జనావాసాల మధ్య మద్యం దుకాణాలు వద్దు'


ర్యాలీగా వస్తున్న ఇందిరానగర్ కాలనీవాసులు

ఆదోని(అగ్రికల్చర్): జనావాసాల మధ్య మద్యం దుకాణాలు వద్దని ఇందిరానగర్ కాలనీవాసులు సోమవారం ఆందోళన బాటపట్టారు. తమ కాలనీ చుట్టూ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మహిళలకు భద్రత లేకుండా చేశారని వాపోయారు. ఇందిరానగర్ కాలనీ నుంచి కొత్త బస్టాండు, ఎమ్మిగనూరు సర్కిల్ మీదుగా ర్యాలీగా వచ్చి ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల నాయకులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, మద్యపాన వ్యతిరేక పోరాట కమిటీ నాయకురాలు సుజ్ఞానమ్మ, కాలనీవాసులు కీరా, చలపతి మాట్లాడుతూ నివాసాల మధ్యనే మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల తాగుబోతులంతా ఇళ్లముందే పడిపోతున్నారన్నారు. కొత్త బస్టాండు ఎదురుగా మూడు మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారని, తమ నివాసాల పక్కనే బార్లకు ఏ విధంగా అనుమతులు ఇస్తారని ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. ఎక్సైజ్ సీఐ సైదులు చేరుకొని నిబంధనల ప్రకారం కొన్నింటికి అనుమతి ఇచ్చిన మాట వాస్తవమేనని, పరిశీలించి అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నిస్తామన్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు జమునమ్మ, వెంకటలక్ష్మి, రత్నమ్మ, హనుమక్క, మారెమ్మ, జగన్ పాల్గొన్నారు.

'ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

చిప్పగిరి: పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భీమలింగప్ప, జిల్లా అధ్యక్షుడు తిమ్మయ్య మాట్లాడుతూ గ్రామాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కూలీలు, రైతులు పనులు లేక వలస వెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. 2014-15- 16వ సంవత్సరాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇన్‌పుట్ సబ్సిడీ అర్హులైన రైతులకు దక్కలేదన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వలిబాషాకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు.


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యకాస నాయకులు

మతోన్మాదులను తరిమికొడదాం: ఏఐఎస్ఎఫ్

ఆదోని: దళిత, ముస్లింలపై దాడులకు పాల్పడుతున్న మతోన్మాదులను తరిమికొడదామని ఏఐఎస్ఎఫ్ నాయకులు షాబీర్, లింగప్ప అన్నారు. సోమవారం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పత్తికొండలో జరిగిన లాంగ్‌మార్చ్ బహిరంగ సభలో ఉద్యమ నాయకుడు కన్హయకుమార్ ప్రసంగాన్ని అడ్డుకోవాలని కుట్రపన్నారన్నారు. గోరక్షణ పేరుతో దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, శేఖర్, రామాంజి, రాజు, నాగరాజు, శివరామ్, రవి, సికింధర్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

వ్యక్తి అదృశ్యం

హాలహర్వి: మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన బసవరాజు (40) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు భార్య అనసూయ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ ఆదివారం ఉదయం పొలానికి వెళ్లిన తన భర్త ఇప్పటి వరకు ఇంటికి రాలేదని, తన భర్తపై అనుమానాలు ఉన్నాయని ఆమె ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఎస్ఐ కృష్ణమూర్తి వివరణ కోరగా బసవరాజు అదృశ్యంపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని తెలిపారు.

పార్టీ జెండాల తొలగింపు

ఆలూరు: నంద్యాల ఉప ఎన్నికలతో జిల్లా అంతా ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో సోమవారం మండలంలోని కురువల్లి గ్రామంలో రాజకీయ పార్టీల జెండాలను తొలగించేశారు. అలాగే అన్ని గ్రామాల్లో ఫ్లెక్సీలు, పోస్టర్లను తొలగించాలని ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. గ్రామంలో పశువుల నీటి తొట్టీలు, ఉపాధి కింద నిర్మించిన ఫారంపాండ్స్‌ను ఎంపీడీవో పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో చక్రవర్తి, ఈసీ దేవదాస్, పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామ నాయకుడు తిక్కన్న పాల్గొన్నారు.

హాలహర్వి ఎంపీడీవోగా అక్బర్‌బాషా




హాలహర్వి: హాలహర్వి మండల రెగ్యులర్ ఎంపీడీవోగా అక్బర్ బాషా బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ అభివృద్ధి స్థితిగతులపై ఈవోఆర్డీ రవికిశోర్‌తో చర్చించారు. సూపరింటెండెంట్‌గా పదోన్నతుల్లో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చానని, మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా చూస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరించేలా చూస్తామని పేర్కొన్నారు.

తార్పాళ్ల పంపిణీ

హాలహర్వి: ఎండల్లో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు వడదెబ్బ, ఎండ వేడిమి నుంచి నీడ కల్పించేందుకు తార్పాళ్ల పంపిణీ చేస్తున్నట్లు ఏపీవో రాజునాయక్ తెలిపారు. సోమవారం హాలహర్వి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలకు తార్పాళ్లను పంపిణీ చేశారు. మండలంలో 700 మేటీలకు ప్రభుత్వం తార్పాళ్లను మంజూరు చేసిందని, గ్రామాల వారీగా వీటిని అందజేస్తామన్నారు. ప్రతి ఒక్క మేటీ ఈ తార్పాళ్లతో ఉపాధి కూలీలకు నీడ కల్పించాలని ఆయన కోరారు.


తార్పాళ్లను పంపిణీ చేస్తున్న ఏపీవో రాజునాయక్

నిలకడగానే శ్రీశైలం డ్యాం నీటిమట్టం



శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం నిలకడగా ఉంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి 777.80అడుగులుగా జలాశయ నీటినిల్వలు 19.5600టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 32డిగ్రీలు, కనిష్టంగా 24డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 37క్యూసెక్కుల నీరు అవిరైంది.

మల్లన్నసేవలో మహారాష్ట్ర మంత్రి



మహారాష్ట్ర ఆర్థికమంత్రి సుధీర్‌ను సత్కరిస్తున్న ఈవో భరత్‌గుప్తా

శ్రీశైలం: శ్రీశైల మహాపుణ్య క్షేత్రాన్ని మహారాష్ట్ర ఆర్థిక, ప్రణాళికలు, అటవీశాఖ మంత్రి ఎన్.సుధీర్ మంగన్ తివార్(బీజేపీ) సోమవారం సతీస మేతంగా సందర్శించారు. ఈసందర్భంగా ఆయన భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. స్వామి అమ్మ వార్ల సేవార్థం వచ్చిన మహారాష్ట్ర మంత్రికి దేవస్థానం ఈవో భరత్‌గుప్తా కృష్ణదేవరాయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు ముగిశాక అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండితులు సంప్రదాయ బద్ధంగా వేదాశీర్వచనం వల్లించగా ఈవో స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, జ్ఞాపికలతో సత్కరించారు.

ఉదయగిరి ఎమ్మెల్యే బీవీ రామారావు...

శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఉదయగిరి ఎమ్మెల్యే బి.వెంకటరామారావు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయప్రధాన ద్వారం వద్ద ఈవో భరత్‌గుప్తా ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు.

చెంచుల్లో విద్యాప్రమాణాలు పెంచుతాం

- హఠకేశ్వరంలో ప్రైమరీ పాఠశాల ప్రారంభం
- నేటి నుంచి ఆరోగ్య కార్యక్రమాలు: పీవో



హఠకేశ్వరంలో ప్రైమరీ పాఠశాలను ప్రారంభించిన పీవో

శ్రీశైలం: నల్లమల చెంచు గిరిజనుల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఐటీడీఏ పీవో వెంకటమురళి అన్నారు. సోమవారం శ్రీశైలానికి 4కి.మీ. దూరంలోని హఠకేశ్వరం చెంచుగూడెంలో చెంచుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రైమరీ పాఠశాలను ఆయన ప్రారంభించారు. పాఠశాలలో చెంచు పిల్లలకు అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చెంచు పిల్లలు చదువ పట్ల ఆకర్షితులయ్యే విధంగా ఐటీడీఏ విద్యా విభాగంలో పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. హఠకేశ్వరం గూడేంలో పాఠశాలను అందుబాటులోకి తేవడం చెంచుల్లో నాగరిక భావాలు పెంచేందుకు తోడ్పడుతుందన్నారు. పాఠశాలలో 1, 2వ తరగతులు నిర్వహించేందుకు ఐటీడీఏ నుంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయురాలును నియమించినట్లు తెలిపారు. మంగళవారం నుంచి చెంచులకు ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించన్నుట్లు తెలిపారు.

'ఫొటోగ్రఫీ సామగ్రికి జీఎస్టీ అన్యాయం'

ఆత్మకూరు: ఫొటోగ్రఫీ సంబంధించిన సామగ్రి కొనుగోళ్లలో అధికశాతం జీఎస్‌జీని అమలుచేయడం అన్యాయమని ఆత్మకూరు ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ నాయకులు శివగౌడ్, శివశేఖర్, కిట్టు, ధర్మారెడ్డి, నజీర్, మౌలాలి, నూర్, రవి, ఉమాశంకర్ పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం ఫొటోగ్రాఫర్లందరు కలిసి పట్టణంలో బైక్ ర్యాలీ ద్వారా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫొటోగ్రఫీ సామగ్రి కొనుగోళ్లలో 28శాతం జీఎస్టీ పడుతుండడంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించిన ఫొటోగ్రఫీలో జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఉన్నారు.

నిదానమే..ప్రధానమా?

- మందకొడిగా సాగుతున్న బసవన్న పార్కుల విస్తరణ
- వేగం తగ్గిన పార్కుల విస్తరణ
- శ్రీగిరిపై ముందుకుసాగని గ్రీనరి



నిలిచిపోయిన పనులు

శ్రీశైలం: శ్రీశైలంలో చేపడుతున్న ఉద్యానవనాల అభివృద్ధి నత్తనడకన సాగుతుంది. దీంతో క్షేత్రపరిధిలో పార్కుల విస్తరణ, సుందరీకరణ పనుల్లో వేగం తగ్గింది. శ్రీశైలాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం క్షేత్ర సుందీకరణకు చర్యలు తీసుకుంది. దేవస్థానం ఉద్యానవన విభాగం పరిధిలో నూతన పార్కుల నిర్మాణంతోపాటు ప్రస్తుతం ఉన్న ఉద్యానవనాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు విడుదల చేసింది. ఇటీవల కేంద్ర పర్యాటక మంతృత్వశాఖ ఉన్నతాధికారుల బృందం శ్రీశైలక్షేత్రాన్ని పరిశీలించి, రాష్ట్ర దేవాదాయ, పర్యాటకశాఖలతో సమీక్షించింది. ఇందుకు దేవస్థానం అధికారులు రూ.60కోట్ల మేర ప్రతిపాదనలు సైతం నివేదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర నిధుల కోసం ఎదురుచూపే మిలిగింది. అయితే కొంతకాలంగా



గతంలో ఏర్పాటు చేసిన బసవన్నపార్కు



పూర్తికాని పనులు

దేవస్థానం ముందస్తుగా చేపడుతున్న పార్కుల అభివృద్ధి మందకొడిగా సాగుతుంది. పుష్కరిణి పరిసర ప్రాంతాల సుందరీకరణ, టోల్‌గేట్ సమీపంలోని బసవన్న పార్కు విస్తరణ, స్టాఫ్‌క్వార్టర్ల వద్ద చిల్డ్రన్స్ పార్కు పనులు, ఉభయదేవాలయ ప్రాంగణంలోని శివాజీగోపురం పరిసరాల్లో జరిగే సుందరీకరణ తదితర ఏరియాల్లో ఉద్యానవన అభివృద్ధి పనులు ఇంకా పూర్తికాలేదు. పలు ఏరియాల్లో పార్కుల విస్తరణ ముందుకు సాగకపోవడంతో యంత్రాంగం పనితీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రాభివృద్ధి విషయంలో ఉద్యానవనాలకు ఉన్న ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకుని అధికారులు పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎంఆర్ వ్యాక్సిన్లు పంపిణీ చేయండి'



మాట్లాడుతున్న తహసీల్దార్ రామకృష్ణుడు

ఆత్మకూరు: పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఎంఆర్ వ్యాక్సిన్ల పంపిణీ విజయవంతం చేయాలని మండల విద్యాశాఖాధికారి జానకీరామ్, వైద్యాధికారి మోతిలాల్‌నాయక్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలన కోసం 1 నుంచి సెప్టెంబరు వరకు ఎంఆర్ వ్యాక్సిన్లను అన్ని గ్రామాల్లో వేయనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలు ఈ వ్యాక్సిన్లను వేయించాలని పేర్కొన్నారు. మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధుల నుంచి పిల్లల్ని సంరక్షించాలన్న ఉద్దేశంతోనే ఎంఆర్ వ్యాక్సిన్లను వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సక్రూనాయక్, హెల్త్ సూపర్‌వైజర్ విజయ కుమార్, ఆశ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

కొత్తపల్లి: తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలనకై నేటి నుంచి పంపిణీ చేయనున్న ఎంఆర్ వ్యాక్సిన్లను 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పక వేయించాలని తహసీల్దార్ రామకృష్ణుడు, ఎంపీడీవో కమలాకర్ తెలిపారు. సోమవారం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సీహెచ్‌వో బాలకృష్ణ, ఎంఈవో శ్రీరాములు, విద్యార్థులతో కలిసి ర్యాలీగా బస్టాండ్ సెంటర్ వరకు వెళ్లారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మురళీమోహన్, పీహెచ్ఎన్ మణిమంజుల, సూపర్‌వైజర్ దానమ్మ పాల్గొన్నారు.

పాములపాడు: ఒకే టీకాతో తట్టు, రుబెల్లా అను రెండు వ్యాధులను నివారించవచ్చునని వైద్యాధికారి నాగలక్ష్మీదేవి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు, వైద్య సిబ్బంది కర్నూలు- గుంటూరు ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి పాములపాడు బస్టాండ్‌లో ప్రజలకు ఎంఆర్ వ్యాక్సిన్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, సూపర్‌వైజర్ గుర్రప్ప, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని బైర్లూటి చెంచుగూడేంలో ఎంఆర్ వ్యాక్సిన్లపై సోమవారం వైద్యాధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఆత్మకూరులో ర్యాలీ..



మల్లన్నకు సోమవార సేవలు



ఆలయ ప్రాంగణంలో వెండిరథోత్సవం

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో శ్రావణమాస రెండో సోమవారం పురస్కరించుకుని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సహస్రదీపార్చన, వెండి రథోత్సవ సేవలు వైభవంగా జరిపారు. దేవస్థానం నిర్వహించే మాసోత్సవాల్లో భాగంగా ప్రతి సోమవారం స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా ఈ విశిష్ట సేవలు జరుపుతారు. ఈ క్రమంలో ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. వెయ్యిదీపాలు వెలిగించి స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి జరిగే కల్యాణోత్సవానికి ముందు ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులను వెండిరథంపై అధిష్ఠింపజేసి ఆలయప్రదక్షణగా ఊరేగించారు. కనులపండువగా నిర్వహించిన వెండి రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు. కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో కృష్ణారెడ్డి, అర్చకులు, వేదపండితులు ఆయా విబాగాల అధికారులు, సిబ్బంది, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

5

ఆత్మకూరు

కర్నూలు । మంగళవారం 1 ఆగస్టు 2017

'ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి'

పాములపాడు: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని పాములపాడు, వెలుగోడు ఎంపీడీవోలు జయరామ్‌విజయ్, శివనాగప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వర్తిస్తున్న దేవదాస్ సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాములపాడు, వెలుగోడు ఎంపీడీవోలు, ఈవోఆర్డీ మునిస్వామి, ఎంఈవో బాలాజీనాయక్, పత్తికొండ ఈవోఆర్డీ ఎలీషా, ఆయన్ని దుశ్శాలువాతో సత్కరించారు.

సిద్ధాపురంలో ఎక్సైజ్ దాడులు

ఆత్మకూరు: మండలం లో ని సిద్ధాపురం గ్రామంలోని నాటు సారా తయారీ స్థావరాలపై సోమవారం ఆత్మకూరు పోలీసు, ఎక్సైజ్‌శాఖల అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కృష్ణయ్య, ఎక్సైజ్ సీఐ జానకీరామ్ ఆధ్వర్యంలో పోలీసు, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది గ్రామంలో తనిఖీలు చేపట్టి సారా తయారీ కోసం డ్రమ్ముల్లో వుంచిన 3400 లీటర్ల బెల్లపు ఊట ను, టైర్ల ట్యూబుల్లో నిల్వ వుంచిన 85లీటర్ల నాటుసారాను గుర్తించారు. సారా తయారీకి వినియోగించిన సామగ్రిని సైతం ధ్వంసం చేశారు. దాడుల్లో ఎస్ఐ లోకేష్‌కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ శిరీషాదేవి, సిబ్బంది ఉన్నారు.

ఆవుపై పెద్దపులి దాడి

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి రేంజ్‌లో ఉన్న పెద్దఅనంతపురం సెక్షన్ సమీపంలోని నందుల ఈరన్న బేస్ క్యాంప్ వద్ద ఓ ఆవుపై పెద్దపులి దాడి చేసింది. వెలుగోడుకు చెందిన జనార్ధన్ అనే వ్యక్తి సేంద్రియ ఎరువుల తయారీ కోసం ముష్టేపల్లి గ్రామ సమీపంలో ఆవులను పెంచుతున్నాడు. అయితే సోమవారం మేత మేసేందుకు అడవిలోకి వెళ్లిన ఆవుల మందపై ఓ పెద్దపులి దాడికి ప్రయత్నించి ఓ ఆవును గాయపర్చింది. యజమాని జనార్దన్ ఆవుకు ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

'పొలంగట్లపై కంది సాగు చేసుకోవాలి'

కొత్తపల్లి: రైతులు పొలం గట్లపై హైబ్రీడ్ కంది సాగు చేసినట్లయితే అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి నాగేంద్రప్రసాద్ రైతులకు సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏవో మాట్లాడుతూ.. ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత మిషన్ కింద రైతుకు ఒక హెక్టార్‌కు పొలం గట్టుపై కంది సాగుచేసుకునేందుకు ఒక కేజీ హైబ్రీడ్ విత్తనాన్ని ఉచితంగా ఇస్తామన్నారు. కంది విత్తనం కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకంతో పాటు ఆధార్‌కార్డుతో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

'పండ్లతోటల పెంపకం లాభదాయం'

పాములపాడు: పండ్లతోటల పెంపకం లాభదాయకమని ఏపీఎం మధుబాబు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఇస్కాల గ్రా మంలో రహంతుల్లా అనే రైతు పొలంలో మామిడి మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ మామిడిసాగుకు మూడేళ్లకు రూ.93వేలు అందించనున్నట్లు వివరించారు. రైతులు, పండ్లతోటల పెంపకంపై ఆసక్తి కనబర్చి సాగుచేయాలని సూచించారు. పండ్లతోటల పెంపకానికి చేయూతనిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీ రాజ్యలక్ష్మి, రైతులు ఉన్నారు.

అబ్దుల్లాపురం ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

● ఏపీవో అలివేలు మంగమ్మకు షోకాజ్ నోటీసు జారీ

వెలుగోడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అబ్దుల్లాపురం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం చంద్రశేఖర్ విధులను సక్రమంగా నిర్వర్తించకపోవడంతో సస్పెండ్ చేస్తూ.. డ్వామా పీడీ పుల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో శివనాగప్రసాద్ సోమవారం పేర్కొన్నారు. అలాగే అందుకు సహకరించిన ఏపీవో అలివేలుమంగమ్మకు షోకాజ్‌నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు.

కస్తుర్బాగాంధీ పాఠశాల తనిఖీ

వెలుగోడు: వెలుగోడులోని కస్తుర్బాగాంధీ బాలిక పాఠశాలను జిల్లా బాలికాభివృద్ధి అధికారి రాజేశ్వరి సోమవారం తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను, భోజనా న్ని పరిశీలించారు. విద్యార్థినుల సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు అన్ని సదుపాయాలను క ల్పించాలని సూచించారు. ఆమె వెంట కేజీబీవీ ఎస్‌వో శారద ఉన్నారు.

ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక

వెలుగోడు: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వెలుగోడు మండల కమిటీని సోమవారం ఎన్నుకున్నామని రాష్ట్ర కార్యవర్గసభ్యులు నాగేశ్వరరావు తెలిపారు. అధ్యక్షులుగా మాలిక్, ఉపాధ్యక్షుడిగా సుష్మిత, వషీంఖాన్, సహాయ కార్యదర్శులుగా సుమప్రియ, మేఘన, ఝాన్సీబాయి, ప్రయోగశాల విభాగానికి ప్రశాంత్, సూర్యప్రకాష్, కమిటీ సభ్యులుగా సాయికుమార్, ప్రకాష్‌బాబు, జుబేర్‌లను ఎన్నుకున్నట్లు వివరించారు.

శుద్ధ జలమేదీ?

● ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కష్టాలు
● మరుగున పడిన జలమణి పథకం
● పట్టించుకోని అధికారులు
● విద్యార్థులకు రోగాలు ప్రబలే ప్రమాదం

ఆత్మకూరు: ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు కల్పిస్తున్నామని పాలకులు చెబుతున్న మాటలు కేవలం ప్రచారానికే పరిమితమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శుద్ధజలాలు కరువయ్యాయి. డివిజన్‌లోని ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి, వెలుగోడు మండలాల్లో మొత్తం 187 పాఠశాలలు కొనసాగుతున్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 120, ప్రా థమికోన్నత పాఠశాలలు 28, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 30తో పాటు రెండు మోడల్‌స్కూల్స్, నాలుగు కస్తుర్బాగాంధీ పాఠశాలలు, మూడు గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. అన్ని పాఠశాలల్లో సుమారు 24వేల వరకు విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఆయా మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్నప్పటికీ విద్యార్థులకు శుద్ధజలాలను అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో పలు పాఠశాలల్లో జలమణి పథకం పేరిట శుద్ధజలాలను అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత పలు పాఠశాలల్లో ఈ పథకం ద్వారా శుద్ధజలాలు అందించినప్పటికీ ఆ తర్వాత నిర్వహణకు ఆటంకం ఏర్పడింది. దీంతో ప్రస్తుతం జలమణి పథకం కూడా మరుగునపడింది. ఈ కారణంగా మధ్యాహ్న భోజన సమయంలో తాగునీటి కోసం విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులే ప్రత్యేక చొరవ తీసుకుని శుద్ధజలాలు సమకూర్చగా అనేక పాఠశాలల్లో శుద్ధజలాలు కరువై అక్కడికక్కడే లభ్యమయ్యే నీటిని సేవించాల్సిన దుస్థితి నెలకొంది. ప్రత్యేక చాలా పాఠశాలల్లో అక్కడే ఉన్న చేతిపంపుల ద్వారా లభించే నీటిని విద్యార్థులకు అందుబాటులో వుంచుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు పొంచివున్న ప్రస్తుత వర్షాకాలంలో ఏ నీరుబడితే ఆ నీరు తాగడం వల్ల రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో శుద్ధ జలాలను అందించేందుకు శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



ఇళ్ల వద్ద నుంచి బాటిళ్లలో నీళ్లు తెచ్చుకున్న విద్యార్థులు

నీటి కోసం క్యూ..

'ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు'

పాములపాడు: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమాన్ని ఉల్లంఘిస్తే.. చర్యలు తప్పవని తహసీల్దార్ నాగేంద్రరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఐ ఆధ్వర్యంలో ఒక బృందం 24గంటల పాటు పర్యవేక్షణ, తనిఖీ నిమిత్తం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లో ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఈవోఆర్డీ మునిస్వామి, మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 వరకు ఎంఈవో బాలాజీనాయక్, రాత్రి 9 నుంచి ఉదయం 6గంటల వరకు వ్యవసాయాధికారి విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు ఒక వీడియోగ్రాఫర్, కానిస్టేబుల్‌ను నియమించినట్లు తెలిపారు. మద్యం, డబ్బు, మారుణాయుధాలపై నిఘాను పెంచినట్లు చెప్పారు. ఎన్నికల దృష్ట్యా మీకోసం, పల్లెపిలుపు కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు వివరించారు. ఈ నెల 31వ తేది వరకు ఎన్నికల కోడ్ అమల్లో వుంటుందని వెల్లడించారు.



దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

'క్రమశిక్షణతో చదవాలి'

కొత్తపల్లి: విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తహసీల్దార్ రామకృష్ణుడు పేర్కొన్నారు. సోమవారం కొత్తపల్లి ఎమ్మార్సీ భవనంలో ఎంపీడీవో కమలాకర్, ఎంఈవో శ్రీరాములతో కలిసి మండలంలోని ఆయా పాఠశాలలకు మంజూరైన విద్యార్థుల యూనిఫామ్‌ను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎంఈవో శ్రీరాములు మాట్లాడుతూ.. కొత్తపల్లి మండలంలోని 33 ప్రభుత్వ పాఠశాల్లోని 2290 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున ప్రభుత్వం దుస్తులను పంపిణీ చేసిందని అన్నారు. అలాగే ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎర్రమఠం, కొత్తపల్లి, జానాల, గుమ్మడాపురం గూడేలకు చెందిన విద్యార్థులకు దుస్తులు రావాల్సి వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు మురళీమోహన్, మనోరంజనీ, ఉపాధ్యాయులు మోహన్‌బాబు, రమణ తదితరులు ఉన్నారు.

'ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం'

ఆత్మకూరు: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధంగా నిలుస్తోందని ఆత్మకూరు తహసీల్దార్ రాజశేఖరబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఓటు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు జన్మహక్కులా భావించి ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని (పజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే తమ వంతు కర్తవ్యంగా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మద్యం, డబ్బు వంటి వాటికి నాయకుల వద్ద నుంచి తీసుకుం టు విలువైన ఓటును అమ్ముకోవడం సరైన పద్ధతి కాదని ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియపర్చాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి, వీఆర్వో శంకరరెడ్డి, ఉపాధ్యాయురాలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఆత్మకూరు తహసీల్దార్ రాజశేఖరబాబు

ఆంధ్రజ్యోతి
బనగానపల్లె టౌన్
4
కర్నూలు ● మంగళవారం 1 ఆగస్టు 2017
బనగానపల్లె | కోవెలకుంట్ల | కొలిమిగుండ్ల | అవుకు | సంజామల | బేతంచెర్ల

12 మందిపై బైండోవర్ కేసులు

అవుకు: మండలంలోని వేముల పాడు,శింగనపల్లె, సంగపట్నం, సుంకేసుల గ్రామాలకు చెందిన 12 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటరా మిరెడ్డి సోమవారం తెలిపారు. వీరు గ్రామాల్లో మట్కా, సారా విక్ర యిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వీరికి చాలాసార్లు కౌన్సిలింగ్ ఇచ్చినా ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో బైండోవర్ కేసులు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచి నట్లు తెలిపారు.

నేటి నుంచి రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు


బనగానపల్లె రిజిస్ట్రేషన్ కార్యాలయం


కార్యాలయం వద్ద జనం

బనగానపల్లె: రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధా న ఆదాయ వనరు స్టాంపులు- రిజిస్ట్రేషన్ శాఖ. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోడా నికి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతుంది. గతం లో 5 నుంచి 10 శాతం వరకు పెంచింది. ఈ సంవత్సరం ఒకేసారి 20 శాతం పెంచ డంతో సోమవారం స్థలాలు, భూములు, గృహాల కొనుగోలుదారులతో అవుకు, బేతం చెర్ల, బనగానపల్లె రిజిస్ట్రేషన్ కార్యాల యాలు కిక్కిరిశాయి.

పెరిగిన రిజిస్ట్రేషన్ చార్జీలు

1వ తేదీ నుంచి భూములు, ఇళ్ల రిజిస్ట్రే షన్ ఫీజు 20 నుంచి 30 శాతానికి పెం చాలని ప్రభుత్వం ఆదేశించింది. పెంచి న చార్జీలు నేటి నుంచి అమలులోకి రాను న్నాయి.

పెరగనున్న ఆదాయం

రిజిస్ట్రేషన్ల ఫీజుల పెంపుతో ప్రభుత్వ ఆదాయం పెరగనుంది. బనగానపల్లె సబ్‌రి జిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని 50 గ్రామాల్లో ఎకరా పొలం రూ.80వేల నుంచి రూ.3 లక్షల వరకు పలుకుతుంది. బేతంచెర్ల రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలోని గ్రామాల్లో రూ.1లక్ష నుంచి రూ.3 లక్షల వరకు , అవు కు మండల రిజిస్ట్రేషన్ పరిధిలో రూ. 1లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు పలుకు తు న్నాయి. మంగళవారం నుంచి ఈ విలు వ పై రిజిస్ట్రేషన్ ఫీజు 20 శాతం పెరగనుంది.

పెంపు బాధాకరం

కేంద్రం వస్తుసేవల పన్ను ప్రవేశపెట్ట డంతో వ్యాపారులు బెంబేలెత్తుతున్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర లేక


రైతులు ఇబ్బంది పడుతు న్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజు పెంచడం బాధా కరం.

- రఘురామిరెడ్డి, న్యాయవాది

పేదలకు మోయలేని భారం

రిజిస్ట్రేషన్ ఫీజుల పెంపు సన్న, చిన్న


కారు రైతులపై ప్రభావాన్ని చూపుతుంది. పొలం, ఇంటి స్థలం కొని రిజిస్ట్రేషన్ చేయించుకోవా లంటే భయపడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం పునరాలోచించి రిజిస్ట్రే షన్ చార్జీలను తగ్గించాలి.

- నాగిరెడ్డి, రైతు

వంద శాతం ఫలితాలు సాధించాలి:ఎమ్మెల్యే


జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లె: పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో బనగాన పల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గుర్తింపు తేవాలని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదిలో ప్రతిభ చాటిన నలుగురు విద్యా ర్థులకు రూ. 2 చొప్పున నగదు, జ్ఞాపికను ఆయన అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు గురు స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చదు వుతో పాటు ఆటల్లో కూడా విద్యార్థులు రాణించాలని సూచిం చారు. వాతావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి సంరక్షించాలన్నారు. చదువులో ప్రోత్సాహిం చేందుకు ఏటా నియోజకవర్గంలో పదిలో ప్రతిభ చాటిన అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రోత్సాహక బహు మతులు అందిస్తున్నామన్నారు. పాఠశాల ఇంటర్‌నెట్ బిల్లు రూ.10వేలను ఎమ్మెల్యే హెచ్‌ఎంకు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం పక్కీరారెడ్డి, డ్రిల్ మాస్టర్ వేణుగోపాల్, నాగిరెడ్డి, దస్తగిరి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతను పరిశీలించిన ఎమ్మెల్యే

బనగానపల్లె: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతను ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. విద్యార్థులు పొరపాటున అందులో జారిపడే ప్రమాదం ఉన్నందున వెంటనే దాన్ని పూడ్చేసి మరో చోట కొత్త ఇంకుడు గుంత తవ్వి పై కప్పు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఎమ్మెల్యే ఆదేశిం చారు.


గుంతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మైనింగ్ కార్మికుడికి తీవ్ర గాయాలు

బేతంచెర్ల: మండల పరిధిలోని వీరాయి పల్లె సమీపంలో ఉన్న ఆస్ట్రేలియా మైనింగ్ కంపెనీలో కార్మికుడుగా పనిచేస్తున్న వెంకటే శ్వర్లుకు తీవ్ర గాయాలయ్యా యి. సంకలా పురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు క్రషర్ మిషన్ వద్ద పని చేస్తూ ప్రమాదవ శాత్తు మిషన్‌బెల్టును లాగడంతో గాయప డ్డాడు. వెంటనే క్షతగాత్రుడిని శేషారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వా స్పత్రికి తరలించారు.


గాయపడిన కార్మికుడు

'సబ్సిడీ ట్రాక్టర్లకు దరఖాస్తులు చేసుకోండి'

అవుకు: ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందించే ట్రాక్టర్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయాధికారి శ్రీకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం రైతు పథకం కింద రూ.1.50 లక్షల సబ్సిడీతో 475 హెచ్‌పీ, 575 హెచ్‌పీ ట్రాక్టర్లను అందిస్తుంద న్నారు. అవుకు మండలానికి 8 ట్రాక్టర్లు మంజూ రు కాగా 5 జనరల్, 2 ఎస్సీ, 1 ఎస్టీలకు కేటాయించారన్నారు. 2 ఎకరాలు పొలం ఉన్న రైతులు ఆన్‌లైన్ ద్వారా దర ఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పట్టాదారు పాస్‌బుక్, బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్‌తో పాటు 6 సంవత్సరాల వరకు ట్రాక్టరును అమ్ముకూడదని అఫిడవిట్ జత చేసి దరఖాస్తు చేసుకోవాలని తెలి పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

'అడ్మిషన్ గడువు పొడిగించాలి'

కోవెలకుంట్ల: ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చేరడానికి గడువు పొడి గించాలని ఆర్‌ఎస్‌ఎఫ్ ఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి రవికుమార్ కోరారు. సోమ వారం పట్టణంలో అడ్మిషన్ తేదీ పెంచాలని కోరుతూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ సప్లిమెంటరీ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జూలై 31వ తేదీ అడ్మిషన్ చివరి తేదీ కాకుండా ఆగస్టు 30వ తేదీ వరకు పొడిగించాలన్నారు. ప్రభుత్వ కళాశా లల్లో చేరడానికి విద్యార్థులకు సీట్లు లేకపోతున్నారని పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, సులేమాన్, మల్లేష్‌రెడ్డి, రామప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

వైసీపీ కార్యకర్తను పరామర్శించిన ఎర్రబోతుల

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని నాయునిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త నరసింహయ్యను సోమవారం వైసీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రబోతుల వెంకటరెడ్డి పరామర్శించారు. ఆదివారం కర్నూలు సమీపంలో నరసిం హయ్య రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఎర్రబోతుల వెంకటరెడ్డి నరసింహయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు.

నంద్యాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం


కరపత్రాన్ని విడుదల చేస్తున్న రవీంద్రనాయక్ తదితరులు

బనగానపల్లె: ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని నంద్యాలలో 9వ తేదీ నిర్వహిస్తున్నట్లు గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్ తెలిపారు. సోమవారం పట్ట ణంలోని శ్రీ సాయి సిద్దార్థ జూనియర్ కళాశా లలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో నిర్వ హిస్తున్న సభను విజయవంతం చేయాలని కోరారు. గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాన్ని విడుదల చేశారు.

ప్రధాన రహదారిపై రంధ్రం

బనగానపల్లె రూరల్: బనగానపల్లె- టంగుటూరు దారిలో కైప గ్రామం వద్ద కల్వర్టు కుంగి రంధ్రం ఏర్పడింది. మర మ్మతు చేయకపోవడంతో గ్రామస్థులు దాని చుట్టూ బండరాళ్లు అమర్చారు. దీంతో రాత్రి సమయాల్లో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే మరమ్మతు చేయా లని గ్రామస్థులు కోరుతున్నారు.


ప్రధాన రహదారిపైని రంధ్రం

ఆంధ్రజ్యోతి
5
బనగానపల్లె
కర్నూలు ● మంగళవారం 1 ఆగస్టు 2017
బనగానపల్లె । కోవెలకుంట్ల । కొలిమిగుండ్ల । అవుకు । సంజామల । బేతంచెర్ల

అప్పు అడిగినందుకు దాడి

సంజామల: అప్పు అడిగినందుకు దాడి చేసిన ఘటన కానాల గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన మహ్మద్ రఫీకి అదే గ్రామానికి చెందిన గిడ్డయ్య గారి వెంకటేశ్వర రెడ్డి రూ.30వేలు బాకీ ఇవ్వాలి. రఫీ బాకీ డబ్బులు అడిగితే వెంకటేశ్వర రెడ్డి చంపుతానని బెదిరించాడు. ఆపై రాయితో తలపై కొట్టడంతో రఫీ పోలీసులను ఆశ్రయించాడు. ఎస్‌ఐ విజయభాస్కర్ బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా టీకా వేయించాలి'


ర్యాలీ నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

బేతంచెర్ల: మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు పిల్లలకు టీకా వేయించాలని బేతంచెర్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మి చిన్నారుల తల్లిదండ్రులను కోరారు. బేతంచెర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎంఆర్ టీకాలపై అవగాహన ర్యాలీని సోమవారం విద్యార్థులు నిర్వహించారు. ర్యాలీ స్థానిక జ్ఞాన సరస్వతీ జూనియర్ కళాశాల నుంచి పాత బస్టాండు మీదుగా సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ 9 నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు టీకాలు తప్పక వేయించాలని కోరారు. ర్యాలీలో ఎస్‌ఐ తిరుపాలు, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉపేంద్ర, వలిబాషా, సభ్యులు మహేశ్వర రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అవుకు మండలంలో..

అవుకు: వైద్య సిబ్బంది జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో పుల్లయ్య మాట్లాడుతూ మంగళవారం నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు టీకాలు వేస్తారని చెప్పారు. మండలంలోని 13,302 మంది పిల్లలకు టీకాలు వేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలో 91 వ్యాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించినా ప్రస్తుతం మళ్లీ తప్పక వేయించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వేణుగోపాల్ రాజు, ఆరోగ్య కార్యకర్తలు జ్యోష్ణ, దానమ్మ, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.


అవుకులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల ప్రభుత్వాస్పత్రి వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మసీదు, పోలీస్‌స్టేషన్, స్టేట్‌బ్యాంకు మీదుగా ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండు ప్రాంగణంలో మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముక్తార్ పాషా మాట్లాడుతూ తట్టుకు గురైన చిన్నారులు నిమోనియా, విరేచనాలు, మెదడు వాపు వ్యాధులకు గురవుతారన్నారు. దగ్గు, తుమ్మడం, వలన ఒకరి నుంచి మరొకరికి సోకుతుండన్నారు. తీవ్రమైన జ్వరం, చర్మం మీద ఎర్రని దద్దుర్లు, కళ్లు ఎర్రబడడం, తట్టు వ్యాధి సాధారణ లక్షణాలన్నారు. రుబెల్లా వ్యాధి గర్భిణులకు సోకుతుందన్నారు. పుట్టబోయే పిల్లలకు కంటి లోపాలు, వినికిడి లోపం, మెదడు, గుండె సంబంధ లోపాలు ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేటు పాఠశాలులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది టీకాలను ఉచితంగా వేస్తారన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కంబయ్య, పీహెచ్‌ఎన్ సరోజమ్మ, ఆరోగ్య కార్యకర్తలు కొండయ్య, రామలక్ష్మి, దానమ్మ, ఆయూష్ కార్యకర్తలు సుబ్బరాయడు, ఓబులేసు, ఆశావలంటీర్లు బయమ్మ, లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు నాగార్జున, రఘురాం పాల్గొన్నారు.


కొలిమిగుండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ ముక్తార్

సంజామల మండలంలో..

సంజామల: ఒకే టీకాతో తట్టు, రూబెల్లా నివారణకు పనిచేస్తుందని పీహెచ్‌సీ డాక్టర్ గోపాల్ తెలిపారు. సోమవారం గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసూదన్ రావు, సూపర్‌వైజర్లు అరుణరాజకుమారి, రవీంద్రనాథ్, ఆరోగ్య కార్యకర్తలు పురుషోత్తమ్ రెడ్డి, రాజేశ్వరీభాయి, పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.


సంజామలలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మద్దిలేటి స్వామి క్షేత్రంలో వైభవంగా స్వాతి నక్షత్ర వేడుకలు


ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్ల విగ్రహాలు


ఆలయ ప్రాంగణంలో పల్లకి ఊరేగింపు

బేతంచెర్ల: బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామశివార్లలో వెలిసిన మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి జన్మదిన నక్షత్రమైన స్వాతి నక్షత్ర వేడుకలను మద్దిలేటి స్వామి క్షేత్రంలో అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ ఈవో ప్రసన్నలక్ష్మి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు విశేష ద్రవ్య తిరుమాంజనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక విశేష అలంకరణలో భక్తులు దర్శనార్థం ఆలయంలో ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతుడైన మద్దిలేటి నరసింహ స్వామి ప్రత్యేక అలంకరణలో, పల్లకిలో అశేష జన సందోహం మధ్య ఆలయ మాఢ వీధుల గుండా భాజాభజంత్రీల మధ్య ఊరేగింపు నిర్వహించారు.

కార్యక్రమంలో వేద పండితులు జ్వాలా చక్రవర్తి, కళ్యాణచక్రవర్తి, మద్దిలేటి స్వామి, సిబ్బంది అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'ప్రతి పౌరుడు హక్కులను వినియోగించుకోవాలి'

సంజామల: ప్రతి పౌరుడు తన హక్కును వినియోగించుకోవాలని సంజామల ఎస్‌ఐ విజయభాస్కర్ కోరారు. సోమవారం సాయంత్రం గిద్దలూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని, హక్కుల ఉల్లంఘనకు పాల్పడరాదన్నారు. సమాజానికి పౌరులు తమ వంతు సహకారం అందించాలన్నారు. శాంతిభద్రతల విషయంలో పౌరులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా తమ వంతుగా బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు.

వర్షం కోసం శివుడికి జలాభిషేకం


శివుడికి జలాభిషేకం చేస్తున్న యువకులు

బేతంచెర్ల: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా వర్షాలు కురవకపోవడంతో వరుణుడి కోసం శివుడికి సోమవారం జలాభిషేకం నిర్వహించారు. బేతంచెర్ల మండల పరిధిలోని యంబాయి గ్రామంలో గ్రామస్థులు గ్రామంలోని భవానీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో శివుడికి జలాభిషేకాన్ని చేశారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

'గ్రామాల్లో శాంతియుతంగా జీవించాలి'

బనగానపల్లె రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా జీవించాలని నందివర్గం ఎస్‌ఐ హనుమంత రెడ్డి సూచించారు. సోమవారం మండ లంలోని రామతీర్థం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాకుండా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. బెల్టుషాపుల నిర్వహణ , సారా అమ్మకాలు, పేకాట, మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తమ దృష్టికి తేవాలని గ్రామస్థులను కోరారు.

'ముద్రగడ గృహ నిర్బంధం అన్యాయం'

కోవెలకుంట్ల: కాపు, బలిజలను బీసీలుగా ప్రకటించాలని ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకొని గృహ నిర్బంధం చేయడం అన్యాయమని కర్నూలు జిల్లా జేఏసీ నాయకుడు బద్రి తెలిపారు. సోమవారం స్థానిక కాపునాడు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్రి మాట్లాడుతూ బలిజ, కాపులు బ్రిటీష్ కాలం నుంచి బీసీలుగా ఉన్నారని, 1966లో ఏ కారణం లేకుండా ఓసీలుగా మార్చారని చెప్పారు. గత ప్రభుత్వాలు హామీలు ఇచ్చి తప్పుకున్నాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచిన 6 నెలల్లోనే కాపులను బీసీలుగా ప్రకటిస్తామని చెప్పి మూడు సంవత్సరాలు అయినా పట్టించుకోవడం లేదని వాపోయారు. కాపులు, బలిజలు టీడీపీ ప్రభుత్వానికి శత్రువులు కారని, వారికి ఇతర పార్టీల్లో సభ్యత్వం లేదన్నారు.

అనంతరం తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భాస్కర్, మనోహర్, భాను, కిట్టు, శ్రీధర్, రామపుల్లారెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

శ్రమ దోపిడీపై కార్మికుల్లో చైతన్యం రావాలి: సీఐటీయూ


శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి చంద్రుడు

బేతంచెర్ల: శ్రమ దోపిడీ చేస్తున్నా భూస్వామ్య, పెట్టుబడి దారి వ్యవస్థపై కార్మికులు, శ్రామికులు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రుడు, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి శేభారాణి కార్మికులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మద్దిలేటి స్వామి క్షేత్రంలో సీఐటీయూ డివిజన్ స్థాయి శిక్షణ తరగతులు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి సుబ్బరాయుడు, మద్దయ్య అధ్యక్షతన జరిగాయి. తరగతులు ప్రారంభించే ముందు సుబ్బరాయుడు సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు ఎల్లయ్య, మండల కార్యదర్శి వేణుగోపాల్, ఆశా, వెంకటలక్ష్మీ, తిరుమలేష్, రామాంజనేయులు, రేగుమాను సుబ్బయ్య, రహ్మాతుల్లా, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు బదిలీ

డోన్: డోన్ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు సోమవారం బదిలీ అయ్యారు. టీపీబీవో శశికాంత్‌ను నందికొట్కూరు మున్సిపాలిటీకి, టీపీఎస్ రామక్రిష్ణను ఆత్మకూరు మున్సిపాలిటీకి బదిలీ చేశారు. వారి స్థానాల్లో ఇంకా ఎవరిని నియమించలేదు.

డోన్ సినిమాలు

రాజా : గౌతమ్‌నంద
శ్రీరామ : ఫిదా
రాఘవేంద్ర: రాక్షసి
శ్రీనివాస : డీజే

'మీ ఇంటికి - మీ భూమి అర్జీలు పరిష్కరించండి'

డోన్: మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించాలని డోన్ తహసీల్దార్ మునిక్రిష్ణయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మునిక్రిష్ణయ్య మాట్లాడుతూ మీ ఇంటికి - మీ భూమికి సంబంధించిన అర్జీలను ప్రత్యేకంగా నివేదిక తయారు చేయాలన్నారు. ప్రతిరోజూ రెండు గ్రామాల చొప్పున రైతుల అర్జీలను పరిష్కరించాలన్నారు. మ్యూటేషన్, అడంగల్ తప్పులను ఎప్పటికప్పుడు సరిచేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరాజు, ఆర్ఐ మధు, వీఆర్వోలు రామక్రిష్ణారెడ్డి, భాస్కర్‌నాయుడు, క్రిష్ణమూర్తి, రాజు, కె.కె.మద్దిలేటి, వెంకటరాముడు, రామాంజనేయులు, గోవిందు, సౌభాగ్య పాల్గొన్నారు.

'దళితుల భూములకు రక్షణ కల్పించండి'

వెల్దుర్తి: మండలంలో దళితులు సాగు చేసుకుంటున్న భూములకు రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సుబ్బయ్య, నవీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వెల్దుర్తి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్న భూములను కొందరు అధికారుల అండదండలతో నకిలీ పాస్‌పుస్తకాలు సృష్టించి దళితుల భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ రామాంజనేయులు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రవి, నాయకులు పాల్గొన్నారు.

మిజిల్స్, రుబెల్లాపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

క్రిష్ణగిరి: క్రిష్ణగిరిలో సోమవారం మిజిల్స్, రుబెల్లా వ్యాధులపై ర్యాలీ నిర్వహించారు. వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినిలు గ్రామం పురవీధుల గుండా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ మంగళవారం నుంచి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా వ్యాధులు సోకకుండా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లోని విద్యార్థులకు వీటిని తప్పకుండా వేయించాలని కోరారు.

తట్టుపై నిర్లక్ష్యం వద్దు

డోన్(రూరల్): తట్టు వ్యాధిపై నిర్లక్ష్యం వద్దని ఆర్ఎంపీ వైద్యుడు మహమ్మద్‌రఫి అన్నారు. సోమవారం పట్టణంలోని తారకరామనగర్‌లో తట్టుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1వతేదీ నుంచి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వైద్యశాఖ అధికారుల ద్వారా ఉచితంగా అందిస్తుందన్నారు. 9 నెలల నుంచి 15ఏళ్లలోపు వయసు ఉన్న పిల్లలకు టీకాలు వేస్తామన్నారు.

విస్తృతంగా తనిఖీలు

ప్యాపిలి: నంద్యాల ఉప ఎన్నికల దృష్ట్యా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు సోమవారం ప్యాపిలి బైపాస్ రోడ్డులో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. హైవేపై వెళ్తున్న ప్రతి వాహనాన్ని ఎస్ఐ తిమ్మయ్య, పోలీసు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు బైపాస్ రోడ్డులో చెక్‌పోస్టును ఏర్పాటు చేశామని అన్నారు.



మూగజీవాలకు నీటి కష్టాలు

వర్షాభావంతో అడుగంటిన భూగర్భ జలాలు

డోన్(రూరల్): మూగజీవాలకు నీటి కష్టాలు తప్పడం లేదు. డోన్ మండలంలో వర్షాలు అంతంతమాత్రంగానే ఉండడంతో భూగర్భజలాల పెరగలేదు. అబ్బిరెడ్డిపల్లె, ఉడుములపాడు నీరు లేక వెలవెలబోతున్నాయి. పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో మూగజీవాలకు కోసం నీటి తొట్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. మండలంలోని ఓబులాపురం, దేవరబండ, కొచ్చెర్వు తదితర గ్రామ పరిసరాల్లో నీటితొట్లు ఏర్పాటు చేసినా అవి పూర్తి ఫలితాలు అందించడం లేదు. మండలంలో ఆవులు, గేదెలు, 20వేలకుపైగా ఉన్నాయి. అలాగే మేకలు, గొర్రెలు 30వేలకుపైగా ఉన్నాయి.

డోన్ ప్రాంతంలో మంచి వర్షాలు కురిస్తేనే మూగజీవాల నీటి కష్టాలు తీరుతాయి. దీంతో వర్షం కోసం మూగజీవాల యజమానులు ఎదురుచూస్తున్నారు.



బొడ్డురాయికి జలాభిషేకం చేస్తున్న దృశ్యం

వర్షం కోసం పూజలు

క్రిష్ణగిరి: మండలంలోని గూడెంపాడు గ్రామంలో వర్షం కోసం శివాలయం, బొడ్డురాయికి 101బిందెల నీటితో జలాభిషేకం నిర్వహించారు. సోమవారం గ్రామానికి చెందిన యువకులు శివునికి, బొడ్డురాయికి జలాభిషేకం చేశారు. ఉదయం నుంచి శివాలయంలో, బొడ్డురాయికి గ్రామస్థులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. పంటలు వేసి నెలరోజులైనా వర్షం జాడ లేదు. సమృద్ధిగా వర్షాలు కురవాలని పూజలు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.

వెల్దుర్తి: మండలంలోని కలుగొట్ల గ్రామ ప్రజలు వర్షం కోసం గ్రామంలోని బొడ్డురాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నెలరోజులుగా మండలంలో ఎక్కడా వర్షాలు కురువకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. గ్రామ పెద్దలు, యువకులు కలిసి సోమవారం బొడ్డురాయికి 1001బిందెలతో జలాభిషేకం చేశారు.

'సేవలతోనే గుర్తింపు'

డోన్: విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపు తెస్తాయని డోన్ ఎస్‌బీఐ మేనేజర్ యశోదకృష్ణారావు అన్నారు. పట్టణంలోని ఎస్‌బీఐలో ఆర్మ్‌డ్ గార్డుగా పనిచేస్తున్న ఎం.ఎం.బేగ్ సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యాలయంలో మేనేజర్ యశోదకృష్ణారావు ఆధ్వర్యంలో ఎం.ఎం.బేగ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే ఏదైనా సాధించడం సాధ్యమవుతుందన్నారు. విధి నిర్వహణలో ఎం.ఎం.బేగ్ ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్లు కిరణ్, చంద్రశేఖర్, సోమయ్య, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



ఎం.ఎం.బేగ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

'సర్వేను వేగవంతం చేయండి'

ప్యాపిలి: గ్రామాల సర్వేను వేగవంతం చేయాలని ఈవోఆర్డీ బజయ్య అన్నారు. సోమవారం తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ మాట్లాడుతూగ్రామాల్లో ప్రతి ఇంటిని కూడా సర్వే చేయాలని సూచించారు. అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి రూ.5వేలు ఇవ్వాలన్నారు. వీటిని గ్రామ పంచాయతీ నిధుల ద్వారానే అందజేయాలన్నారు. అంగన్‌వాడీ అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ఈ నిధులను ఖర్చు చేయాలని పేర్కొన్నారు. నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి శుద్ధ జలాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగయ్య, ప్రాన్సిస్, పార్థసారథిరెడ్డి, సుబ్బమ్మ, రమాదేవి, సర్పంచులు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటు



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

వెల్దుర్తి: ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రామాంజనేయులునాయక్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఎంపీడీవో అబ్దుల్‌వహీద్, ఈవోఆర్డీ మహబూబ్‌ఖాన్, ఎస్ఐ ఖాజావలి, డిప్యూటీ తహసీల్దార్ రమణమ్మ, ఆర్ఐ శ్యామలా, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ప్రవీణ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. కోడ్ ఉల్లంఘన జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా కూడా రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, గోడరాతలు, వాల్‌పోస్టర్లు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'రోడ్డు నిబంధనలు పాటించాలి'

డోన్(రూరల్): వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని డోన్ రూరల్ ఎస్ఐ రామసుబ్బయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలోని 44వ నెంబరు జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. 20కేసులు నమోదు చేసి రూ.5వేలు జరిమానా వసూలు చేసినట్లు ఎస్ఐ రామసుబ్బయ్య తెలిపారు.

ఆంధ్రజ్యోతి
4
కర్నూలు సిటీ
కర్నూలు ● మంగళవారం 1 ఆగస్టు 2017

విజేతలకు అభినందనలు

కర్నూలు(స్పోర్ట్స్): విశాఖపట్నంలో జూలై 28-29 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్‌లో జిల్లా తైక్వాండో మార్షల్స్ మంచి ప్రతిభ కనబర్చారు. 2 బంగారు, 2 వెండి, 3 కాంస్య పతకాలు సాధించడం విశేషం. సోమవారం డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఒలింపిక్ సంఘం సభ్యుడు పి.విజయ్‌కుమార్ విజేతలను అభినందించారు. జశ్వంత్, గుర్రప్ప, ఫిరోజ్, ప్రకాష్‌సింగ్, రాజేశ్వరి, అలీం, సంతోష్‌కుమార్, భువన్‌లు పతకాలు సాధించడం హర్షణీయమని జిల్లా తైక్వాండో సంఘం కార్యదర్శి శోభన్‌బాబు తెలిపారు.

కేసీ కాల్వ.. చెత్తకుప్ప

● వ్యర్థాల డంపింగ్ ● పెరిగిన పిచ్చి మొక్కలు
● పట్టించుకోని అధికారులు

కర్నూలు(న్యూసిటీ): నగరం నడిబొడ్డున ప్రవహించే కేసీ కాలువ చెత్తా చెదారంతో నిండిపోయింది. పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా మారింది. వీటిని తొలగించాల్సిన అధికారులు అలసత్వం వహిస్తున్నారు. అశోక్‌నగర్, కప్పల్‌నగర్ వద్ద కాలువను శుభ్రం చేశారు. కానీ ధర్మపేట నుంచి జొహరాపురం వరకు వదిలేశారు. దీంతో స్థానికులు వేసిన చెత్తతో కాలువ దుర్గంధం వెదజల్లుతోంది. సుంకేలసు డ్యాంకు నీరు చేరితే అక్కడి నుంచి కేసీ కాలువకు నీరు విడుదల చేస్తారు. ప్రస్తుతం నీరు లేకపోవడంతో వ్యర్థాలు కుళ్లిపోయి కాలువలో పూడిక చేరింది. వీటిని తొలగించకపోతే నీరు కలుషితమై రోగాలు ప్రబలే ప్రమాదం ఉంది.

కాలనీల్లో వ్యర్థపదార్థాలన్ని కేసీలోకే...

సమీప కాలనీల్లోని వ్యర్థాలన్నీ కేసీ కాలువలో పడేస్తున్నారు. చెత్త సేకరణ, డంపర్ బిన్స్ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. నగర పాలక అధికారులు చెత్తకుండీలను ఏర్పాటు చేయడంతోపాటు కాలువలో చెత్త వేయకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. కాలువకు కంచె ఏర్పాటు చేయాలని నిపుణులు సూచించినా అధికారులు పట్టించుకోలేదు. అపరిశుభ్రత కారణంగా రాత్రిపూట క్రిమికీటకాలు, విషపురుగులు సమీపంలోని ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయి. అధికారులు స్పందించి వ్యర్థపదార్థాలు, పిచ్చిమొక్కలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.





కాలువలో చెత్త.. పెరిగిన పిచ్చి మొక్కలు..

మాస్టర్ ఆరేటర్ ఫైనల్స్‌లో సుమ

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం (ఎలక్ట్రానిక్స్) విద్యార్థిని ఎస్.సుమకు అరుదైన గౌరవం దక్కింది. అఖిల భారత స్థాయిలో నిర్వహించిన వక్తృత్వపు పోటీ (మాస్టర్ ఆరేటర్ చాంపియన్)లో సెమీ ఫైనల్ స్థాయిలో తలపడి ఫైనల్‌కు చేరుకుంది. ఈనెల 30వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన హోరాహోరీ పోటీలో 90 మందితో పోటీపడి తన వాక్పటిమతో అందరినీ అబ్బురపరిచింది. ఆగస్టు 13న హైదరాబాద్ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో చివరి పోటీ జరుగుతుంది.



విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న అధ్యాపకులు

ప్రమాద స్థలం పరిశీలన

కర్నూలు(రూరల్): తెలంగాణ పరిధిలో మానంపాడు వద్ద సోమవారం తెల్లవారుజామున బస్సు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఆర్టీసీ కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు పరిశీలించారు. అనంతపురం జిల్లా కదిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కదిరి నుంచి ఆదివారం అర్ధరాత్రి హైదరాబాద్‌కు బయలుదేరింది. కర్నూలు మీదుగా హైవేపై కర్నూలుజిల్లా సరిహద్దు దాటి మానపాడు వద్దకు వెళ్లగానే ముందున్న ఆయిల్ ట్యాంకర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనింది. ఈ ప్రమాదంలో 6 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం ఆంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన కడప ఈడీ రామారావు కర్నూలు -1 డిపో మేనేజర్ అజ్మతుల్లా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాద ఘటనకు గల కారణాలను ఈడీ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఈడీ రామారావు పరామర్శించారు.

ఉప ఎన్నిక బరిలో ఎమ్మార్పీఎస్

కర్నూలు(రూరల్): నంద్యాల ఉప ఎన్నికలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బరిలో నిలుస్తోంది. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నంద్యాల దళిత పేటకు చెందిన భూపనపాటి నరసింహులు మాదిగను అభ్యర్థిగా సోమవారం ప్రకటించినట్లు కర్నూలు నగర అధ్యక్షుడు పీఎల్ మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రకుల పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని, మాదిగలు 24 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు చేస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నారని ఆరోపించారు. అందువలనే నంద్యాల ఉప ఎన్నికల్లో మాదిగల ఓట్లు మాదిగలే వేసుకునేలా అభ్యర్థిని పోటీలోకి దించామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, సుదర్శనం, నూరి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఎల్ మధు

సీ క్యాంప్ రైతు బజార్

సోమవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	56
వంకాయ	24
బెండ	16
పచ్చిమిర్చి	42
కాకర	20
బీర	16
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	64
క్యాబేజీ	22
బీన్స్	44
దొండ	16
ఆలు	20
ఉల్లి	12
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	10
దోసకాయ	14
చిక్కుడు	18
బీట్‌రూట్	40
ముల్లంగి	34
సీమవంకాయ	30
మునగ(1)	2.50
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	36
క్యాప్సికం	48
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

'రిటర్న్ ఫైలింగ్‌పై భయం వద్దు'

కర్నూలు(న్యూసిటీ): ఆదాయపు పన్ను శాఖ సెక్షన్ 139(1) ప్రకారం ఆదాయపన్ను రిటర్న్ ఫైలింగ్ చేయడంపై డీలర్లు భయపడాల్సిన అవసరం లేదని ది కర్నూలు టాక్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, చార్టెడ్ అకౌంటెంట్ జి.బుచ్చన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం ప్రకారం రిటర్న్ ఫైలింగ్ ఆఖరుతేదీ జులై 31వ తేదీ అని తరువాత దానిని ఆగస్టు 5 వరకు పొడిగిస్తున్నట్లు డీలర్లకు సెల్‌ద్వారా సమాచారం వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు పన్ను చెల్లించనివారు, ప్రస్తుతం చెల్లించాలనుకునే వారు ఆగస్టు 5వ తేదీ లోగా చెల్లించవచ్చన్నారు.

మద్యం షాపు తొలగించాలని ధర్నా

కర్నూలు(న్యూసిటీ): గోనెగండ్ల గ్రామంలో మద్యం షాపును తొలగించాలని ఆ గ్రామ ప్రజలు, ఆవాజ్ నగర కార్యదర్శి ఇక్బాల్ ఉస్సేన్, ఐద్వా నాయకురాలు పి.నిర్మల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి ఎక్సైజ్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసి, ఆ తర్వాత ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం వద్దని ఎంత మొత్తుకున్నా ఆదాయం కోసం ప్రభుత్వం విచ్చలవిడిగా అనుమతులు ఇస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండీ షరీఫ్, సుభాన్, వలి, ఖలీల్, సత్తార్, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా

ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేయండి: వ్యకాసం

కల్లూరు: రైతుల ఖాతాలో వెంటనే పంటనష్ట పరిహారాన్ని జమ చేయాలని వ్యకాసం పాణ్యం డివిజన్ కార్యదర్శి కే.వెంకటరాముడు డిమాండ్ చేశారు. సోమవారం కౌలు రైతు సంఘం జిల్లా అద్యక్షుడు క్రిష్ణ అద్యక్షతన నిర్వహించిన మండల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015, 16లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించాలన్నారు. రెయిన్‌గన్స్ పేరుతో కోట్ల నిధుల దుర్వినియోగానికి ప్రభుత్వం పూనుకుం దన్నారు. గుండ్రేవుల, వేదవతి, సిద్ధేశ్వరం, అలుగు ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరందించాల న్నారు. ఈప్రాజెకుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. హంద్రీనీవాకు తూములు ఏర్పాటు చేసి ఆయకట్టు భూములకు నీరు విడుదల చేయాలన్నారు. అనంతరం సహాయ విస్తరణ అధికారి ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బొల్లవరం, దూపాడు, పర్ల, కొంగనపాడు, లక్ష్మీపురం రైతులు పాల్గొన్నారు.



మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఆందోళన



నియామక పత్రాలను అందజేస్తున్న సుబ్బరాయుడు

నగర కమిటీ ఎన్నిక

కర్నూలు(న్యూసిటీ): ఏపీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నగర కమిటీని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొంత సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎంచుకున్నారు. నగర అధ్యక్షురాలుగా పూలజాస్మిన్, గౌరవ అధ్యక్షురాలు ఆర్.ఇందిరాదేవి, ప్రధాన కార్యదర్శి జి.శాంతమ్మ, కోశాధికారి ఏ.సునిత, ఉపాధ్యక్షులు బి.శోభారాణి, డి.స్వర్ణలత, కార్యదర్శులు చంద్రకళ, అనసూయ, శాంతకుమారి, హవిళకు రాష్ట్ర అధ్యక్షుడు నియామక పత్రాలు అందజేశారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	109	36	250	171
బెంగళూరు	36	35	204	186
చెన్నై	0	59	67	34
విజయవాడ	0	0	261	155

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

కట్నం కోసం వేధిస్తున్నారు

● పోలీస్ ప్రజాదర్బార్‌కు ఫిర్యాదులు

కర్నూలు: తన కుమార్తెను అదనపు కట్నం కోసం అత్తింటివారు వేధిస్తున్నారని ప్యాపిలి మండలం కల్చలట్ల గ్రామానికి చెందిన గొల్ల క్రిష్ణ ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. గతంలో తన అల్లుడిపై వరకట్నం కేసు నమోదైందని, లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుని తిరిగి వేధిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురుకు న్యాయం చేయాలని వేడుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా దర్బారుకు పలు ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు.

● రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి తమ పొలంలో దౌర్జన్యంగా బోరు వేశాడని, తమపై దాడిచేసి గాయపరిచాడని, అతనిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డోన్ మండలం ధర్మవరం గ్రామానికి చెందిన వెంకట సుబ్బారెడ్డి, వరలక్ష్మి దంపతులు ఫిర్యాదు చేశారు.

● తండ్రి ఆస్తిలో తనకు వాటా ఇవ్వకుండా సోదరుడు ఇబ్బంది పెడుతున్నాడని రుద్రవరం మండల కేంద్రానికి చెందిన లక్ష్మయ్య ఫిర్యాదు చేశాడు.

● తన భర్త కొద్ది రోజుల క్రితం మృతి చెందాడని, తన భర్త పేరిట ఉన్న ఆస్తిని తన మామ కూతుళ్లకు రాసిచ్చారని, తనకున్న ఏకైక కూతురుకు ఎలాంటి జీవనాధారం లేకుండా చేశారని బండి ఆత్మకూరుకు చెందిన ఉప్పరి శారద ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేయాలని ఎస్పీకి విన్నవించింది.


ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేస్తున్న బాధితులు

● పెద్ద తుంబళం మండలం కొడికొట్ల గ్రామంలో ఉన్న తమ పొలంలో నరసింహులు, ఆయన కుమారులు దౌర్జన్యంగా పంట వేసుకుంటున్నారని, తమపై దాడికి ప్రయత్నిస్తున్నారని, రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆదోని పట్టణంలోని అవనిపేటకు చెందిన సరోజమ్మ ఫిర్యాదు చేసింది. ప్రజాదర్బార్, డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాలకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై విచారణ జరిపి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ గోపినాథ్ జెట్టీ తెలిపారు. ప్రజాదర్బార్‌లో అడిషనల్ ఎస్పీ షేక్షావలి పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

● ఐక్య వాల్మీకి పోరాట కమిటీ

కర్నూలు(ఎడ్యుకేషన్): వాల్మీకి ఫెడరేషన్ ద్వారా రుణాల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ఆన్‌లైన్ గడువును పొడిగించాలని ఐక్య వాల్మీకి పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు బుర్రా ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సంక్షేమ భవనం ఎదుట వాల్మీకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా అధ్యక్షుడు బుర్రా ఈశ్వరయ్య మాట్లాడుతూ వాల్మీకి(బోయ) ఫెడరేషన్‌కు రూ.1200 కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. బీసీ కార్పొరేషన్ కార్యాలయంఓ ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉద్యోగుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో: వాల్మీకి ఫెడరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వాల్మీకులందరికీ రుణాలు ఇవ్వాలని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంక్షేమ భవనం ఎదుట వీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాల దరఖాస్తు గడువును రెండు నెలలు పెంచాలన్నారు. వీఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య, విద్యార్థి విభాగం మహేంద్రబాబు పాల్గొన్నారు.


సంక్షేమ భవనం ఎదుట ధర్నా చేస్తున్న వాల్మీకులు

పరిశీలనకు అభ్యర్థుల పేర్లు

కర్నూలు(రాజ్‌విహార్): నంద్యాల ఉప ఎన్నికలో పోటీ చేసేందుకుగానూ కాంగ్రెస్ తరపున కొందరి పేర్లను పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డికి పంపినట్లు డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి సోమవారం తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, పార్టీ నాయకుల అభిప్రాయంతో మగ్బుల్ హుశ్శేన్, అబ్దుల్ ఖాదర్, మురళీకృష్ణ గుప్తా, ఓబులేసు, పుల్లయ్య, మోహన్ రావు, చిన్న వెంకటస్వామి, రియాజుల్లా పేర్లను పంపినట్లు తెలిపారు.

ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి: ఎస్పీ


పదవీ విరమణ పొందిన పోలీసులను సన్మానించిన జిల్లా ఎస్పీ

కర్నూలు: పోలీస్‌శాఖలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని, ఆరోగ్యంపై శ్రద్ధపెట్టి మిగిలిన జీవితం ప్రశాంతంగా కొనసాగించాలని ఎస్పీ గోపినాథ్ జెట్టీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన ఐదుగురిని ఎస్పీ ఘనంగా సత్కరించారు. కోర్టు మానిటరింగ్ (డీటీఆర్‌బీ) సీఐ సురేంద్రబాబు, నంద్యాల టూటౌన్ ఎస్ఐ మహమ్మద్ నూర్, బండి ఆత్మకూరు, డోన్ రూరల్ ఏఎస్ఐలు శేషారెడ్డి, ఇస్మాయిల్, జిల్లా పోలీస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ప్రభావతి పదవీ విరమణ పొందారు. వీరిని శాలువా, పూలమాలతో సత్కరించి సూట్‌కేసులను బహుమతులుగా అందజేశారు. భద్రతా చెక్కులు అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం పోలీసులు తమ కుటుంబాలతో సంతోషంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.షేక్షావలి, ఐ.వెంకటేశ్, హోంగార్డు కమాండెంట్ చంద్రమౌళి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సంఘం సభ్యులు సత్యం యాదవ్, రామక్రిష్ణ, రఘురాముడు, లలితమ్మ, పదవి విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి నెలా సివిల్ రైట్స్ డే: ఎస్పీ

కర్నూలు: ప్రతి నెలా చివరి రోజున గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని ఎస్పీ గోపినాథ్ జెట్టి ప్రభుత్వ అధికారులకు సూచించారు. ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీపీలు, సాంఘిక సంక్షేమ, దేవదాయశాఖ అధికారులు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫార్సుల మేరకు జీవో నెంబర్ 128 ప్రకారం ఎస్సీ, ఎస్టీలపై వేధింపులను నిరోధించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమస్యలను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించాలని జీవోలో నిర్దేశించారని తెలిపారు. సర్పంచ్, ఉప సర్పంచ్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మత పెద్దలు ఈ గ్రామ సభలలో పాల్గొనాలని ఎస్పీ కోరారు. ప్రతి నెలా 30న ఖచ్చితంగా సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని, అంటరానితనం నిర్మూలించడానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా కార్యాచరణ ప్రణాళికను సంబంధిత అధికారులకు ఎస్పీ పంపించారు. జూన్ నెల చివరలో సమావేశాలు నిర్వహించిన గ్రామాల జాబితాను ప్రకటించారు.

● ఆదోని సబ్ డివిజన్: మునసపల్లి, నగరకన్వి, మంత్రాలయం, మాధవరం, ధనాపురం, చిర్తనకల, నందవరం, జలమంచి, కడివెళ్ల

● ఆత్మకూరు సబ్‌డివిజన్: పగిడ్యాల, నందికొట్కూరు, మిడుతూరు, ఆత్మకూరు, పాములపాడు, సున్నిపెంట

● ఆళ్లగడ్డ సబ్ డివిజన్: రామలక్ష్మి కొట్టాల, చాగలమర్రి, గోవిందపల్లె, రుద్రవరం, దీబగుంట్ల, చాగరాజువేముల, రేవనూరు, పేరుసోముల

● కర్నూలు సబ్ డివిజన్: కర్నూలు టూటౌన్, పోలకల్, గూడూరు, వర్కూరు గ్రామాలలో సివిల్ రైట్స్ డే ప్రోగ్రామ్ నిర్వహించారు.

అధ్యాపకుడికి వీడ్కోలు

కర్నూలు(కల్చరల్): ఉద్యోగులకు పదవీ విరమణ సహజమేనని, ఉద్యోగ జీవితంలో పని చేసిన సేవలే పదవీ విరమణ అనంతరం సంతృప్తినిస్తాయని ప్రభుత్వ శారద సంగీత కళాశాల ప్రిన్సిపాల్ గోపవరం రామచంద్రన్ అన్నారు. ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ప్రభుత్వ సంగీత కళాశాలలో వీణ అధ్యాపకుడు పీబీపీ శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. శ్రీనివాస్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇతర ఉద్యోగులకు, సంగీత బోధకులకు ఎంతో వ్యత్యాసం ఉంటుందని అన్నారు. 20 ఏళ్లుగా సంగీత శిక్షణ ఇచ్చి వేలాది మంది సంగీత కళాకారులను తయారు చేసిన ఘనత శ్రీనివాస్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమణయ్య, ప్రదీప్, రాంప్రసాద్‌తో పాటు ప్రస్తుత, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది.


శ్రీనివాస్ దంపతులను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్

'ఉరుకుంద ఆలయంలో మౌలిక వసతులు కల్పించాలి'

కర్నూలు(సీ.క్యాంప్): జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరణ్ణ స్వామి దేవాలయ ప్రాంగణంలో మౌలిక వసతులు కల్పించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నగరంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో అధికారులను కలిసి దేవాలయ ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ భక్తులకు కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, తాగునీటి సమస్య తీర్చడంలో దేవాదాయశాఖ అధికారులు పూర్తి స్థాయిలో విఫలమయ్యారని విమర్శించారు.


వినతి పత్రం ఇస్తున్న రంగస్వామి

ఘనంగా భవన నిర్మాణ సంఘం మహాసభ

కర్నూలు(న్యూసిటీ): ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం నగర శాఖ 5వ మహా సభలను సోమవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు నల్లన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్మికులకు ఎనలేని సేవలు చేసి మృతి చెందిన సుంకన్నకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నరహిమాన్ నగర నూతన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా పి.రామకృష్ణారెడ్డి, అధ్యక్షుడిగా నల్లన్న, ఉపాధ్యక్షులు మునిస్వామి, ఆనంద్, మహమ్మద్ ఉశేన్, ఇర్మేయా, నగర కార్యదర్శిగా బి.నరసింహులు, సహాయ కార్యదర్శులు రహిమాన్, కోశాధికారిగా దస్తగిరిని ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి మునెప్ప

ఆంధ్రజ్యోతి
12
కర్నూలు సిటీ
కర్నూలు ● మంగళవారం 1 ఆగస్టు 2017

ఎంత మోసం

● తక్కువ తూకాలు.. ఎక్కువ కొలతలు
● నష్టపోతున్న వినియోగదారులు
● తనిఖీలు చేయని అధికారులు





కర్నూలు(సి.క్యాంప్): జిల్లాలో తూనికలు కొలతల శాఖలో సిబ్బంది లేక పోవడంతో వ్యాపారులు తూకాల్లో, కొలతల్లో మోసాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఐదుగురు పరిశీలకులు, నగరానికి ఇద్దరు పరిశీలకులు ఉండాలి. కానీ అసిస్టెంట్ కంట్రోలర్ కలెక్టరేట్ సమీక్ష సమావేశాలకు హాజరవుతుండగా, మరో వైపు కార్యాలయ నిర్వహణ భారం ఏసీ చూస్తున్నారు. ఈ ఇద్దరే ఈ శాఖలో ఉద్యోగులు. పెట్రోలు బంకులు, బంగారు, వస్త్రదుకాణాలు, మాల్స్, సూపర్‌మార్కెట్లు.. ఇలా ప్రతి వ్యాపారంలో తూనికలు, కొలతల్లో జరిగే మోసాలను అరికట్టాల్సిన బాధ్యత ఈ శాఖ మీద ఉంది. అయితే సిబ్బంది లేక పోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన పెనాల్టీ రుసుము రావడం లేదు. పైగా ఓ ఉద్యోగి జిల్లా అంతటా తానే పర్య టిస్తూ వ్యాపారుల దగ్గర ముడుపులు అందుకుంటు న్నట్లు సమాచారం. తనకు అందు బాటులో ఉండే వారిని జిల్లా ప్రధాన కార్యాలయానికి పిలిపించు కొని తనకు రావాల్సిన వాటానేగాక లేని అధికారులు వాటా కూడా తనకే ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నాడని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాడని వ్యాపారులు వాపోతు న్నారు. గతంలో పనిచేసిన ఇద్దరు జిల్లా పరిశీలకు లలో ఒకరిని అవినీతి ఆరోపణలతో తొలగించారు. మరొకరికి పదోన్నతి లభించింది. దీంతో తూనికలు, కొలతల అక్రమాలపై జిల్లాలో ఒక్క పరిశీలకుడు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో నగరంలోని కార్యాలయ సిబ్బందికి పరిశీలకుల బాధ్యతను అప్పజెప్పాల్సి వచ్చింది. జిల్లా ఉన్నతాధికారి విన్న పంతో అనంతపురం జిల్లాకు చెందిన ఓ అధికా రికి జిల్లా పరిశీలకులుగా బాధ్యతలు అప్పజె ప్పారు. ఏది ఏమైనా తూనికలు కొలతల శాఖలో అధికారులు సిబ్బంది కొరత ఉండటంతో అవినీతికి పాల్పడే వ్యాపారుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పటికే ఉన్న కొందరిపై అదనపు పనిభారం పడింది. వీరు కూడా దీర్ఘకాలిక సెలవు పెట్టే అవకాశం ఉంది. అత్యంత కీలకమైన శాఖలో సిబ్బంది కొరతను తీర్చి మోసాల నుంచి వినియోగదారులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

వృద్ధులకు ఉచిత న్యాయం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఎంఏ సోమశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్

కర్నూలు (కల్చరల్): వృద్ధులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని, వృద్ధులకు ప్రభుత్వం కల్పించిన వసతులు, సౌకర్యా లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక బళ్లారి చౌరస్తా సమీపంలోని గీతా నగర్‌లో ఉన్న మదర్ థెరిస్సా వృద్ధుల ఆశ్ర మాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆశ్రమం లోని వృద్ధులను పలుకరించి వారికి కల్పి స్తున్న వసతులు, సౌకర్యాలను అడిగి తెలు సుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వృద్ధులను ఉదే శించి ఆయన మాట్లాడుతూ నిరాదరణకు గురైన వృద్ధులు వారి సంతతి ద్వారా భర ణం పొందేందుకు ఆర్డీవోను సంప్రదించి అర్జీ ఇస్తే రూ.10వేలు వరకు భరణం పొందే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం కర్నూలులో నిరాశ్రయ వసతి గృహాలను రైల్వే స్టేషన్ సమీపంలో, అశోక్‌నగర్‌లో ఏర్పాటు చేసిందని చెప్పారు. ఏ ఆధారం లేని వృద్ధులు వాటిని కూడా ఉపయోగించు కోవాలని సూచించారు. వృద్ధులకు రైల్వే, బస్సు ప్రయాణాల్లో 50 శాతం రాయితీ ఉందని అన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వృద్ధులకు కంటి పరీక్షలు ఉచితంగా చేయి స్తున్నామని అన్నారు. అలాగే వృద్ధులకు చేతి కర్రలు, పాదరక్షలు కూడా సీనియర్ సిటి జన్స్ డైరెక్టర్‌తో మాట్లాడి ఇప్పించేలా చూ స్తామని అన్నారు. వృద్ధులు న్యాయ సాయం కొరకు వస్తే వారికి ఉచి తంగా న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి. వెంక టేశ్వర్లు, ఎం.రామాంజినేయులు, కె. రాంపు ల్లయ్య, ఎస్. వరలక్ష్మి, నిత్యజీవ రాజు, పారా లీగల్ వాలంటీర్ అయ్యన్న పాల్గొన్నారు.

‘ప్రకృతి వ్యవసాయం ఉద్యమంలా సాగాలి’

కర్నూలు(అగ్రికల్చర్): ప్రకృతి సేద్యం అమలు ఉద్యమంలా సాగా లని రైతులకు అవగాహన కల్పించాలని తద్వారా వారిని కష్టాల కడలి నుంచి గట్టెక్కించాలని ప్రకృతి వ్యవసాయం స్టేట్ కోఆర్డినేటర్ విజయ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం అమలును పరిశీలించేందుకు విజయకుమార్ సోమవారం జిల్లాలోని ఓర్వకల్లు, మార్కాపురం ఉయ్యాలవాడ గ్రామాలను పర్యటించారు. ప్రకృతి వ్యవ సాయం అమలు చేస్తున్న రైతులతో మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. ఐక్యరాజ్య సమితి కి చెందిన పర్యావరణ కాలుష్య నియంత్రణ సంస్థకు చెందిన అధికారి సత్యాత్రిపాఠి కూడా విజయ్‌కు మార్‌తో వచ్చారు. ప్రకృతి సేద్యం అమలు చేస్తూ పర్యావరణ రక్షణకు పాటుపడుతున్న రైతులను పరిశీలించి ప్రశంసించారు. ప్రకృతి వ్యవ సాయం చేసి ఉత్పత్తి చేసిన పంట ఉత్పత్తులకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ఈ విధానంలో పంటలను సాగు చేస్తే పంట ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి వివిధ సంస్థల ప్రతిని ధులు ఇక్కడికి వచ్చి మార్కెటింగ్ సౌకర్యం కూడా వారే కల్పించి దిగు మతి చేసుకుంటారని ఆ అధికారి తెలిపారు. నాణ్యమైన సహజసిద్ధ మైన పంట ఉత్పత్తులకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉంటున్నారు. అనంతరం కర్నూలు స్టేట్ గెస్ట్‌హౌస్‌లో ప్రకృతి వ్యవ సాయం సీఆర్‌పీలు, డీఆర్‌డీఏ ప్రతినిధులతో కోఆర్డినేటర్ విజయకు మార్ సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేం దుకు లక్ష్యాలను నిర్దేశించారు.

యార్డు నిండా వాముపొట్టు

కర్నూలు(అగ్రికల్చర్): యార్డులో ఎక్కడ పడితే అక్కడ వాము వ్యాపారులు వాము పొట్టు సంచులను నిల్వ చేయడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఒక్క రూపాయి కూడా సెస్సు చెల్లించకున్నా ఎక్కడ పడితే అక్కడ ఉల్లి పొట్టుబస్తాలను నిల్వ చేస్తు న్నారు. కూలీల చేత పొట్టు నుంచి వామును వేరు చేయిస్తూ హోల్ సేల్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. కూరగాయల మార్కెట్‌లో వేరుశ నగ, తదితర పంట ఉత్పత్తులు విక్రయించే ప్లాట్‌ఫారాల వద్ద వేలకొద్ది వాము పొట్టు బస్తాలు దర్శనమిస్తున్నాయి.

వచ్చే నెలలో ఉల్లిగడ్డలను రైతులు భారీగా మార్కెట్‌కు తీసుకొచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం వర్షాలకు పొట్టుబస్తాలు చినిగి, తడిసిపోయాయి. పశువులు, పందులు వాము పొట్టు సంచుల వద్ద సంచరించడం వల్ల రైతులు దుర్వాసన భరించలేకపోతున్నారు. యార్డు నిండా వాము పొట్టు బస్తాలే ఉంటే మేము ఉల్లిగడ్డల్ని ఎక్కడ ఉంచాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. పొట్టు వ్యాపారుల చేత వెంటనే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు మార్కెట్ యార్డు అధికారులను కోరుతున్నారు.

నగరంలో నేడు విద్యుత్‌కోత

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలో వివిధ విద్యుత్ లైన్ల మార్పు నిమిత్తం వివిధ ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ కోత ఉంటుందని డీఈఈ తిరుపతిరావు, ఏడీఈ ప్రసాద్‌లు సోమ వారం తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్‌ఎస్ రోడ్డు, ఎస్‌వి కాంప్లెక్స్, గిప్సన్ కాలనీ, మున్సిపల్ ఆఫీసు, ఎన్‌ఆర్‌పేట, సంకల్‌బాగ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వారు పేర్కొన్నారు.

ఒలింపియాడ్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

కర్నూలు(ఎడ్యుకేషన్): సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సైన్స్ అండ్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఆదర్శ విద్యామందిర్ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.రమామాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తర గతికి చెందిన లాలుప్రసాద్‌కు రాష్ట్రస్థాయిలో నాల్గవ స్థానం, 8వ తరగతి విద్యార్థినీ ఎం.నీరజ అమూల్యకు జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నట్లు తెలి పారు. సైన్స్ అండ్ గణితం ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను విద్యాసం స్థల అధినేత తిమ్మయ్య అభినందించారు.

ర్యాగింగ్ జోలికి వెళ్లొద్దు: డీఎస్పీ

కర్నూలు(ఎడ్యుకేషన్): విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లి బం గారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డీఎస్పీ డీవీ రమణ మూర్తి తెలిపారు. సోమవారం సాయంత్రం చిన్నటేకూరు వద్ద ఉన్న బృందావన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉల్లిందకొండ ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో యాంటీ-ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ జూనియర్స్, సీనియర్స్ అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉం డాలన్నారు. ర్యాగింగ్ అనాగరిక చర్య అన్నారు. విద్యార్థులు ఫేస్ బుక్, వాట్సాప్ పరిచయాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలిసి తెలియని వయస్సులో కలిగే ఆకర్షణ పట్ల విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఎవరినీ నమ్మి కొత్త ప్రదేశాలకు, నిర్జన ప్రదేశా లకు వెళ్లరాదన్నారు. మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని, వారి ఆశలను అడియాశలు చేయరాద న్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా వేసి ఉండాలన్నారు. ఈ సమావేశంలో కర్నూలు రూరల్ సిఐ నాగరాజయాదవ్, ఉల్లిందకొండ ఎస్సై వెంకటేశ్వరరావు, కళాశాల డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి.గిరీష్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ఎన్.రమేష్‌రెడ్డి, ఎన్.నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా హెడ్‌కానిస్టేబుల్‌కు ఎస్పీ అభినందన



హెడ్ కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఎస్పీ, పలీసు సిబ్బంది

కర్నూలు: మలేషియా ఇంటర్నేషనల్ ఓపెన్ 31వ మాస్టర్స్ అథ్లె టిక్స్ చాంపియన్‌షిప్‌లో 2 వెండి పతకాలు సాధించిన మహిళా హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీదేవిని జిల్లా ఎస్పీ గోపీనాథ్ జెట్టి అభినందిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భార తదేశం నుంచి ప్రాతినిధ్యం వహించి వెండి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. సహాయ సహకారాలు అందించి ప్రోత్సహి స్తున్న పోలీస్‌శాఖకు అభినందించారు. అనంతరం పోలీస్ కార్యా లయంలోని వ్యాస్ ఆడిటోరియంలో లక్ష్మీదేవిని సన్మానించారు. జూలై 21 నుంచి జూలై 25 వరకు మలేషియాలోని కుచింగ్ దగ్గర సరవక్ స్టేడియంలో జరిగిన 31వ మలేషియా ఇంటర్నేషనల్ ఓపెన్ మాస్ట ర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారతదేశం నుండి లక్ష్మీదేవి ప్రాతి నిధ్యం వహించి షాట్‌పుట్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో ఈవెంట్‌లలో పాల్గొని షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో 2 వెండి పతకాలు సాధించింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు షేక్షావలి, ఐ.వెంకటేశ్, హోంగార్డు కమాండెంట్ చంద్రమౌళి, ఆర్ఐ రంగముని, పోలీస్ సంఘం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, సంఘం సభ్యులు సత్యం యా దవ్, రఘురాముడు, లలితమ్మ పాల్గొన్నారు.

చుక్కల భూములపై నివేదికలు సిద్ధం చేయండి: తహసీల్దార్

గూడూరు: మండలంలోని చుక్కల భూములపై నివేదికలు సిద్ధం చేయాలని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ వీఆర్వోలను ఆదేశించారు. సోమవారం గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కల భూములకు సంబంధించి భూములను సాగు చేసుకునే రైతులు తమ వివరాలను వీఆర్వోలకు సమర్పించాలన్నారు. వాటిని విచారించి ఆన్‌లైన్‌లో ఎక్కించే కార్యక్రమం చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఐ రామలక్ష్మి, వీఆర్వోలు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్యను పరిష్కరించండి'


కమిషనర్‌కు సమస్యను విన్నవిస్తున్న కాలనీవాసులు

గూడూరు: గూడూరు నగర పంచాయతీ పరిధిలో ఉన్న పడమర బీసీ కాలనీలో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కమిషనర్ నయామ్ అహమ్మద్‌కు విన్నవించారు. సోమవారం పడమర బీసీ కాలనీకి చెందిన మహిళలు పెద్దఎత్తున నగర పంచాయతీ కార్యాలయానికి చేరుకొని తాగునీటి సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. చాలా రోజులుగా తాగునీరు సరఫరా లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం కాలనీల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, లేదంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ నయామ్ అహమ్మద్ కాలనీలో పర్యటించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

'ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించండి'


మాట్లాడుతున్న డాక్టర్ ప్రకాశం

కోడుమూరు: 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మిజిల్స్ రూబెల్లా(ఎంఆర్) నివారణకు వ్యాక్సిన్ వేయించాలని మెడికల్ ఆఫీసర్ ప్రకాశం అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి అన్ని హెల్త్ సెంటర్లలో టీకాను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రాణాంతక వ్యాధి తట్టు. దీని వలన న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపు వ్యాధులు కూడా సంక్రమిస్తాయి. దగ్గడం, తుమ్మడం ద్వారా ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుందన్నారు. గర్భంతో ఉన్న మహిళకు రుబెల్లా వ్యాధి సోకితే పుట్టబోయే బిడ్డకు కంటి, వినికిడి లోపం, మెదడు, గుండె సంబంధిత సమస్యలు కలుగుతాయన్నారు.

కోడుమూరు(రూరల్): మండలంలోని ప్రతి పాఠశాలల ఉపాధ్యాయులు చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఎంఈవో అనంతయ్య తెలిపారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలు ఉన్న చిన్నారులకు ఈ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. ఆగస్టు 1, 3, 4, 7, 8, 10, 11, 17 తేదీల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, గురుకుల, కస్తూర్బా పాఠశాలల్లో తప్పనిసరిగా పనిచేసి విద్యార్థులకు వ్యాక్సిన్ వేయించాలన్నారు.

సి.బెళగల్: తట్టు నివారణపై మండలంలోని పోలకల్, సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు శివకుమార్‌గౌడ్, పద్మావతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడారు.

కల్లూరు: 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వారికి మిజిల్స్ రుబెల్లా నివారణకు వ్యాక్సిన్ తప్పక వేయించాలని కల్లూరు మెడికల్ ఆఫీసర్ కరుణ పేర్కొన్నారు. సోమవారం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కల్లూరు కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్, శ్రీనివాసమూర్తి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే గ్రామాభివృద్ధి సాధ్యం'


మాట్లాడుతున్న బజారన్న

ఓర్వకల్లు: సీఎం చంద్రబాబుతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగు యువత పాణ్యం డివిజన్ అధ్యక్షుడు రెడ్డిపోగు బజారన్న అన్నారు. సోమవారం మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాజకీయాలకు అతీతంగా పనులు చేస్తున్నారని అన్నారు. వైసీపీలో ఉంటూ టీడీపీలో చేరిన వారికి కూడా మంత్రి పదవులు, చైర్మన్ పదవి ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారన్నారు. కార్యక్రమంలో అంజి, కేశన్న, మధు, రాము, వెంకటస్వామి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

'ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్, హాజరైన రైతులు

ఓర్వకల్లు: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ సలహాదారుడు విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఓర్వకల్లులోని పొదుపులక్ష్మి శిక్షణ భవనంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేసే రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో పంటలు సాగు చేస్తే వర్షాలు లేకపోయినా తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. మండలంలో పది గ్రామాల్లో 2వేల మంది రైతులు ప్రకృతి వ్యవసాయంతో పంటలు సాగు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి అధిక దిగుబడులు పొందాలన్నారు. రసాయనిక ఎరువులు వాడకుండా ప్రకృతి సేద్యంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ ఉమామహేశ్వరమ్మ, నంది కొట్కూరు ఏడీఏ వీరారెడ్డి, బీపీఎం సంధ్య, ఏవో మధుమతి, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష

కర్నూలు(రూరల్): కర్నూలు మండల అభివృద్ధి అధికారి నాగశివలీల సోమవారం తన కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్డు, జియో ట్యాగింగ్, గ్రామాల్లో మురికి కాలువలు రికార్డు నమోదు వంటి పురోగతిపై చర్చించారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె కార్యదర్శులను ఆదేశించారు. మురికి కాలువ నమోదు కార్యక్రమం ఆరు గ్రామాల్లో పూర్తయిందని ఈవోఆర్డీ రఘునాథ్ తెలిపారు.

విద్యార్థులకు గుడ్లు పంపిణీ: ఎంఈవో

ఓర్వకల్లు: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకానికి అందించే కోడిగుడ్లు మంగళవారం నుంచి ప్రభుత్వమే ఒక్కొక్క విద్యార్థికి మూడు గుడ్ల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు ఎంఈవో ఫైజున్నిసాబేగం సోమవారం తెలిపారు. ఆయా పాఠశాలల వంట నిర్వాహకులు విద్యార్థుల సంఖ్యను ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని ఆ మేరకు గుడ్లు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులను దోపిడీ చేస్తున్న బీమా సంస్థలు: మాదేష్

కల్లూరు: బ్యాంకులు, బీమా సంస్థలు క్రాప్ ఇన్సూరెన్స్ పేరుతో రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నాయని నాయకల్లు టీడీపీ నాయకుడు మాదేష్ ఆరోపించారు. సోమవారం తహసీల్దార్ వై.నరేంద్రనాథ్‌రెడ్డికి మాదేష్ ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని పసులూరు, నాయకల్లు, చెట్లమల్లాపురం, బొల్లవరం, కొంగనపాడు, ఉల్లిందకొండ, యాపర్లపాడు, ఎర్రకత్వ, రేమడూరు గ్రామ రైతులు ఉల్లిందకొండ విజయబ్యాంక్‌లో 2016 క్రాప్ లోను రెన్యూవల్ సమయంలో ఇన్సూరెన్స్ డబ్బు మినహాయించి లోను ఇచ్చారన్నారు. వరుసగా మూడు సంవత్సరాలు మండలం కరువుకు గురైన క్రాప్ ఇన్సూరెన్స్ రైతులకు అందలేదని తహసీల్దార్‌కు వివరించారు.

'నియోజకవర్గానికి 500 గృహాలు మంజూరు'


మాట్లాడుతున్న దండు సుందర్‌రాజు

గూడూరు: కోడుమూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే కోటా కింద 500 గృహాలు మంజూరైనట్లు టీడీపీ నాయకుడు దండు సుందర్‌రాజు తెలిపారు. సోమవారం గూడూరు పట్టణంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద నియోజకవర్గానికి 500 గృహాలు మంజూరైనట్లు సీఎం పేషీ నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు, కోడుమూరు, సి.బెళగల్, కర్నూలు రూరల్ పరిధిలో అర్హులైన లబ్ధిదారులందరికీ గృహాలు కేటాయిస్తామన్నారు. ఈ సమావేశంలో కె.నాగలాపురం ఎంపీటీసీ సభ్యుడు బజారి, కో- ఆప్షన్ సభ్యుడు డాబా దస్తగిరి, జులకల్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్థలాలు ఎక్కడున్నాయో చూపించాలి

• అల్లినగరం లబ్ధిదారుల వినతి


ఇళ్ల పట్టాలు చూపుతున్న లబ్ధిదారులు

కోడుమూరు(రూరల్): తమకు 2003లో పట్టాలు ఇచ్చారని, అయితే ఆ స్థలాలు ఎక్కడ ఉన్నాయో చూపించాలని అల్లినగరం లబ్ధిదారులు కోరారు. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడానికి సోమవారం కార్యాలయానికి వచ్చారు. అయితే మీ కోసం కార్యక్రమం రద్దుకావడం, తహసీల్దార్ రామకృష్ణ నంద్యాల ఎలక్షన్ డ్యూటీలో ఉండటంతో లబ్ధిదారులు డిప్యూటీ తహసీల్దార్ గిరికుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. సర్వే నెంబరు 589లో దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 160 మందికి పట్టాలు ఇచ్చారని, అయితే అప్పుడు ప్రభుత్వం మారడంతో ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదని వాపోయారు. అయితే మళ్లీ అప్పటి ప్రభుత్వమే అధికారంలోకి వచ్చిందని, తమకు పట్టాలు ఇచ్చిన స్థలాలు చూపించాలని వారు కోరారు.

ల్యాబ్ టెక్నీషియన్‌కు సన్మానం

కర్నూలు(హాస్పిటల్): కల్లూరు పీహెచ్‌సీలో పదవీ విరమణ పొందిన ల్యాబ్ టెక్నీషియన్ పి.రూపదాస్‌ను ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సోమవారం మధ్యాహ్నం రాజ్‌విహార్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూపదాసు దంపతులను కల్లూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కరుణ సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రూపదాస్ డోన్, ఆదోని, గోనెగండ్ల, కర్నూలు, కల్లూరులో సేవలు అందించారని తెలిపారు. ఏపీఎన్జీవో నగర అధ్యక్షుడు సి.లక్ష్మన్న జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.నర్సప్ప, రవిప్రకాష్ పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

సి.బెళగల్: మండల కేంద్రమైన సి.బెళగల్‌లో ఉన్న రాజరాజేశ్వరి ఆలయంలో వర్షం కోసం గ్రామస్థులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి 1,116 బిందెలతో నీరు పోశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల దృష్ట్యా చెక్‌పోస్టు ఏర్పాటు

మంత్రాలయం రూరల్ : మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలోని ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు సోమవారం చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జరిగే ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని పై అధికారుల ఆదేశాల మేరకు ఈ చెక్‌పోస్టును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జనార్ధన్‌స్వామి, పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో అన్నీ సమస్యలే

- కోసిగి, కల్లుదేవకుంట పాఠశాలల్లో తాగునీటి సమస్య
- నాసిరకమైన భోజనం

ప్రభుత్వ పాఠశాలలపై అధికారులు శీతకన్ను వేశారు. తాగునీటి సమస్యతో విద్యార్థులు అల్లాడుతున్నా పట్టించుకోవటం లేదు. కోసిగి జడ్పీ పాఠశాలలో ఒకే కొళాయి వద్ద దాదాపు వెయ్యిమందికిపైగా విద్యార్థులు దాహం తీర్చుకోవలసి వస్తోంది. కల్లుదేవకుంట ఎంపీయూపీ పాఠశాలలోనూ అదే దుస్థితి. నిర్వాహకులు నాసిరకమైన భోజనాన్ని అందిస్తున్నారు.


కోసిగి : ఎండలో విద్యార్థుల అవస్థలు

కోసిగి/మంత్రాలయం: కోసిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1250మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో దాదాపు 750మందికి పైగా విద్యార్థులు పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం తింటున్నారు. మిగతా వారు ఇంటి నుంచి తెచ్చుకొని భోజనం చేస్తున్నారు. పాఠశాలలో తాగునీటి సమస్య వేధిస్తోంది. ఉన్న ఒకే కొళాయి వద్ద నిత్యం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బయటి కొళాయిలు, హోటళ్లకు వెళ్లి దాహం తీర్చుకుంటు న్నారు. విద్యార్థులు కూర్చుని భోజనం చేసేందుకు అవసరమైన షెడ్డు లేకపోవడంతో చెట్ల కింద వరండాలోను, గోడనీడ దుమ్ము దూళీ మధ్య భోజనం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఆరు నెలలుగా మధ్యాహ్నా భోజనం బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారు.

మంత్రాలయం మండలంలో

కల్లుదేవకుంట గ్రామంలోని ఎంపీయుపీ పాఠశాలలో వంటగది లేకపోవడంతో నిర్వాహకులు మధ్యాహ్న భోజనాన్ని అరుబయటే చేయాల్సిన పరిస్థితి. నిర్వాహకులు ఏ మాత్రం మెనూ పాటించడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రోజూ ఒకే రకమైన వంట వడ్డిస్తున్నట్లుగా సమాచారం. విద్యార్థులకు తాగునీటి సమస్య ఉంది. పాఠశాలకు పంచాయతీ కొళాయి ఉండటంతో కేవలం ఉదయం మాత్రమే నీళ్లు వస్తున్నాయి. దీంతో భోజనం చేసిన తరువాత విద్యార్థులు నీటి కోసం బయటకు వెళ్లాల్సిన దుస్థితి. ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఇంటి నుంచి బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో భోజన సమయంలో బయట నుంచి పందులు, పశువులు పాఠశాల అవరణంలో సంచరిస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యలు తీర్చాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం..


చైర్మన్ చెన్నబసప్పకు విరాళం అందిస్తున్న భక్తులు

కౌతాళం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుందలో వెలసిన ఈరన్న ఆలయ అభివృద్ధికి, అన్నదానానికి శ్రావణమాసం రెండో సోమవారం భక్తులు విరాళాలు ఇచ్చారు. కోడుమూరు మండలం ముడమలగుత్తి గ్రామానికి చెందిన రంగస్వామి అన్నదానానికి రూ. 1.21లక్షలను, సి.బెళగల్‌కు చెందిన మంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.37,620లను విరాళంగా పాలక మండలి చైర్మన్ చెన్నబసప్పకు అందజేశారు. కర్నూలుకు చెందిన రాఘవరెడ్డి 491గ్రాముల వెండిని, పత్తికొండకు చెందిన హారికృష్ణ 240 గ్రాముల వెండి బిస్కెట్లను విరాళంగా అందజేశారు. దాతలను సత్కరించి స్వామి ప్రసాదాన్ని అందించారు. ఈవో మల్లికార్జున ప్రసాద్, పర్యవేక్షకులు వెంకటేశ్వరావుపాల్గొన్నారు.

'వీఆర్వో మునెప్పపై చర్యలు తీసుకోవాలి'


ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మంత్రాలయం: అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వీఆర్వో మునెప్పపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నా వీఆర్వో మునెప్ప రైతులను డబ్బుల కోసం వేధిస్తున్నాడని ఆరోపించారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మునెప్పపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రాముడు, లక్ష్మయ్య, మల్లికార్జున, బడేసాబ్, తిమ్మప్ప పాల్గొన్నారు.

వర్షం కోసం ప్రత్యేక పూజలు..


ఊరేగింపుగా బయల్దేరుతున్న గ్రామస్థులు

మంత్రాలయం రూరల్: మండలంలోని చెట్నపల్లి గ్రామంలో వర్షం కోసం సోమవారం పూజలను నిర్వహించారు. గ్రామం నుంచి తుంగభద్ర నదికి వెళ్లి స్నానాలు అచరించి అక్కడి నుంచి తుంగా జలాన్ని తీసుకోచి దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలోని బసవేశ్వరస్వామి దేవాలయానికి పూర్ణకుంభంను మంగళవాయిద్యాల నడుమ తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మాధవరంలో సప్త భజన ఏర్పాటు చేశారు.

'ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది'


ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

మంత్రాలయం: ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని హెచ్‌ఎం అన్నారు. పాఠశాలలో ఐదేళ్లుగా సోషల్ టీచర్‌గా పనిచేస్తూ సోమవారం పదవీ విరమణ పొందిన యశోదమ్మను ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్‌ఎం రాఘన్న మాట్లాడుతూ విద్యార్థులకు చక్కగా బోధించే అవకాశం ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు. శ్రీనాథ్‌రెడ్డి, రాజారామ్మోహన్, సత్యన్న, మహేష్, అరుణ్ పాల్గొన్నారు.

● భళా చిన్న స్వామి

నాలుగు కి.మీపైగా 50కేజీల ఎరువు సంచితో నడక


ఎరువుల సంచితో చిన్నస్వామి

కౌతాళం: కౌతాళానికి చెందిన చిన్న స్వామి 50కేజీల ఎరువుల సంచిని దించకుండా నాలుగు కిలోమీటర్లకు పైగా నడిచి భళా అనిపించు కున్నాడు. స్థానిక బసవన్న గుడి నుంచి ఎరువుల సంచిని మోస్తూ బయల్దేరిన చిన్న స్వామి ఎక్కడా అగకుండా, సంచిని దించ ండా రౌడూరులోని బసవన్న గుడి దగ్గర సంచిని దించి మొక్కుబడిని తీర్చుకున్నాడు. దీంతో ఆయన్ను పలువురు అభినందించారు. ఆలయంలో పంచాయతీ సర్పంచ్ అవతారం, ఎస్సీ కాలనీ పెద్దలు శాలువ, పూలమా లలతో సత్కరించారు.

పోటెత్తిన ఉరుకుంద భక్తులు


బారులు తీరిన వాహనాలు

కోసిగి: శ్రావణ మాసం రెండో సోమవారం కోసిగి ఉరుకుంద భక్తులతో కిటకిట లాడింది. స్థానిక రంగప్ప కొండ నుంచి రైల్వే గేటు వరకు వాహలు వం దల సంఖ్యలో బారులు తీరాయి. ట్రాఫిక్ అంతరాయం కలుగ కుండా కళాశాల విద్యార్థులను, వలంటీర్లను ఏర్పాటు చేశారు. శ్రావణమాసమంతా పర్యవేక్షిస్తామని అధికారులు తెలిపారు.

సారా స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్


సారా విక్రేతను చూపుతున్న పోలీసులు

పెద్దకడుబూరు: మండల పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన బోయ నరసింహులు నుంచి పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివాంజిల్ సోమవారం విలేఖర్లకు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు మేరకు.. నరసింహులు సారా విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో గ్రామంలో తనిఖీలు చేపట్టామన్నారు.నాటుసారాను, ముద్దాయిని ఎక్సైజ్ సిబ్బందికి అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీఎస్ వద్ద పూడికతీత పనులు

కోసిగి రూరల్: మండలంలోని అగసనూరు రాజోలిబండ మళ్లింపు పథకంవద్ద పూడికతీత పనులు జరుగుతున్నాయి. అయితే కర్నూలు జిల్లా సీఈ, తెలంగాణ, కర్ణాటక సీఈలు సమావేశమైన అనంతరం ఈ పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక వైపు ఉన్న గేట్లకు సమాంతరంగా 200ల మీటర్ల పొడవు, 30మీటర్ల వెడెల్పుతో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. అయితే ఆంధ్ర వైపు నీరు ఎక్కువగా వస్తున్నాయన్న ఉద్దేశ్యంతో కర్ణాటక వైపు ఉన్న గేట్లలలో పూడిక నిండి నీరు రావడం లేదనే ఉద్దేశ్యంతో ఈ పూడిక తీత పనులు చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఆంధ్ర వైపు ఉన్న అధికారులు పూడిక తీత పనులను పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆనకట్ట వద్ద ఆపూడిక తీస్తున్న దృశ్యం →



ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

కోసిగి: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు తప్పకుండా వేయించాలని వైద్యులు కీర్తిప్రియ, శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కోసిగిలో విద్యార్థులతో వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. టీకాలు వేయించడం వల్ల రూబెల్లా, తట్టు సోకకుండా ఉంటాయని తెలిపారు.

మంత్రాలయం రూరల్..

మండల పరిధిలోని కలుదేవకుంట గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సౌజన్యలత ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఆగష్టు 1వ తేది నుంచి 30వ తేది వరకు మండలంలోని 15సంవత్సరాల లోపు విద్యార్థులకు , గ్రామంలోని పిల్లలకు రూబెల్లా, తట్టు వ్యాక్సిన్ వేయాలని సూచించారు.

'మతోన్మాద దాడులను సహించేది లేదు'

నందికొట్కూరు రూరల్: ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బీజేపీ నాయకులు మతోన్మాద దాడులకు పాల్పడితే సహించేది లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, ముస్లింలపై మతోన్మాదులు దాడులు చేస్తూ అనేకమందిని పొట్టన పెట్టుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, పవన్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ కట్టడాలు

కుచించుకుపోతున్న వీధులు
ట్రాఫిక్ సమస్యతో ప్రజల ఇబ్బందులు
పట్టించుకోని మున్సిపల్ అధికారులు


లింగం వీధిలో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీని ఆక్రమించుకున్న దృశ్యం

నందికొట్కూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలో యథేచ్ఛగా అక్రమ కట్టడాలతో వీధులు, రహదారులు కుచించుకుపోతున్నాయి. ఫలితంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నందికొట్కూరు మున్సిపాలిటీలో 23వార్డులు ఉన్నాయి. ఆయా వీధుల్లోని డ్రైనేజీలను ఆక్రమించుకోవడంతో మురుగునీరు శుభ్రం చేయడానికి మున్సిపల్ సిబ్బందికి తలనొప్పిగా మారింది. ప్రధాన రహదారి, కూడళ్లల్లో అక్రమ కట్టడాలు, డ్రైనేజీలపై వ్యాపార దుకాణాలు వెలియడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడు తుంది. అధికారులు ఈ విషయంపై నోరు మెదపకుండా మిన్నకుండిపోతున్నారు. కౌన్సిలర్లు సమావేశాల్లో మాత్రం అక్రమ కట్టడాలపై అధికారులను ప్రశ్నించినా ఆ తరువాత చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు. కేజీ రోడ్డులో విస్తరణ చేపట్టినప్పటికీ రాత్రికిరాత్రే డ్రైనేజీ కాలువలపై దుకాణాలు వెలుస్తున్నాయి. పటేల్‌సెంటర్ నుంచి శాంతిటాకీస్ వరకు పాత బస్టాండ్ రోడ్డులో ఇరువైపులా వ్యాపారులు ఆక్రమించుకోవడంతో వాహనాలు తిరగడానికి ఇబ్బందిగా మారింది. గతేడాది మున్సిపల్ అధికారులు డ్రైనేజీలపై వేసుకున్న దుకాణాల రుసుం వసూలు చేయడంతో వ్యాపారులు ధైర్యంగా వ్యాపారాలు చేస్తున్నారు. ఆక్రమణలను అరికట్టాల్సిన అధికారులు అపరాధ రుసుం విధించి పరోక్షంగా ఆక్రమణలను ప్రోత్సహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సంత రోజు పట్టణంలో పాతబస్టాండ్‌లో వాహనాలు ఎదురు పడితే గంటకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. వీధుల్లో ద్విచక్ర వాహనాలు ఎదురు పడినా, ఆటోలు ఎదురు వచ్చినా సమస్యలు తలెత్తున్నాయి. గతేడాది డ్రైనేజీలపై ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసినా ఫలితం లేదు. దీంతో పట్టణంలో అక్రమ కట్టడాలతో మున్సిపల్ ఆదాయానికి గండి పడడంతోపాటు ఇరుకైన వీధులతో ట్రాఫిక్‌కు సమస్యలు తలెత్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలపై ఆక్రమణలు, అక్రమ కట్టడాలను తొలగించి ట్రాఫిక్ సమస్య, మురుగును తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వర్షం కోసం పూజలు


జలాభిషేకం చేసేందుకు బిందెలతో వస్తున్న గ్రామస్థులు

జూపాడుబంగ్లా: మండల పరిధిలోని 80బన్నూరు గ్రామంలో గ్రామస్థులు, యువకులు, మహిళలు వర్షం కోసం సోమవారం పూజలు చేశారు. సాగు చేసిన పంటలు వానలు లేక ఎండిపోతున్నాయని, వర్షం కురిసి పంటలు పండాలని బిందెలతో దేవాలయాల్లోని విగ్రహాలు మునిగే వరకు నీటిని పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి 1.5కి.మీ. దూరంలో ఉన్న ఆంజనేయస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాల వద్దకు ఊరేగింపుగా వెళ్లి పూజలు చేసి వర్షం కురవాలని వేడుకున్నారు. భోజనాలు వండి గ్రామస్థులు సహపంక్తి భోజనాలు చేశారు.

నందికొట్కూరు రూరల్‌లో..

మండలంలోని కొణిదేల గ్రామంలో రైతులు వర్షం కోసం భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లకు సోమవారం జలాభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన 12మంది రైతులు కాలినడకన శ్రీశైలం వెళ్లి భ్రమరాంబ మల్లికార్జునస్వామిని దర్శించుకుని పాతాళగంగను బిందెలతో తీసుకుని ఆదివారం రాత్రి గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని మహిళలు సమీపంలోని సప్తనదుల సంగమేశ్వరంలో కృష్ణాజలాలను తీసుకుని వచ్చారు. రెండు పుణ్యక్షేత్రాల నుంచి తెచ్చిన జలాలతో మల్లికార్జునస్వామికి జలాభిషేకం నిర్వహించి పూజలు చేశారు. భ్రమరాంబదేవికి హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి పాతాళగంగ జలాలను తీసుకుని నాగటూరు గ్రామ సమీపంలోని కేసీ కాలువ వద్ద ఉన్న గంగమ్మకు కూడ అభిషేకం చేశారు. ప్రతి ఏడాది పాతాళగంగతో మల్లికార్జునస్వామికి జలాభిషేకం చేయడంతో వర్షాలు కురుస్తున్నాయని గ్రామస్థుల నమ్మకం.


కొణిదేలలో పూజలు చేస్తున్న భక్తులు

మరుగుదొడ్డి నిర్మాణాన్ని ఆపాలని ఎంఈవో ఆదేశాలు


మరుగుదొడ్డి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాసులు

జూపాడుబంగ్లా: మండలంలోని పోతులపాడు ప్రాథమిక పాఠశాలలో రూ.1.76లక్షల సర్వశిక్షాభియాన్ నిధులతో చేపట్టిన మరుగుదొడ్డి నిర్మాణాన్ని ఆపాలని ఎంఈవో శ్రీనివాసులు, హెచ్ఎం శేఖర్‌ను ఆదేశించారు. మరుగుదొడ్డి నిర్మాణానికి ఎలాంటి ప్లాన్ ఇవ్వకుండా, ఇష్టానుసారంగా పనులు వేస్తుండడంపై ఆయన మండిపడ్డారు. ఎస్ఎస్ఏ అధికారులను మరుగుదొడ్డి నిర్మాణం ప్లాన్ ఇవ్వాలని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఎంఈవో తెలిపారు. మరుగుదొడ్డి నిర్మాణం అగ్రిమెంట్‌లో నిధుల వివరాలు రాయలేదని, పీవో, కాంట్రాక్టర్ సంతకాలు చేయలేదన్నారు. ప్లానింగ్ ఇవ్వని, అగ్రిమెంట్‌లో నిధుల వివరాలు కనబర్చకుండా నిర్లక్ష్య సమాధానం చెప్పిన అధికారులపై ఎస్ఎస్ఏ పీవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు.

సబ్‌జైలు అధికారిగా లక్ష్మణరావు

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు సబ్‌జైలు సూపరింటెండెంట్‌గా లక్ష్మణరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న సూపరిండెంటెండ్ వీరభద్రరావు పదవీ విరమణ చేశారు. నంద్యాల సబ్‌జైలు అధికారిగా పని చేస్తున్న లక్ష్మణరావును ఇక్కడికి బదిలీ చేశారు.

'ఉద్యోగులు ప్రజాభిమానం సంపాదించుకోవాలి'

నందికొట్కూరు రూరల్: ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రజాభిమానం సంపాదించుకోవాలని జిల్లా జైళ్ల అధికారి వరుణారెడ్డి తెలిపారు. స్థానిక సబ్‌జైలు సూపరింటెండెంట్ వీరభద్రరావు సోమవారం పదవీ విరమణ సందర్భంగా ఆయనను జైళ్లశాఖ అధికారులు, ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌జైలు అధికారి వీరభద్రరావు రెండున్నరేళ్ల కాలంలో జైలు అభివృద్ధికి ఎంతో కృషి చేయడమే కాకుండా ప్రజాభిమానం పొందడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొందడం సర్వసాధారణమని, ఉద్యోగ నిర్వహణలో ప్రజాభిమానం పొంది మంచి పేరు సంపాదించుకున్నప్పుడే చేసిన పనులకు సార్థకత ఉంటుందన్నారు. అనంతరం వీరభద్రరావు సేవలను కొనియడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు అధికారి నరసింహారెడ్డి, సబ్‌జైలు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సబ్‌జైలు సూపరింటెండెంట్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

ఇంట్లో చోరీ


బీరువాను పగలగొట్టిన దృశ్యం

నందికొట్కూరు టౌన్: పట్టణంలోని బైపాస్ రోడ్డులో రఫి ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. ఇంట్లో దాచుకున్న రూ.30 వేల నగదు, రెండు తులాల బంగారు ఎత్తుకెళ్లారని నందికొట్కూరు పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. ఆదివారం రఫి కుటుంబ సభ్యులతో కలిసి వడ్డెమానుకు వెళ్లారు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూసుకోగా బయట ఉన్న తాళం పగలగొట్టారని, ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి అందులో డబ్బులు లేకపోవడంతో షోకేజ్ పగలగొట్టి నగలు, బంగారాన్ని తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్ఐ లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మీజిల్స్, రూబెల్లా వ్యాధి నివారణపై ర్యాలీ


జూపాడుబంగ్లాలో మీజిల్స్, రూబెల్లాపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జూపాడుబంగ్లా: మీజిల్స్, రూబెల్లా వ్యాధి నివారణపై వైద్యాధికారి రంగారెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఎంఈవో శ్రీనివాసుల ఆధ్వర్యంలో సోమవారం జూపాడుబంగ్లాలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి టీకాలు వేయించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రంగారెడ్డి మాట్లాడుతూ మీజిల్స్(తట్టు) 12 నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య పిల్లలకు టీకాను వేయించాలన్నారు. మంగళవారం నుంచి అన్ని పాఠశాలలు, కమ్యూనిటీ హెల్త్, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాను వేస్తామన్నారు.

ఎమ్ఆర్ వ్యాక్సిన్ పంపిణీపై అవగాహన

పగిడ్యాల: చిన్నారులకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ పంపిణీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య కార్యకర్తలకు సోమవారం పీహెచ్ఎన్ పార్వతమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ పరిధిలోని వివిధ గ్రామాల్లో 6,985మంది పిల్లలను గుర్తించి మంగళవారం నుంచి వ్యాక్సిన్ అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ, పాఠశాలల్లో ఏఎన్ఎంలు మాత్రమే వ్యాక్సిన్‌ను పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ మొహరున్నీసాబేగం, సిబ్బంది రవీంద్ర, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యసిబ్బంది

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నంద్యాల(నూనెపల్లె): శిరివెళ్ళ మండలం గోవిందపల్లె గ్రామానికి చెందిన సుంకన్న (57) సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు సుంకన్నను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సుంకన్న మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

కరుణించిన వరుణుడు

• ఆరుతడి పంటలకు ఊపిరి




కళకళలాడుతున్న పసుపు, మొక్కజొన్న పంటలు

నంద్యాల టౌన్: వరుణుడు కరుణించాడు.. శని, ఆదివారం రాత్రి కురిసిన వర్షాలు ఆరుతడి పంటలకు ఊపిరి పోశాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలకు పంటలన్నీ కళకళలాడుతున్నాయి. గత కొన్ని రోజులుగా వర్షం లేకపోవడంతో రైతులలో ఆందోళన నెలకొంది. ముందస్తు వర్షాలతో ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు వర్షంపై ఆశలు పెట్టుకున్నారు. నీరు లేక పంటలు ఎండు ముఖం పట్టడంతో రైతులు నిరాశలో ఉన్నారు. దీంతో రెండు రోజులుగా కురిసిన వర్షం రైతుల్లో అనందం నిపింది. ముందస్తుగా సాగు చేసిన మొక్కజొన్న, కంది, మినుము పంటలకు ఎరువులు జోరుగా వేస్తున్నారు. నంద్యాల వ్యవసాయ శాఖ పరిధిలో బండిఆత్మకూరు, మహానంది, నంద్యాల, పాణ్యం, గోస్పాడు మండలాల్లో మినుము, మొక్కజొన్న, కంది పంటలు సాగు చేశారు. ఇందులో మొక్కజొన్న 1500 ఎకరాలు, కంది వెయ్యి ఎకరాలు, మినుము 1200 ఎకరాలకుపైగా సాగు చేశారు. ఈ పంటలు అధికంగా వర్షంపై ఆధారపడి ఉన్నాయి. గత రెండు రోజులుగా వర్షాలు పడటంతో పసుపు, అరటి, కంది, పత్తి, మొక్కజొన్న పంటలు కళకళలాడుతున్నాయి.

వర్షం రావడంతో ఎరువులు వేస్తున్నాం



గత కొన్ని రోజులుగా వర్షం కోసం ఎదురు చూస్తున్నాం. వర్షం రాకపోవడంతో మందు వేయలేదు. శని, ఆదివారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురవడంతో పసుపు, మొక్కజొన్నకు ఎరువులు వేస్తున్నాం.

- నారాయణ, రైతు

పులిదాడిలో కణితి మృతి



కణితికి పోస్టుమార్టం చేస్తున్న వైద్యుడు

నంద్యాల టౌన్: నంద్యాల ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని చెలమ రేంజ్‌లో బసాపురం చెరువు వద్ద కణితిపై పులి దాడి చేయడంతో కణితి మృతి చెందింది. బసాపురం చెరువులోకి నీరు తాగడానికి వచ్చిన కణితిపై పులి దాడి చేసి ఉండవచ్చునని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సీవైఎన్ గౌడ్ తెలిపారు. కణితిపై పులి ఆదివారం దాడి చేసి ఉండవచ్చునన్నారు. కణితి మృత దేహానికి స్థానిక పశు వైద్యుడు చంద్రశేఖర్ పోస్టుమార్టం నిర్వహించారు. కణితి మెడను పులి కొరికినట్లు ఫారెస్టు అధికారులు గుర్తించారు. అడవిలో పులుల సంఖ్య పెరిగిందని, అనుమతి లేకుండా అడవిలోకి వ్యక్తులు ప్రవేశించరాదని అన్నారు.

'ఒకే టీకాతో రెండు వ్యాధుల నివారణ'

నంద్యాల టౌన్: ఒకే టీకాతో రెండు వ్యాధులు నివారించవచ్చునని వైద్యుడు చంద్రశేఖర్ అన్నారు. మహానంది మండలం ఎం.తిమ్మాపురంలో మీజిల్స్-రూబెల్లా టీకా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఎం.తిమ్మాపురంలో స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు చంద్రశేఖర్ మాట్లాడారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పని ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలన్నారు.

ఘనంగా పూర్వ కమ్యూనిస్టు కుటుంబాల సమ్మేళనం

ఆత్మకూరు: పట్టణంలోని శ్రీశైల జగద్గురు మఠంలో పూర్వ కమ్యూనిస్టు కుటుంబాల సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, రాయలసీమ అభివృద్ధి కమిటీ నాయకులు ఓబులకొండారెడ్డి, సీపీఎం నాయకులు ప్రభాకరరెడ్డి, ఆకుతోట రాజశేఖర్ మాట్లాడుతూ.. దశాబ్దాల క్రితం ఆత్మకూరు ప్రాంతంలో కమ్యూనిస్టులు ప్రజాసమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో స్థానిక సీపీఎం నాయకులు ఏసురత్నం, రణధీర్, స్వాములు, రజాక్, యాదాటి నాగేంద్రుడు తదితరులు ఉన్నారు.

సారా స్థావరాలపై దాడులు



స్వాధీనం చేసుకున్న సారా డ్రమ్ములతో ఎక్సైజ్ సిబ్బంది

నంద్యాల(నూనెపల్లె): నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల సందర్భంగా జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీరాములు ఆదేశాల మేరకు నంద్యాల పట్టణ శివారుల్లోని సారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు నంద్యాల ఎక్సైజ్ సీఐ జయరామ్‌నాయుడు తెలిపారు. అరుంధతినగర్, పీవీనగర్‌లో నిర్వహించిన దాడుల్లో 2200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. అలాగే కుందూనది పరివాహక ప్రాంతాల్లో సారా తయారీకి ఉపయోగించే డ్రమ్ములను, పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో వన్‌టౌన్ ఎస్ఐ నవీన్‌బాబు, తాలుకా ఎస్ఐ తిమ్మారెడ్డి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లలితాదేవి, ఆళ్ళగడ్డ ఇన్‌స్పెక్టర్ ఎం.చంద్ర, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

సెక్టోరియల్ అధికారి సోమశేఖర్‌రెడ్డి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి

నంద్యాల రూరల్: ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సెక్టోరియల్ అధికారి సోమశేఖర్‌రెడ్డి, పోలింగ్ కేంద్రాల పరిశీలకుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం వారు ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. మున్సిపల్ టౌన్‌హాల్, సమతా ఇంగ్లీష్ మీడియం, ప్రభుత్వ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల, శివానంద పాఠశాల, మున్సిపల్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.

నేడు ఈవీఎంల పరిశీలన

నంద్యాలరూరల్: నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా మంగళవారం బొమ్మలసత్రం వద్ద ఉన్న ఈవీఎంలను ప్రత్యేక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ సమక్షంలో పరిశీలించనున్నట్లు ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఈవీఎంల పరిశీలనకు ఎన్నికల్లో పాల్గొనే అన్ని పార్టీల తరపున నాయకులు వచ్చి ఈ పరిశీలనలో పాల్గొనవచ్చని ఆర్డీవో తెలిపారు.

ఉప ఎన్నికల నేపథ్యంలో బైండోవర్ కేసులు: ఎస్ఐ

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. 15 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎవరూ ఘర్షణలకు పాల్పడవద్దని, సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

'కోడ్ ఉల్లంఘన జరగకుండా చూడండి'

నంద్యాల రూరల్: నంద్యాల అసెంబ్లీకి జరుగుతున్న ఉప ఎన్నికల సందర్భంగా కోడ్ ఉల్లంఘన జరగకుండా చూడాలని ఎంపీడీవో గుర్రం భాస్కర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మంగళవారం నుంచి జరగనున్న ప్రభుత్వ పింఛన్ల పంపిణీ 5వ తేదీ లోపల ముగించాలన్నారు. గ్రామాలలో పార్టీల నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేయకుండా చూడాలని సూచించారు.

'ఆరోగ్య సిబ్బందికి సహకరించండి'

గడివేముల: విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేసేందుకు వస్తున్న ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని గడివేముల మండలంలోని ప్రధానోపాధ్యాయులకు ఇన్‌చార్జి ఎంఈవో బ్రహ్మం తెలిపారు. 15 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న విద్యార్థులందరికీ ఈ వ్యాక్సిన్లు వేయించాలన్నారు.

'పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం'

నంద్యాల(ఎడ్యుకేషన్): ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని శ్రీచైతన్య పాఠశాల బ్రాంచి-4 ప్రిన్సిపాల్ రఘునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక చామకాల్వ సెంటర్‌లోని చైతన్య పాఠశాలలో ప్రీప్రైమరీ విభాగం విద్యార్థులకు సెల్ఫ్ హెల్ప్ స్కిల్స్, శుభ్రత, పరిశుభ్రత అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు చేతుల పరిశుభ్రతకు డెటాల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహాయ ఏజీఎం ప్రశాంత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, ఏవో బాబు, డీన్ మద్దిలేటి, కళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం

నంద్యాల డివిజన్ స్థాయి అధికారుల ఫోన్ నెంబర్లు

ఆర్డీవో	- 9849904165
డీఎస్పీ	- 9440795533
కమిషనర్	- 9849905860
మిల్క్ డెయిరీ ఎండీ	- 9849244945
ట్రాన్స్‌కో డీఈ	- 9440813323
ట్రాన్స్‌కో టౌన్ ఏడీ	- 9440813342
ట్రాన్స్‌కో ఏడీ రూరల్	- 9440813347
మున్సిపల్ ఇంజనీర్	- 9849906655
పీఆర్ ఈఈ	- 8886111103
పీఆర్ డీఈ	- 8886111492
హౌసింగ్ డీఈ	- 7093931246
ఆర్‌అండ్‌బీ ఈఈ	- 9440818078
ఆర్‌అండ్‌బీ డీఈ	- 9440818395
కేసీ కెనాల్ ఈఈ	- 9440903497
తెలుగుగంగ ఎస్ఈ	- 8500874294

నేటి నుంచి అలారుదిన్నెలో సప్తభజనలు

దేవనకొండ: మండలంలోని అలారుదిన్నె గ్రామం ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి వారం రోజులపాటు సప్తభజనలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సోమవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ వర్షాలు కురవాలని కోరుతూ స్వామివారికి పంచామృతాభిషేకం, గంగపూజ, ప్రత్యేక పూజలతో పాటు సప్తభజనలు చేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల భజన భక్తబృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

'రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి'


దేవనకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


మద్దికెరలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

దేవనకొండ: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతోపాటు గ్రామంలోని 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులందరికీ రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని వైద్యాధికారి శ్రీమంత్ మాదన్న, సీహెచ్‌వో శాంత అన్నారు. సోమవారం ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్‌పై గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఆస్పత్రిలో వారితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 31వతేదీ వరకు ఈ వ్యాక్సిన్ వేస్తామని, తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పక వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రంగస్వామి, రవికిషోర్, భాగ్యలక్ష్మి, వివిధ గ్రామాల ఆరోగ్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దికెర: చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని సీహెచ్‌వో రామకృష్ణ, హెల్త్‌సూపర్‌వైజర్ ధనలక్ష్మి అన్నారు. సోమవారం మద్దికెర గ్రామంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంఆర్ వ్యాక్సిన్ 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పక వేయించాలన్నారు. నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రతి సెంటర్‌లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల తట్టు, గౌదబిల్లలు, పొంగు వంటి వ్యాధులు చిన్నారులకు సోకవన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

తుగ్గలి: రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్‌ను ప్రతి చిన్నారికి వేయించాలని ర్యాలీ నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని తుగ్గలి, పగిడిరాయి వైద్యశాలల సిబ్బంది పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలన్నారు. ఈ వ్యాక్సిన్‌ను వేయించడం వల్ల తట్టు, అమ్మవారు వంటి వ్యాధులు సోకవని, గుండెకు సంబంధించిన వ్యాధులు రావన్నారు. నేటి నుంచి మండలంలో ప్రతి వైద్యసెంటర్‌తోపాటు పాఠశాలలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు ప్రియాంక, నీరజ, సిబ్బంది ప్రకాష్ ఆచారి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పత్తికొండ కోర్టు సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జలీల్


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జలీల్

మద్దికెర: ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పత్తికొండ కోర్టు సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జలీల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బురుజుల గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు న్యాయవ్యవస్థపై అపార నమ్మకం ఉండాలన్నారు. యుక్త వయస్సు వచ్చేంత వరకు వివాహాలు చేయకూడదని తెలిపారు. గ్రామీణులు క్షణికావేశానికి గురికాకుండా కక్షలకు దూరంగా ఉండాలని సూచించారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ అబ్దుల్ జహీర్, న్యాయవాదులు సోమప్ప, నారాయణస్వామి, మైరాముడు, సత్యనారాయణ, గ్రామస్థులు, పోలీసులు మాదవరెడ్డి, మాదన్న, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులు నడపాలంటూ రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

మద్దికెర: మండల పరిధిలోని మద్దికెర గ్రామానికి సకాలంలో బస్సులు నడపాలంటూ విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. సోమవారం స్థానిక బస్టాండ్ వద్ద గుంతకల్లుకు వెళ్లే విద్యార్థులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మద్దికెర గ్రామంలో ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో తాము గుంతకల్లు వెళ్తున్నామని, సకాలంలో బస్సులు లేకపోవడంతో తరగతులకు సమయానికి వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ యజమాన్యం పల్లెవెలుగు బస్సులు నడపం లేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఎస్‌ఐ అబ్దుల్ జహీర్ సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులకు నచ్చజెప్పి పంపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓటరు కార్డులు పడేయడంపై విచారణ

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]


విచారణ చేస్తున్న తహసీల్దార్ నరసింహులు

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఓటరు కార్డులు చెత్తకుప్పలో పడేయడంపై తహసీల్దార్ నరసింహులు సోమవారం విచారణ చేపట్టారు. 'చెత్తకుప్పలో ఓటరుకార్డు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన తహసీల్దార్ గ్రామంలో నలుగురు బూత్‌లెవల్ అధికారులను పిలిపించి ఆరా తీశారు. 2014లో ఓటరు కార్డులు మీకు ఏమైన అందజేశారా.. అని అడిగి తెలుసుకున్నారు. తమకు ఓటరు కార్డులు పంపిణీ చేయమని ఇవ్వలేదని బూత్‌లెవల్ అధికారులు సమాధానం ఇచ్చారు. చెత్తకుప్పలో పడిన ఓటరు కార్డులు ఎక్కడి నుంచి వచ్చాయో తమకు తెలియదని లిఖితపూర్వకంగా ఇచ్చారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రామకృష్ణారావు ఉన్నారు.

'పింఛన్‌కు ఆధార్ లింక్ తప్పనిసరి'

ఎంపీడీవో రాజేంద్రప్రసాద్

తుగ్గలి: ప్రతి పింఛన్ దారుడు తమ ఆధార్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయించాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు దాదాపు 600 మందికి పింఛన్ సక్రమంగా అందడం లేదని తెలిపారు. ఐరిష్, వేలిముద్రలు మిషన్‌పై పడకపోవడం వల్ల వీరికి కార్యదర్శులు, పింఛన్ పంపిణీ చేసే అధికారులు వీరికి పెన్షన్ అందజేస్తున్నారని, అలా తీసుకుంటున్న వారు వెంటనే మీ-సేవ కేంద్రాలకు వెళ్లి ఈఐడీ నెంబర్ తీసుకుంటే ఇకపై అలాంటి సమస్యలు తలెత్తవన్నారు. అలాగే మండలంలో ఎవరికైన పెన్షన్ అందకుండా ఇబ్బంది పడుతుంటే వెంటనే వారి వివరాలు తెలపాలని కోరారు.

'టీడీపీ హయాంలోనే ఉద్యోగుల సంక్షేమం'

పత్తికొండ టౌన్: ఉద్యోగుల సంక్షేమం చంద్రబాబు ప్రభుత్వంతోనే సాధ్యమని, కనీస వేతన బోర్డు డైరెక్టర్, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్, టీడీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపాలు అన్నారు. సోమవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ విభజన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినప్పటికీ ఉద్యోగులకు మెరుగైన ఫిట్‌మెంట్, పీఆర్‌సీలు ఇచ్చి న్యాయం చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబుకు ఉద్యోగులంతా సంపూర్ణంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

జీఎస్‌టీకి వ్యతిరేకంగా ఫొటోగ్రాఫర్ల నిరసన


ఆందోళన చేస్తున్న ఫొటో గ్రాఫర్లు

పత్తికొండ టౌన్: జీఎస్‌టీ విధానాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం పత్తికొండలో ఫొటోగ్రాఫర్లు ఫొటో స్టూడియోలను బంద్ చేసి నిరసన తెలిపారు. ఇటీవల కేంద్రం జీఎస్‌టీ పన్ను విధానం ఫొటోగ్రాఫర్లపై పడడంతో వారికి పన్ను విషయంలో మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ఉన్న 18 మంది ఫొటోస్టూడియోలను బంద్ చేసి నిర్వాహకులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు ఆస్పరి నరేంద్రబాబు, షేక్షావలి, లెనిన్‌బాబు, రాజశేఖర్, వీరేష్, స్వామి, రామాంజి, వీరాంజి, మహేష్, రామకృష్ణ, పెద్దయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'75 శాతం రాయితీతో రుణాలు ఇవ్వాలి'


సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మద్దికెర: జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా గొర్రెల పెంపకందారులకు 75 శాతం రాయితీతో రుణాలు ఇవ్వాలని జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం కార్యదర్శి గోవిందు డిమాండ్ చేశారు. సోమవారం మద్దికెర గ్రామ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 21 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నాయని, వీటిపై 30వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల చనిపోయిన ప్రతి గొర్రెకు రూ.6వేలు నష్టపరిహారం, ప్రమాదవశాత్తు గొర్రెల కాపరి మరణిస్తే రూ. 6లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొసైటీ పరిధిలో గొర్రెలకు షెడు, బోరు, నీటితొట్టెలను నిర్మించాలన్నారు. అన్ని గ్రామాల్లో పశువైద్యశాలను ఏర్పాటుచేసి పశువైద్యాధికారిని నియమించి జీవాలు వ్యాధుల బారిన పడకుండా సకాలంలో మందులు ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్‌కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సంఘం నాయకులు రేవప్ప, మల్లేష్, లక్ష్మీనారాయణ, ఎర్రిస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

షెడు నిర్మాణానికి రూ.80వేలు విరాళం

దేవనకొండ: మండల పరిధిలోని గద్దెరాళ్ల మారెమ్మవ్వ దేవాలయ ఆవరణలో షెడు నిర్మాణానికి తెర్నేకల్లు గ్రామానికి చెందిన లక్ష్మి, తిమ్మప్ప దంపతులు రూ. 80వేలు విరాళాన్ని సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణకు అందించారు.

ఇందులో భాగంగా భూమి పూజ చేసి షెడు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేటి నుంచి అలారుదిన్నెలో సప్తభజనలు

దేవనకొండ: మండలంలోని అలారుదిన్నె గ్రామం ఆంజ నేయస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి వారం రోజులపాటు సప్తభజనలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సోమవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ వర్షాలు కురవాలని కోరుతూ స్వామివారికి పంచామృతాభి షేకం, గంగపూజ, ప్రత్యేక పూజలతో పాటు సప్తభజనలు చేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల భజన భక్తబృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

'రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి'


దేవనకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


మద్దికెరలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

దేవనకొండ: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతోపాటు గ్రామం లోని 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారు లందరికీ రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని వైద్యాధికారి శ్రీమంత్ మాదన్న, సీహెచ్‌వో శాంత అన్నారు. సోమవారం ఆరో గ్య, ఆశా కార్యకర్తలతో రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్‌పై గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఆస్ప త్రిలో వారితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 31వతేదీ వరకు ఈ వ్యాక్సిన్ వేస్తామని, తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్ప క వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రంగస్వామి, రవికిషోర్, భాగ్య లక్ష్మి, వివిధ గ్రామాల ఆరోగ్య, ఆశాకార్యకర్త లు పాల్గొన్నారు.

మద్దికెర: చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని సీహెచ్ వో రామకృష్ణ, హెల్త్‌సూపర్‌వైజర్ ధనలక్ష్మి అన్నారు. సోమవారం మద్దికెర గ్రామంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంఆర్ వ్యాక్సిన్ 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్ల లందరికీ తప్పక వేయించాలన్నారు. నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రతి సెంటర్‌లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల తట్టు, గౌదబిల్లలు, పొంగు వంటి వ్యాధు లు చిన్నారులకు సోకవన్నారు. ఈ కార్యక్ర మంలో హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

తుగ్గలి: రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్‌ను ప్రతి చిన్నారికి వేయించాలని ర్యాలీ నిర్వహిం చారు. సోమవారం మండల పరిధిలోని తుగ్గ లి, పగిడిరాయి వైద్యశాలల సిబ్బంది పాఠశా ల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలన్నారు. ఈ వ్యాక్సి న్‌ను వేయించడం వల్ల తట్టు, అమ్మవారు వంటి వ్యాధులు సోకవని, గుండెకు సంబం ధించిన వ్యాధులు రావన్నారు. నేటి నుంచి మండలంలో ప్రతి వైద్యసెంటర్‌తోపాటు పాఠ శాలల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుం దన్నారు. కార్యక్రమంలో వైద్యులు ప్రియాంక, నీరజ, సిబ్బంది ప్రకాష్ ఆచారి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పత్తికొండ కోర్టు సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జలీల్


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జలీల్

మద్దికెర: ప్రజలు చట్టా లపై అవగాహన కలిగి ఉండాలని పత్తికొండ కోర్టు సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జలీల్ అన్నారు. సోమవారం మండల పరి ధిలోని బురుజుల గ్రామం లో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర జలకు న్యాయవ్యవస్థపై అపార నమ్మకం ఉండాల న్నారు. యుక్త వయస్సు వచ్చేంత వరకు వి వాహాలు చేయకూడదని తెలిపారు. గ్రామీణు లు కక్షికావేశానికి గురికాకుండా కక్షలకు దూరంగా ఉండాలని సూచించారు. సమస్య లను సామరస్యంగా పరిష్కరించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అబ్దుల్ జహీర్, న్యాయవాదులు సోమప్ప, నారాయణ స్వామి, మైరాముడు, సత్యనారాయణ, గ్రామ స్థులు, పోలీసులు మాదవరెడ్డి, మాదన్న, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులు నడపాలంటూ రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

మద్దికెర: మండల పరిధిలోని మద్దికెర గ్రా మానికి సకాలంలో బస్సు లు నడపాలంటూ విద్యా ర్థులు రాస్తారోకో నిర్వహిం చారు. సోమవారం స్థానిక బస్టాండ్ వద్ద గుంతకల్లు కు వెళ్లే విద్యార్థులు రాస్తా రోకో చేపట్టారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు మాట్లా డుతూ మద్దికెర గ్రామం లో ప్రభుత్వ కళాశాల లేక పోవడంతో తాము గుంతకల్లు వెళ్తున్నామని, సకాలంలో బస్సులు లేకపోవడంతో తరగతు లకు సమయానికి వెళ్లలేకపోతున్నామని ఆవే దన వ్యక్తం చేశారు. ఆర్టీసీ యజమాన్యం పల్లెవెలుగు బస్సులు నడపం లేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఎస్ఐ అబ్దుల్ జహీర్ సంఘటన స్థలాని కి చేరుకుని విద్యార్థులకు నచ్చజెప్పి పంపా రు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓటరు కార్డులు పడేయడంపై విచారణ

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]


విచారణ చేస్తున్న తహసీల్దార్ నరసింహులు

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఓటరు కార్డులు చెత్తకుప్పలో పడేయడం పై తహసీల్దార్ నరసిం హులు సోమవారం విచార ణ చేపట్టారు. 'చెత్తకుప్ప లో ఓటరుకార్డు' అనే శీర్షిక న ఆంధ్రజ్యోతిలో ప్రచురి తమైన కథనానికి స్పందిం చిన తహసీల్దార్ గ్రామం లో నలుగురు బూత్‌లెవల్ అధికారులను పిలిపించి ఆరా తీశారు. 2014 లో ఓటరు కార్డులు మీకు ఏమైన అందజే శారా.. అని అడిగి తెలుసుకున్నారు. తమకు ఓటరు కార్డులు పంపిణీ చేయమని ఇవ్వలేద ని బూత్‌లెవల్ అధికారులు సమాధానం ఇచ్చారు. చెత్తకుప్పలో పడిన ఓటరు కార్డులు ఎక్కడి నుంచి వచ్చాయో తమకు తెలియదని లిఖితపూర్వకంగా ఇచ్చారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్ర మంలో ఆర్ఐ రామకృష్ణారావు ఉన్నారు.

'పింఛన్‌కు ఆధార్ లింక్ తప్పనిసరి'

ఎంపీడీవో రాజేంద్రప్రసాద్

తుగ్గలి: ప్రతి పింఛన్ దారుడు తమ ఆధార్ వివరాలు తప్పనిసరిగా నమోదు చే యించాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు దాదాపు 600 మందికి పింఛన్ సక్రమంగా అందడం లేదని తెలిపారు. ఐరిష్, చేతివేలి ముద్రలు మిషన్‌పై పడకపోవడం వల్ల వీరికి కార్యదర్శులు, పింఛన్ పంపిణీ చేసే అధికారులు వీరికి పెన్షన్ అందజేస్తున్నా రని, అలా తీసుకుంటున్న వారు వెంటనే మీ-సేవ కేంద్రాలకు వెళ్లి ఈఐడీ నెంబర్ తీసు కుంటే ఇకపై అలాంటి సమస్యలు తలెత్తవ న్నారు. అలాగే మండలంలో ఎవరికైన పెన్షన్ అందకుండా ఇబ్బంది పడుతుంటే వెంటనే వారి వివరాలు తెలపాలని కోరారు.

'75 శాతం రాయితీతో రుణాలు ఇవ్వాలి'


సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మద్దికెర: జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా గొర్రెల పెంపకందా రులకు 75 శాతం రాయితీ తో రుణాలు ఇవ్వాలని జిల్లా గొర్రెలు, మేకల పెం పకందారుల సంఘం కా ర్యదర్శి గోవిందు డిమాండ్ చేశారు. సోమవారం మద్ది కెర గ్రామ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 21 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నాయని, వీటిపై 30వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నా యన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల చనిపో యిన ప్రతి గొర్రెకు రూ.6వేలు నష్టపరిహారం, ప్రమాదవశాత్తు గొర్రెల కాపరి మరణిస్తే రూ. 6లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాం డ్ చేశారు. సొసైటీ పరిధిలో గొర్రెలకు షెడు, బోరు, నీటితొట్లెలను నిర్మించాలన్నారు. అన్ని గ్రామాల్లో పశువైద్యశాలలను ఏర్పాటుచేసి పశు వైద్యాధికారిని నియమించి జీవాలు వ్యాధుల బారిన పడకుండా సకాలంలో మందులు ఇ వ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెం ట్‌కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గొర్రెల పెంప కందారుల సంఘం నాయకులు రేవప్ప, మల్లేష్, లక్ష్మీనారాయణ, ఎర్రిస్వామి, శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌టీకి వ్యతిరేకంగా ఫొటోగ్రాఫర్ల నిరసన


ఆందోళన చేస్తున్న ఫొటో గ్రాఫర్లు

పత్తికొండ టౌన్: జీఎస్‌టీ విధానాన్ని వ్యతిరే కిస్తూ సోమవారం పత్తి కొండలో ఫొటోగ్రాఫర్లు ఫొటో స్టూడియోలను బంద్ చేసి నిరసన తెలి పారు. ఇటీవల కేంద్రం జీఎస్‌టీ పన్ను విధానం ఫొటోగ్రాఫర్లపై పడడంతో వారికి పన్ను విషయంలో మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ఉన్న 18 మంది ఫొటోస్టూడియోలను బంద్ చేసి నిర్వాహకు లు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు ఆస్పరి నరేంద్రబాబు, షేక్షావలి, లెనిన్‌బాబు, రాజశేఖర్, వీరేష్, స్వామి, రామాంజి, వీరాంజి, మహేష్, రామకృష్ణ, పెద్దయ్య, రమేష్ తదిత రులు పాల్గొన్నారు.

'టీడీపీ హయాంలోనే ఉద్యోగుల సంక్షేమం'

పత్తికొండ టౌన్: ఉద్యోగుల సంక్షేమం చంద్రబాబు ప్రభుత్వంతోనే సాధ్యమని, కనీస వేతన బోర్డు డైరెక్టర్, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్, టీడీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపాలు అన్నారు. సోమ వారం వారు విలేఖరులతో మాట్లాడుతూ విభజన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ప్పటికి ఉద్యోగులకు మెరుగైన ఫిట్‌మెంట్, పీఆర్‌సీలు ఇచ్చి న్యాయం చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబుకు ఉద్యోగులంతా సంపూర్ణంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

షెడు నిర్మాణానికి రూ.80వేలు విరాళం

దేవనకొండ: మండల పరిధిలోని గద్దెరాళ్ల మారెమ్మవ్వ దేవాలయ ఆవరణలో షెడు ని ర్మాణానికి తెర్నేకల్లు గ్రామానికి చెందిన లక్ష్మి, తిమ్మప్ప దంపతులు రూ. 80వేలు విరాళాన్ని సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి రాధాకృష్ణకు అందించారు. ఇందులో భాగంగా భూమి పూజ చేసి షెడు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది శ్రీనివా సులు పాల్గొన్నారు.

'విద్యార్థుల ఆత్మహత్యలకు మంత్రి నారాయణ బాధ్యత వహించాలి'

ఎమ్మిగనూరు టౌన్: నారాయణ విద్యాసంస్థల్లో ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థుల ఆత్మహత్యలు రోజురోజుకూ అధికమవుతున్నాయని, ఇందుకు మంత్రి నారాయణ బాధ్యత వహించాలని పీడీఎస్‌యూ నాయకుడు సోమశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జైలు గోడల మధ్య ఉన్నట్లుగా విద్యార్థులను చదువు కోసం నిత్యం ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కళాశాల్లో విద్యార్థులను చేర్పించకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాజారావు, హేమంత్, కల్యాణ్, కిరణ్ పాల్గొన్నారు.

సమస్యల్లో కందనాతి పాఠశాల

- తాగునీటికి కటకట..
- నాసిరకమైన భోజనం
- పట్టించుకోని అధికారులు

ఎమ్మిగనూరు మండలంలోని కందనాతి ప్రాథమిక పాఠశాల సమస్యల వలయంలో ఉంది. విద్యార్థులకు తాగునీరు లేదు, పాఠశాలకు ప్రహరీ లేకపోవటంతో పందులు సంచరిస్తున్నాయ. నాసిరకమైన భోజనాన్ని వడ్డిస్తున్నారు.


ఆరుబయటే భోజనం చేస్తున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు: మండలంలోని కందనాతి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 180మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పాఠశాల ప్రాంగణంలోనే పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వర్షాకాలం కావడంతో పిల్లలు రోగాల బారిన పడాల్సి వస్తోంది. మధ్యాహ్న భోజనం చేయడానికి వంటగది లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. నిర్వాహకులు మెనూ పాటించటం లేదన్న విమర్శలు ఉన్నాయి. రోజు విద్యార్థులకు నీళ్లచారు, అన్నమే గతి. నెలలో ఒకట్రెండు సార్లు మాత్రమే గుడ్డు ఇస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలో తాగునీటి సమస్య ఉంది. నీటి ట్యాంకు పగిలిపోయింది, మోటారు కూడా చెడిపోయింది. దీంతో విద్యార్థులు తాగునీటిని బాటిళ్లలో ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారు. నీటి సౌకర్యం లేకపోవడంతో మరుగుదొడ్లు సైతం నిరుపయోగంగానే మారాయి.

తాగునీరు ఇంటి నుంచి తెచ్చుకుంటున్నాం



మధ్యాహ్న భోజన సమయంలో తాగేందుకు మా పాఠశాలలో నీరు ఉండవు. దీంతో ప్రతి రోజు మా ఇంటి నుండి బాటిళ్లలో నీరు తెచ్చుకుంటున్నాం. ఆ నీటినే బడి వదిలే వరకు తాగుతాం. నీటి సౌకర్యం కల్పించాలి. **- యోబు, 3వ తరగతి**

నీళ్లచారే గతి



రోజూ నీళ్లచారు అన్నమే పెడుతున్నారు. అదికూడా బాగుండడంలేదు. నెలలో ఒకట్రెండు సార్లు మాత్రమే గుడ్డు ఇస్తున్నారు. వంటలో ఏ మార్పు చేయడంలేదు. నిత్యం ఒకేరకమైన వంటే. **- కృపాకర్, 5వ తరగతి**

'తాగునీటి సమస్య పరిష్కరించాలి'



ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

నందవరం: గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ వ్యకాసం తాలుకా అధ్యక్షుడు ముగతి సోమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. వ్యకా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, బసన్న మాట్లాడుతూ ముగతి, హాలహర్వి, నాగల దిన్నె, నదితీర గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. బెల్టుషాపులపై ఉన్న ప్రేమ తాగునీటిపై ఉంచాలని కోరారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఏసేబు, శాంతన్న, ఫకృద్దీన్, గిడ్డయ్య, తిప్పన్న, రఘువర్మలు పాల్గొన్నారు.

వర్షం కోసం సప్త భజనలు ప్రారంభం

ఎమ్మిగనూరు రూరల్/నందవరం : మండలంలోని టీఎస్ కూలూరు గ్రామంలో దేవుడు కరుణించాలని గ్రామస్థులు సోమవారం సప్త భజనలు ప్రారంభించారు. ఉదయం నుంచే గ్రామంలోని ఈశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని భక్తులు ఎనిమిది బృందాలుగా ఏర్పడి స్వామి వారి ఆలయంలో వరుణ దేవుడు కరుణించే వరకు నిత్య సప్త భజనలు చేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నందవరంలో..

నదికైరవాడి గ్రామంలో వరుణుడు కరుణ కోసం సోమవారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయమే పారువేటలో భాగంగా తుంగభద్ర జలాన్ని తీసుకొచ్చి గ్రామంలోని అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

నందవరంలో జింకపిల్ల లభ్యం


జింక పిల్లను అప్పగిస్తున్న ఎస్ఐ

నందవరం: మండల కేంద్రమైన నందవరంలో ఓ రైతు పొలంలో జింక సోమవారం దొరికింది. రైతు జింకను నందవరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి ఎస్ఐ జగన్మోహన్‌రెడ్డికి అప్పగించారు. ఎస్ఐ ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించారు. వన్యప్రాణులను రక్షించడం మన బాధ్యత అని సూచించారు. అరుణ్ కుమార్, విజయ్, అనుమంతు పాల్గొన్నారు.

'మసీదుపురంలో పూజలు'


స్వామివారికి భక్తులు సమర్పించిన నైవేద్యాలు

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని మసీదుపురం లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో సోమవారం భక్తులు పూజలు నిర్వహించారు. రెండవ సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి ఉదయం నుంచే అర్చకులు జలాభిషేకం, కుంకుమార్చన, మహాగణారాధన, మహామంగళహారతి, ప్రత్యేక అలంకరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి


మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ నాయకుడు

ఎమ్మిగనూరు టౌన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎన్ఎస్‌యూఐ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్‌యాదవ్, ఉసేని డిమాండ్ చేశారు. సోమవారం మాట్లాడుతూ 2016-17విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా రూ.300కోట్ల ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మెరిట్ అధారంగా ప్రతి విద్యార్థికి వీటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. మనోజ్ నాయుడు, వినయ్, రాజు, భాస్కర్, అజయ్‌నాయుడు పాల్గొన్నారు.

'ఎమ్మిగనూరును కరువు మండలంగా గుర్తించాలి'

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని ఏపీ రైతు సంఘం నాయకులు సత్యన్న, తిమ్మగురుడు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రామయ్యకు వినతిపత్రం అందజేశారు. రెండేళ్లుగా వర్షాభావ పరిస్థితులతో రైతులు నష్టాల పాలవుతునే ఉన్నారన్నారు. మండలంలోని మల్కాపురం, తిమ్మాపురం, దైవందిన్నె, గార్లదిన్నె, కొటేకల్లు, పెసలదిన్నె, కడివెళ్ల, కందనాతి, బనవాసి గుడికల్లు తదితర గ్రామాల రైతులు పనులు లేక వలసబాట పట్టారన్నారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో రైతులకు పశువుల మేతను అందించాలని డిమాండ్ చేశారు. విజయేంద్ర, యూసూఫ్, మంజు, రమేష్, సమీఉల్లాలు పాల్గొన్నారు.

శ్రావణ సోమవారం పూజలు

ఎమ్మిగనూరు టౌన్/గోనెగండ్ల: శ్రావణ మాసం రెండో సోమవారాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దేవాలయాల్లో నాగప్ప కట్ట, పుట్టలకు పూజలు నిర్వహించారు. పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

గోనెగండ్లలో..

మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రావణ సోమవారం పూజలు భక్తులు నిర్వహించారు. ఈశ్వర, అంజనేయ, అమ్మవారి దేవాలయాల్లో ఉదయం నుండే స్వామి వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కాశీవిశ్వేశ్వరస్వామికి మహారుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

'కపిల్‌చిట్‌ఫండ్స్‌పై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలోని కపిల్‌చిట్‌ఫండ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు తిమ్మగురుడు, విజయేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఆర్ఐ రామయ్యకు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు డబ్బు చెల్లించే సమయంలో షూరిటీలు ఇవ్వాలని, మరో చీటి కడితేనే డబ్బులు ఇస్తామని మెలికపెడుతున్నారని ఆరోపించారు. కష్టపడి సొమ్మును చిట్‌ఫండ్‌కు చెల్లిస్తే డబ్బులిచ్చే సమయంలో మాత్రం కాలయాపన చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి కపిల్‌చిట్‌ఫండ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమీఉల్లా, రాము, నవీన్, సత్యన్న పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌పై ర్యాలీ

నందవరం: మండలంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని డాక్టర్ నిర్మల పేర్కొన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ పాత తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మండలంలో 12,802మందికి రెండు జబ్బులకు ఒకే వ్యాక్సిన్ ఇస్తున్నట్లు తెలిపారు. 9-15సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు.హెల్త్ సూపర్‌వైజరు శ్రీనివాసులు, ఎస్ఏలు జయరామ్, రూపలు పాల్గొన్నారు.

'నందవరంలో కళాశాల ఏర్పాటు చేయాలి'

నందవరం: మండల కేంద్రమైన నందవరంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు నారాయణ, భీమ, భక్తర్, అనీల్, అంజి, పవన్, మంజు, ఉరుకుంద డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. టీడీపీ జిల్లా కార్యదర్శి దేశాయి మాధవరావు, సర్పంచ్ రామన్నగౌడులు తహసీల్దార్‌తో మాట్లాడుతూ నాగలదిన్నె గ్రామానికి కాకుండా నందవరం పరిసరాల్లో కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీ బుట్టా నాగలదిన్నెలో ఏర్పాటు చేయాలని ప్రయత్నించినా, ఎమ్మెల్యే మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయడానికి కృషిచేశారన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం

- ట్రాక్టర్‌లో పరిమితికి మించి..

ఎమ్మిగనూరు టౌన్: నిత్యం రహదారి ప్రమాదాలు జరుగుతున్న ప్రజల్లో మార్పు రావడం లేదు. ముఖ్యంగా ఉరుకుంద ఈరన్న దర్శనానికి వెళ్లే భక్తులు ప్రమాదకర రీతిలో ప్రయాణాలు చేస్తున్నారు. ఆటోలు, ట్రాక్టర్లలో పరిమితికి మించి ప్రయాణం చేస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. గత ఏడాది సైతం ఇటువంటి ప్రయాణాలు చేసిన అనేక మంది గాయపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. నందవరం మండలం జొహపురం పల్లెకు చెందిన ఓ మహిళ ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందింది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ప్రజలు ప్రమాదకర ప్రయాణాలు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్న భక్తులు

ఆంధ్రజ్యోతి
ఎమ్మిగనూరు
13
కర్నూలు ● మంగళవారం 1 ఆగస్టు 2017
ఎమ్మిగనూరు । నందవరం । గోనెగండ్ల

'విద్యార్థుల ఆత్మహత్యలకు మంత్రి నారాయణ బాధ్యత వహించాలి'

ఎమ్మిగనూరు టౌన్: నారాయణ విద్యాసంస్థల్లో ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థుల ఆత్మహత్యలు రోజురోజుకూ అధికమవుతున్నాయని, ఇందుకు మంత్రి నారాయణ బాధ్యత వహించాలని పీడీఎస్‌యూ నాయకుడు సోమశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జైలు గోడల మధ్య ఉన్నట్లుగా విద్యార్థులను చదువు కోసం నిత్యం ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కళాశాల్లో విద్యార్థులను చేర్పించకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాజారావు, హేమంత్, కల్యాణ్, కిరణ్ పాల్గొన్నారు.

సమస్యల్లో కందనాతి పాఠశాల

- తాగునీటికి కటకట..
- నాసిరకమైన భోజనం
- పట్టించుకోని అధికారులు

ఎమ్మిగనూరు మండలంలోని కందనాతి ప్రాథమిక పాఠశాల సమస్యల వలయంలో ఉంది. విద్యార్థులకు తాగునీరు లేదు, పాఠశాలకు ప్రహరీ లేకపోవటంతో పందులు సంచరిస్తున్నాయ. నాసిరకమైన భోజనాన్ని వడ్డిస్తున్నారు.


ఆరుబయటే భోజనం చేస్తున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు: మండలంలోని కందనాతి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 180మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పాఠశాల ప్రాంగణంలోనే పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వర్షాకాలం కావడంతో పిల్లలు రోగాల బారిన పడాల్సి వస్తోంది. మధ్యాహ్న భోజనం చేయడానికి వంటగది లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. నిర్వాహకులు మెనూ పాటించటం లేదన్న విమర్శలు ఉన్నాయి. రోజు విద్యార్థులకు నీళ్లచారు, అన్నమే గతి. నెలలో ఒకట్రెండు సార్లు మాత్రమే గుడ్డు ఇస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలో తాగునీటి సమస్య ఉంది. నీటి ట్యాంకు పగిలిపోయింది, మోటారు కూడా చెడిపోయింది. దీంతో విద్యార్థులు తాగునీటిని బాటిళ్లలో ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారు. నీటి సౌకర్యం లేకపోవడంతో మరుగుదొడ్లు సైతం నిరుపయోగంగానే మారాయి.

తాగునీరు ఇంటి నుంచి తెచ్చుకుంటున్నాం



మధ్యాహ్న భోజన సమయంలో తాగేందుకు మా పాఠశాలలో నీరు ఉండవు. దీంతో ప్రతి రోజు మా ఇంటి నుండి బాటిళ్లలో నీరు తెచ్చుకుంటున్నాం. ఆ నీటినే బడి వదిలే వరకు తాగుతాం. నీటి సౌకర్యం కల్పించాలి. **- యోబు, 3వ తరగతి**

నీళ్లచారే గతి



రోజూ నీళ్లచారు అన్నమే పెడుతున్నారు. అదికూడా బాగుండడంలేదు. నెలలో ఒకట్రెండు సార్లు మాత్రమే గుడ్డు ఇస్తున్నారు. వంటలో ఏ మార్పు చేయడంలేదు. నిత్యం ఒకేరకమైన వంటే. **- కృపాకర్, 5వ తరగతి**

'తాగునీటి సమస్య పరిష్కరించాలి'



ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

నందవరం: గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ వ్యకాసం తాలుకా అధ్యక్షుడు ముగతి సోమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. వ్యకా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, బసన్న మాట్లాడుతూ ముగతి, హాలహార్వి, నాగల దిన్నె, నదితీర గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. బెల్టుషాపులపై ఉన్న ప్రేమ తాగునీటిపై ఉంచాలని కోరారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఏసేబు, శాంతన్న, ఫకృద్దీన్, గిడ్డయ్య, తిప్పన్న, రఘువర్మలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎమ్మిగనూరు టౌన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎన్‌ఎస్‌యూఐ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్‌యాదవ్, ఉసేని డిమాండ్ చేశారు. సోమవారం మాట్లాడుతూ 2016-17విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా రూ.300కోట్ల ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మెరిట్ అధారంగా ప్రతి విద్యార్థికి వీటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. మనోజ్ నాయుడు, వినయ్, రాజు, భాస్కర్, అజయ్‌నాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు

'ఎమ్మిగనూరును కరువు మండలంగా గుర్తించాలి'

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని ఏపీ రైతు సంఘం నాయకులు సత్యన్న, తిమ్మగురుడు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రామయ్యకు వినతిపత్రం అందజేశారు. రెండేళ్లుగా వర్షాభావ పరిస్థితులతో రైతులు నష్టాల పాలవుతునే ఉన్నారన్నారు. మండలంలోని మల్కాపురం, తిమ్మాపురం, దైవందిన్నె, గార్లదిన్నె, కొటేకల్లు, పెసలదిన్నె, కడివెళ్ల, కందనాతి, బనవాసి గుడికల్లు తదితర గ్రామాల రైతులు పనులు లేక వలసబాట పట్టారన్నారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో రైతులకు పశువుల మేతను అందించాలని డిమాండ్ చేశారు. విజయేంద్ర, యూసూఫ్, మంజు, రమేష్, సమీఉల్లాలు పాల్గొన్నారు.

శ్రావణ సోమవారం పూజలు

ఎమ్మిగనూరు టౌన్/గోనెగండ్ల: శ్రావణ మాసం రెండో సోమవారాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దేవాలయాల్లో నాగప్ప కట్ట, పుట్టలకు పూజలు నిర్వహించారు. పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

గోనెగండ్లలో..

మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రావణ సోమవారం పూజలు భక్తులు నిర్వహించారు. ఈశ్వర, అంజనేయ, అమ్మవారి దేవాలయాల్లో ఉదయం నుండే స్వామి వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కాశీవిశ్వేరస్వామికి మహారుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

'కపిల్‌చిట్‌ఫండ్స్‌పై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలోని కపిల్‌చిట్‌ఫండ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు తిమ్మగురుడు, విజయేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఆర్ఐ రామయ్యకు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు డబ్బు చెల్లించే సమయంలో షూరిటీలు ఇవ్వాలని, మరో చీటి కడితేనే డబ్బులు ఇస్తామని మెలికపెడుతున్నారని ఆరోపించారు. కష్టపడి సొమ్మును చిట్‌ఫండ్‌కు చెల్లిస్తే డబ్బులిచ్చే సమయంలో మాత్రం కాలయాపన చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి కపిల్‌చిట్‌ఫండ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమీఉల్లా, రాము, నవీన్, సత్యన్న పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌పై ర్యాలీ

నందవరం: మండలంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని డాక్టర్ నిర్మల పేర్కొన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ పాత తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మండలంలో 12,802మందికి రెండు జబ్బులకు ఒకే వ్యాక్సిన్ ఇస్తున్నట్లు తెలిపారు. 9-15సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు.హెల్త్ సూపర్‌వైజరు శ్రీనివాసులు, ఎస్‌ఏలు జయరామ్, రూపలు పాల్గొన్నారు.

'నందవరంలో కళాశాల ఏర్పాటు చేయాలి'

నందవరం: మండల కేంద్రమైన నందవరంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు నారాయణ, భీమ, భక్తర్, అనీల్, అంజి, పవన్, మంజు, ఉరుకుంద డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. టీడీపీ జిల్లా కార్యదర్శి దేశాయి మాధవరావు, సర్పంచ్ రామన్నగౌడులు తహసీల్దార్‌తో మాట్లాడుతూ నాగలదిన్నె గ్రామానికి కాకుండా నందవరం పరిసరాల్లో కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీ బుట్టా నాగలదిన్నెలో ఏర్పాటు చేయాలని ప్రయత్నించినా, ఎమ్మెల్యే మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయడానికి కృషిచేశారన్నారు.

వర్షం కోసం సప్త భజనలు ప్రారంభం

ఎమ్మిగనూరు రూరల్/నందవరం : మండలంలోని టీఎస్ కూలూరు గ్రామంలో దేవుడు కరుణించాలని గ్రామస్థులు సోమవారం సప్త భజనలు ప్రారంభించారు. ఉదయం నుంచే గ్రామంలోని ఈశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని భక్తులు ఎనిమిది బృందాలుగా ఏర్పడి స్వామి వారి ఆలయంలో వరుణ దేవుడు కరుణించే వరకు నిత్య సప్త భజనలు చేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నందవరంలో..

నదికైరవాడి గ్రామంలో వరుణుడు కరుణ కోసం సోమవారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయమే పారువేటలో భాగంగా తుంగభద్ర జలాన్ని తీసుకొచ్చి గ్రామంలోని అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

నందవరంలో జింకపిల్ల లభ్యం

నందవరం: మండల కేంద్రమైన నందవరంలో ఓ రైతు పొలంలో జింక సోమవారం దొరికింది. రైతు జింకను నందవరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి ఎస్ఐ జగన్మోహన్‌రెడ్డికి అప్పగించారు. ఎస్ఐ ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించారు. వన్యప్రాణులను రక్షించడం మన బాధ్యత అని సూచించారు. అరుణ్ కుమార్, విజయ్, అనుమంతు పాల్గొన్నారు.


జింక పిల్లను అప్పగిస్తున్న ఎస్ఐ

'మసీదుపురంలో పూజలు'


స్వామివారికి భక్తులు సమర్పించిన నైవేద్యాలు

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని మసీదుపురం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం భక్తులు పూజలు నిర్వహించారు. రెండవ సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి ఉదయం నుంచే అర్చకులు జలాభిషేకం, కుంకుమార్చన, మహాగణారాధన, మహామంగళహారతి, ప్రత్యేక అలంకరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం

- ట్రాక్టర్‌లో పరిమితికి మించి..

ఎమ్మిగనూరు టౌన్: నిత్యం రహదారి ప్రమాదాలు జరుగుతున్న ప్రజల్లో మార్పు రావడం లేదు. ముఖ్యంగా ఉరుకుంద ఈరన్న దర్శనానికి వెళ్లే భక్తులు ప్రమాదకర రీతిలో ప్రయాణాలు చేస్తున్నారు. ఆటోలు, ట్రాక్టర్లలో పరిమితికి మించి ప్రయాణం చేస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. గత ఏడాది సైతం ఇటువంటి ప్రయాణాలు చేసిన అనేక మంది గాయపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. నందవరం మండలం జొహపురం పల్లెకు చెందిన ఓ మహిళ ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందింది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ప్రజలు ప్రమాదకర ప్రయాణాలు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్న భక్తులు